సమ్మెకట్టును ఆంతరంపజేయుటకు మంత్రులు సర్వశక్తులను వినియోగించుచున్నారు. అట్టి మనతో సంప్రతించుటకు కార్మికనాయకులు సమ్మతింపక పోవుటయే గాక మమ్ములను నిష్కారణముగాను, నిరాధారముగాను, తీవ్రముగాను నిందించుటకు నెహ్రూగారని కలకత్తాపై తీసుకొని వచ్చిరి." అని బెంగాలు ప్రధానమంత్రి ఏ. కే. ఫజలులు హకుగాగు ప్రకటించిరి. (అ. ప్రె.)

11 రాష్ట్రముల ఆర్థికశాఖా మంత్రులసభ

బొంబాయి గవర్నరు ఆమోదించుట

బొంబాయి, మే 5:—

పదొకొండు రాష్ట్రములలోను ఆర్థికశాఖల మంత్రులును, కార్యదర్శులను సాధ్యమయినంత త్వరలో బొంబాయిలో సమావేశమవుటవలెననను సూచనను బొంబాయి గవర్నరు ఆమోదించెను. అన్నిరాష్ట్రములకునుగూడ పనికివచ్చునట్టి ఆర్థిక సమస్యలను జాతీయ నిర్మాణకార్యక్రమము మున్నగు వాటినిగూర్చి యీసభలో నాలోచింపబడును. (యు. ప్రె)

పట్టాభిషేకోత్సవమున పాల్గొనరాదు

చెన్నపురి కార్పొరేషనువారి తీర్మానము

ఆంగ్లరాజపదవి బ్రిటిషు సామ్రాజ్యనిర్మాణమునం దొకభాగము

మదరాసు, మే 6:—

"ఆరవ జార్జిసార్వభౌముని పట్టాభిషేకోత్సవములందు చెన్నపురి కార్పొరేషనువారి రేవిధముగగాని పాల్గొనుటకు నిరాకరించుచున్నారు అను తీర్మానము. నిన్న సాయంత్రము చెన్నపురి కార్పొరేషను సభాసమావేశమునందు దీర్ఘమగు చర్చ జరిగిన పిదప ఆమోదింపబడెను 20 మంది అనుకూలముగను 4 గురు మాత్రము ప్రతికూలముగను వోటుచేసిరి.

జార్జిచక్రవర్తి పట్టాభిషేకోత్సవమును జరుపుటకుగాను రు 750 ల చెల్లించుటకు సభివారనుమతింపవలెనని కమిషనరు గావించిన శిఫార్సుపై నీవిషయము చర్చకు వచ్చెను. ప్రభుత్వేతర సంస్థలు గూడ పట్టాభిషేకోత్సవమున పాల్గొనవచ్చునని ప్రభుత్వమువారు గావించిన ప్రకటనను పురస్కరించుకమిషనరుగారుపై శిఫార్సునుగావించెను. వెనుక అయిదవ జార్జి చక్రవర్తి పట్టాభిషేకోత్సవ సందర్భమున కార్పొరేషను వారు చాలసొమ్మును నెచ్చరించి ఉత్సవముల జరిపిరి. కాని ఇపుడు ధనాభావ పరిస్థితులలో షుమారు రు 750 ల చెల్లించిన చాలుననియు, ఈమొత్తము, కార్పొరేషను పాఠశాలలందలి విద్యార్థులకును పేదల శరణాలయ వాసులకును మిఠాయి వగైరాలు పంచిపెట్టుటకు వినియోగింపబడునని కమిషనరు సూచించెను.

డిప్యూటీ మేయరగు ఎం. భక్తవత్సలముగారు (కాంగ్రెసు) ఆరవజార్జి సార్వభౌముని పట్టాభిషేకోత్సవమందు చెన్నపురి కార్పొరేషనువారే విధముగగాని పాల్గొనుటకు నిరాకరించుచున్నారు" అను తీర్మానమును ప్రతిపాదించుచు, భారతజాతీయ మహాసభవారి ఆదేశమును పురస్కరించుకొని తానీతీర్మానము నుపపాదించుచుమంటికని రుజువిరి. జార్జిసార్వభౌముని పట్టాభిషేకోత్సవమున భారతీయులు పాల్గొనరాదని కాంగ్రెసువారు తీర్మానించిరి. ఇట్టి వైఖరి నవలంబించుటలో సార్వభౌముని న్యాయతపరచును దేశము తమకేమాత్రమును లేదనియు, భారతదేశము దాస్యశృంఖలములచే బంధించుచున్న బ్రిటిషు సామ్రాజ్యతత్వమును యెడల తమ యుద్దేశమునియు కాంగ్రెసువారి తీర్మానమున స్పష్టపరచిరి. ఆంగ్లదేశమున రాజపదవి, ఒక పురాతనమగు సంస్థ దానిచేతనే ప్రజాసామ్యతలు గాని హక్కులకు గాని ఏ విధముగను అడ్డుగలదు అంటుచే ఆంగ్లేయులు తమ రాజుయొక్క పట్టాభిషేకోత్సవమున కుత్సాహంగా వచ్చును కాని బ్రిటిషురాజుగారి పట్టాభిషేకమునందు, భారతీయుల కుత్సాహము గల్గించు విషయమెద్దియును లేదు. మీరు మిక్కిలి బ్రిటిషు సామ్రాజ్యతత్వము భారతీయాశయములు పరిక్షుబ్ధపరచకుండ ప్రయత్నించుచున్నది. భారతీయ ప్రజాసత్వముల నణగద్రొక్కుచున్నది. ఇటీవలన దేశమున ప్రవేశపెట్టబడిన రాష్ట్రీయ స్వపరిపాలనా రాజ్యాంగము క్రింద ప్రజలు ఎన్నుకొనిన ప్రతినిధులు తాము సాగించు చట్టసమ్మతమగు కార్యములందు అడ్డుదగులవలసను వాదానమును గోరగా, దానిని గూడ బ్రిటిషు రాజుగారి ప్రభుత్వమువారును, వారి తాబేదారులును నిరాకరించిరి ఈ దేశమున ప్రజాభిప్రాయమును రాజుగారి అధికారులీ విధముగ తృణీకరించుచున్నారు. ఆంగ్లదేశమునందు మాత్రము, రాజుగారి స్వంత వివాహవిషయమునగూడ ప్రజాభిప్రాయమును శిరసావహించవలసియుండెను. కానిచో, ఎడ్వర్డు చక్రవర్తి ఏ విధముగ రాజ్యత్యాగ మొనర్పవలసి వచ్చెనో ఇటీవల జరిగియుంటిమి. ఆంగ్లదేశీయుల ప్రజాభిప్రాయమా విధముగ రాజుగారిచే మన్నింపబడుచున్నది భారతదేశమున నీ విధముగ తృణీకరింపబడుచున్నది. కనుక ఆంగ్లేయులకీ పట్టాభిషేకోత్సవము ఉత్సాహకరముగ నుండుట భారతీయులకు ఉత్సాహరహితముగ నుండుటయు సహజము. కనుక భారతీయులీయుత్సవమున పాల్గొనజాలరు అని భక్తవత్సలంగారు నుడివిరి.

టి. జి. లక్ష్మణస్వామిగారు (కాం) ప్రతిపాదనను బలపరచుచు, రాజపదవి, ప్రతిష్ఠత్వరాజకీయములకతీతమైనదనియు అందుచే బ్రిటిషు ప్రభుత్వపక్షులకు రాజుగారిని నిందింపరాదనియు గావింపబడువాదన నిరాధారమైనదని పల్కిరి. రాజపదవి, బ్రిటిషుసామ్రాజ్య నిర్మాణమునం దొకభాగము. దానికి ప్రత్యేకవ్యక్తిత్వము లేదు. ఇటీవల ఎడ్వర్డుచక్రవర్తి, స్వంతి వివాహవిషయమునగూడ, బ్రిటిషుమంత్రివర్గము యొక్క సలహాను శిరసావహించవలసి తప్పినదిగదు కనుక, ఆంగ్లరాజు, ఆంగ్లప్రభుత్వమునందొక భాగము. ఆంగ్లప్రభుత్వమువారు, భారతీయులు స్వపరిపాలనను బడయుటకు అడ్డుగట్టుటకును ప్రతిబంధములుగల్పించి విరోధించుచున్నారు. అంతియగాక, ఈదేశమున ప్రజలలోనికిటు, నిరుద్యోగులై, తిండిలేక అల్లాడుచున్నారు. ప్రజల నీగుస్థితినుండి తప్పించుటకు రాజుగారి ప్రభుత్వమువారేమియు జేయుటలేదు. ఇట్టిస్థితిలో భారతీయులు పట్టాభిషేకోత్సవమున కేమాత్రమును పాల్గొనజాలరు. కమిషనరుగారాదేశమయమున, కార్పొరేషనుభవనములపై ఆంగ్లపతాకమునుగూడ ఎత్తకుండుగాక యని ఆశించుచున్నాను. అని లక్ష్మణస్వామి మొదలియారుగారు నుడివిరి.

పి ఎస్. బాష్యంచెట్టిగారు (కాం) ప్రతిపాదనను బలపరచుచు, భారతదేశీయులు చాల పేదవారనియు, అట్టిసందర్భమున, ఆంగ్లరాజి పట్టాభిషేకోత్సవమునకు కార్పొరేషనువారు ప్రజాద్రవ్యమునుండి ఏమాత్రముగాని వెచ్చించుట భావ్యము గాదనియు, ప్రభుత్వమువారు ప్రత్యేకముగ సొమ్ము వెచ్చించి, ఉత్సవముల జరుపుచున్నారుగాన అది చాలుననియు నుడివిరి.

ఎ. ఆర్. వి. ఆచారిగారు (కాం) ప్రతిపాదనను, బలపరచు, బ్రిటిషు ప్రభుత్వమువారు భారతజాతీయాశయముల ప్రతిఘటించి అణచివేయుటకు ప్రయత్నించుచున్నారనియు, అట్టి సందర్భమున భారతీయులలో నెవ్వరును, ఆంగ్లరాజ పట్టాభిషేకోత్సవమునం దుత్సాహములుగా జాలరనియు నుడివిరి. ఇటీవల, అత్యధికసంఖ్యాకులగు భారతీయులచే యెన్నుకొనబడిన కాంగ్రెసుపక్షమువారు, ప్రజాప్రాతినిధ్య సూత్రముల మన్నించునటుల అత్యల్పమగు వాదానమును గోరగా బ్రిటిషుప్రభుత్వమువా రంతమాత్రముగూడ నిరాకరించి, భారతజాతిని, అవమానమొనర్చిరి. తమ నిట్టిఅవమానముల పాలుచేసి, దాస్యపాశములచే బంధించియుంచుటకు యత్నించుచున్నారు. మన భారతజాతీయ స్వాతంత్ర్య మెంతదూరమున నున్నదో నేటికిగూడ ఆస్థితియుంటే యున్నది. ఆంగ్ల ప్రభుత్వముచే నీవిధముగ నవమానితులగు భారతీయులు, ఆంగ్లరాజ పట్టాభిషేకోత్సవమున ఆంగ్లేయులతో కలసి ఆనందముగ పాల్గొనజాలరు అని ఆచారిగారు నుడివిరి.

సి. బాసుదేవుగారు ప్రతిపాదనను ఎగుర్చుచు కమిషనరు గావించిన శిఫార్సును బలపరచిరి కాంగ్రెసువారు సంపూర్ణస్వాతంత్ర్యమునుగోరుటవిపరీతమనియు, సంపూర్ణ స్వాతంత్ర్యము లభించుచో, భారతదేశీయులస్థితి అబిసీనియా, స్పెయిను దేశీయుల స్థితివలె అల్లకల్లోలముగ నుండుననియు కనుక, భారతీయులు కాలక్రమమున బ్రిటిషు సామ్రాజ్యమందే స్వపరిపాలిత రాష్ట్రములుగనున్న చాలుననియు నుడివిరి. బ్రిటిషు సామ్రాజ్యము జాతిసమితి వంటిదనియు, జాతిసమితియందు గూడ చిన్న పెద్ద తారతమ్యములు గలవనియు, అటులనే బ్రిటిషు సామ్రాజ్యమునగూడ నుండుననియు అంతమాత్రమున నూతనముగ భావింపరాదనియు బాసుదేవుగారు నుడివిరి.

ఎం. ఎస్. సుబ్రహ్మణ్యయ్యరుగారు ప్రతిపాదనను బలపరచిరి.

కోదండరామమొదలియారుగారు (జ) ప్రతిపాదనను యెదుర్చుచు, రాజుగారిని ప్రభుత్వమునకును, రాజకీయములకును అతీతునిగ పరిగణించుట సాంప్రదాయ మనియు, అందుచే బ్రిటిషు ప్రభుత్వచర్యలకు, రాజుగారి పై నిందవేయుట భావ్యము గాదనియు నుడివిరి. అంతియగాక రాజభక్తిప్రమాణముల నొనర్చి వచ్చిన, కార్పొరేషను సభ్యులిపు డిట్టి ప్రతిపాదనను బలపరచుట వారొనర్చిన ప్రమాణమునకు గూడ భంగకరమని నుడివిరి.

యస్. యస్. వరదాచారిగారు ప్రతిపాదనను బలపరచుచు, బ్రిటిషువారు తమ చర్యల వలన భారతీయులకు వారి పైగల అభిమానమును రాజభక్తిని తొలగింప జేసిరనియు, అప్పటికిని ఇంకను తొలగింప జేయుచుండిరనియు, భారతీయులలో నిపుడు నిజముగ బ్రిటిషువారి పై అభిమానముగాని, భక్తిగాని కలవా లెవ్వరును లేరనియును, అయిర్లండును గోల్పోయి నటువలె, బ్రిటిషువారు తమ చర్యలవలన భారతదేశమును గూడ అచిరకాలములలోనే గోల్పోయెదరనియు నుడివిరి. కాంగ్రెసువారు లొనర్చిన రాజభక్తి ప్రమాణమునకును, ఇపుడీ తీర్మానమునకును ఎట్టి వైరుధ్యమును లేదనిరి. డి నెలిరాగూడ, రాజభక్తిప్రమాణ మొనర్చియుండెను కాని అంతమాత్రమున వారిచర్య, ప్రమాణమునకు విరుద్ధములని ఎవరును నుడువజాలరు. అని వరదాచారిగారు నుడివిరి.

తుదకు ప్రతిపాదనను వోటునకుబెట్టగా 20 మంది అనుకూలముగను, 4 మాత్రము ప్రతికూలముగను వోటుచేసిరి. ఒకరు తటస్థముగనుండి ప్రతికూలముగ వోటుచేసినవారిలో 3 బ్రిటిషు పక్షీయులు ఒకరు మీరాపియను. కాంగ్రెసుపక్షీయులందరు ప్రతిపాదనకు అనుకూలముగ వోటు చేసిరి.

పన్నుల అప్పీల్లసంఘాధ్యక్షునికి మోడారు బండి అలవెన్సుక్రింద నెలకు రు 75 ల చెల్లించుటను నిలిపివేయవలెనను ప్రతిపాదనపై నిన్నటి దినమున మరికొంతచర్చ జరిగినపిదప, ప్రతిపాదనకు త్యధికసంఖ్యాకులచే ఆమోదింపబడెను.

జనుమమిల్లుల సమ్మె

మరికొన్ని మిల్లులు తెరువబడుట

కలకత్తా, మే 5:—

సమ్మెపరిస్థితులు అనుకూలముగ మారుచున్నవి. నేడుదయమున జగత్‌దాల్ ప్రాంతములో మరి అయిదు మిల్లులు మరల పనులను ప్రారంభించినవి. తిటాఘరులోని ఇంజనీరింగు పనులు గూడ కొనసాగుచున్నవి. సోమవారము మొదలు ఎనిమిది పనులను ప్రారంభించిన మిల్లుల సంఖ్య పండ్రెండు.

మరల ఆడుచున్న మిల్లులపేర్లు

ఈ పండ్రెండు మిల్లుల పేర్లు దిగువ తెలుపబడుచున్నవి.

అక్లాండు, అలెగ్జాండ్రా, అలయన్సు, ఆంగ్లో ఇండియా, క్రెయిగ్, గొండల్పరా, కనిక్నగర్, మేగ్నా, రిలయన్సు, వేవర్లీ, చెవియట్, కలడోనియను.

సమ్మెకట్టబడిన మిల్లులలో సగము సంఖ్య యిపుడు మరల పనులకు బూనినట్లు తెలియుచున్నది.

కార్మికులు రాండ్రు స్వగ్రామములకు వెళ్లుట

హుగ్లీ జిల్లాలోని మిల్లులలో పనిచేయుచు సమ్మెకట్టినవారు, కట్టనివారిని వెలివేసియు, దౌర్జన్యము జూపియు సోమవారము నుండి భయపెట్టుచుండుట చేత, ఆ మిల్లులలో పనిచేయు స్త్రీలందరు అతిభీతిచే తమ స్వస్థలములకు వెళ్లిరి.

మిల్లుఅడ్డి నిలుచుట

హుగ్లీ జిల్లాలోని సమ్మెపరిస్థితి అచంచలముగ నున్నది. కాని కార్మికరాండ్రలో చాల మంది స్వగ్రామములకు వెళ్లిపోయిరి.

హౌరాజిల్లాలో సోమవారమునాకు మూడు మిల్లులు తెరువబడెను. వానిలో ఒకదానిలో నేడు ఒక వికసింపుజూపినది. మధ్యాహ్నము భోజనమునకు పోయిన కార్మికులు తిరిగిరాలేదు. (అ. ప్రె.)

సం॥ పంజాబురాష్ట్రముల అసెంబ్లీల బైఎలక్షనులు

కాంగ్రెసువారు అభ్యర్థులను నిలుపుట

బొంబాయి, మే 5:—

పంజాబు అసెంబ్లీలోను సంయుక్త రాష్ట్రముల అసెంబ్లీలోను కాళీయైన స్థానములకు కాంగ్రెసువారు పంజాబులో పళ్ళిమగ్రామ నిక్కు స్థానమునకు సర్దారు తేజసింగుగారిని సంయుక్త రాష్ట్రములలో జాజ్మీలను జానీముల్లిను స్థానమునకు నిపరు అహమదు షెర్వాని గారిని అభ్యర్థులను నిలుపుటకు భారత కాంగ్రెసు పార్లమెంటరీ ఉపసంఘాధ్యక్షుడు సర్దారు వల్లభాయి పటేలుగారు అనుమతి నిచ్చిరి. (యు. ప్రె.)

జెండాతగువుపరిష్కారము

ఎర్రజెండాకూడా కాంగ్రెస్ ఉత్సవములలో ఎగురవచ్చును

మకాం-బాపట్ల, మే 5:—

ఆంధ్ర కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి మద్దూరి అన్నపూర్ణయ్యగారిట్లు వ్రాయుచున్నారు:—

ఏప్రిల్ 1 వ తేదీ హర్దాళ్‌పు ఊరేగింపులలో ఒక్క కాంగ్రెస్ పతాకమొప్ప మరియేపతాకమును ఎగరనివ్వకూడదని మార్చికడపటివారమున ఆంధ్ర కాంగ్రెస్ వర్కింగు కమిటీవారు మదరాసులో సమావేశమై తీర్మానించుటయు, ఆ తీర్మానముయొక్క సంకుచితభావమును నేను వెంటనే ఖండించుచు పత్రికలలో వ్రాయుటయు ఆంధ్రలోకమునకు తెలిసియేయున్నది. ఆ తీర్మానమునకు ఫలితముగా సోషలిస్టులు, కైకులు, కార్మికులు, యువజనులు, యెర్రజెండాతో కాంగ్రెసు ఊరేగింపులలో చేరుటకు అవకాశము లేకపోయినది. వేరుగా తమ సంఘముల తరపున ఎర్రజెండాలతో ఊరేగింపులు చేసికొనవలసి వచ్చెను. అయితే వారి ఊరేగింపులలో జాతీయ జెండాను నిషేధింపక దానినిగూడ నెగురనైచిరి. దీనివలన ఆంధ్ర దేశమంతట కాంగ్రెసువారులు, కాంగ్రెస్ సోషలిస్టులమధ్య చీలికలు కల్గినవి. ఈ విషయమునుగూర్చి కాంగ్రెస్ అధ్యక్షులగు పండిత జవహరిలాలుగారు ప్రకటించిన స్టేటుమెంటు యీ నాల్గవతేదీ పత్రికలలో పడినది. అందు కాంగ్రెస్ ఉత్సవములలో జాతీయ పతాకమునకు ప్రధానస్థానం మివ్వవలెనేకాని ఎర్రజెండాను అడ్డుపెట్టకూడదనియు, ఆ జెండాతో వచ్చినవారిని రానివ్వవలయు ననియు స్పష్టముగా సూచించియుండిరి. దీనింబట్టి ఆంధ్ర కాంగ్రెసు వర్కింగు కమిటీవారు మదరాసులో చేసిన తీర్మానము కేవలము అనాలోచితము అక్రమము అని నిల్లడి యగుచున్నది. అట్టిసంకుచితభావప్రభూతిత తీర్మానమును గానించియుండనివో యీచీకులు కలుగుట కవకాశములేకుండెడిది. ఇప్పుడైనను ఆంధ్ర కాంగ్రెసు వర్కింగుకమిటీ వారు తమ తీర్మానమును రద్దుచేసికొని తమ తప్పును సవరించుకొందురని నమ్ముచున్నాను. ఇందుకు వారికి ప్రతిష్ఠాపేనుభూతము అడ్డుతగులదని విశ్వసించుచున్నాను.

మద్దూరి అన్నపూర్ణయ్య,
ప్రధానకార్యదర్శి.

దేశోద్ధారక నాగేశ్వరరావుపంతులుగారి జన్మదినోత్సవము

రంగూనులో జరుపబడుట

రంగూను, మే 5:—

టి. అప్పయ్యనాయుడుగారి గృహమునందు ఈనెల మొదటితేదిని రంగూను ఆంధ్రులు విశ్వజాత దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి జన్మదినోత్సవమును జరిపిరి. ఆ సభకు పెదిరెడ్ల సన్యాసిపాత్రుడుగా రధ్యక్షత వహించిరి. ఆసభకు హిందువులు మిక్కిలి హెచ్చుగావచ్చిరి. ఆసభలో అప్పయ్యనాయుడుగారు దేశోద్ధారకుల ధార్మిక జీవితచరిత్రను వివరించిరి. కవిరాజమునయ్యచౌదరిగారు దేశోద్ధారకునిగూర్చి పంచరత్నములను రచించి సభలో చదివిరి. పంతులుగారికి దీర్ఘాయురారోగ్యైశ్వర్యాదుల నొసగవలెనని సభవారు మనఃపూర్వకముగా భగవంతుని ప్రార్థించిరి. ఆనాడు ఉదయమున 10 గంటలు మొదలు రాత్రి 8గంటలవరకు వీధుల కందరికిని బర్మనులకును భారతీయులకును గూడ అన్నదానమునుచేసిరి. (స్వ. వి.)

సుభాషచంద్రబోసుగారి కార్యక్రమము

సాయంకాలము కొద్దిగా జ్వరమువచ్చుచుండుట

లాహోరు, మే 5:—

ఇప్పటికిని బోసుగారికి సాయంకాలముపూట కొద్దిగా జ్వరము వచ్చుచునేయున్నది. డాక్టరులు యిచట మరల బోసుగారిని బాగుగా పరీక్షించెదరు. అటుపిమ్మట 1, 2 రోజులలో యిటనుండి బోసుగారు డాల్హౌసీ వెళ్లెదరు.

ఇచట యువజనోద్యమ సంబంధించి విద్యార్థులు మిక్కిలిశ్రద్ధగా పనిచేయుచున్నారు. వీరిలో రెండుపార్టీలు కలిగినవి బోసుగారికి ఆరోగ్యము పరిశీలన్నను విద్యార్థుల వివాదములను తొలగించి సామరస్యమును కలిగించిరి.

బాలుపనాసీ ఖిల్లనపిమ్మట సంపూర్ణారోగ్యము కలిగినచో బోసుగారు రాజకీయములనుగూర్చి చురుకుగా పనిచేసెదరు. హెచ్చుమంది ప్రజలను ఆకర్షింపగలిగినట్టియును కాంగ్రెసువారు ఆమోదింపదగినట్టియును క్రొత్తకార్యక్రమము ప్రకటించెదరు.

తాను నుందుచేయవలసిన పనినిగూర్చి బోసుగారు పరిపాఖండమునం దున్నపుడును ఇంటియాకు వచ్చినపిమ్మటనుగూడ మిక్కిలిజాగుగా యోచించిరి. అవసరమని తోచినచో బోసుగారు దేశమునందంతటను సంచారముచేసి క్రొత్తకార్యక్రమమునుగూర్చి ప్రచారముచేసెదరు. కాంగ్రెసు అధికారులను బలపరచెదరు. (అ. ప్రె.)

వజీరుస్థానపు స్థితులు

నూర్లగొలది లొట్టిపిట్టల అపహరణము

సిమ్లా, మే 5:—

ఒక ప్రకటనము యిట్లు తెలుపుచున్నది:—

రి వ తేదీ రాత్రి పహర్పూర్ గ్రామమున దోపిడి జరిగినట్లు తెలియుచుండెను. ఆదోపిడిగాండ్రను సింధీ ఆశ్రయకదళము టాంగ్రామమునకు పదిమైళ్లదూరములో టక్వారాపాలెం వద్ద అడ్డగించినది. ఆపోరాటములో నలుగురు దోపిడిగాండ్రు హతులైరి. చాలమందికి గాయములు తగిలెను. వారివద్దనుండిన, పదునాయుధములు భారముగల కొల్లసు, రెండుతుపాకులును స్వల్పపురాతులు వశపరచుకొనిరి. మనపక్షమువారికి నష్టమేమియు కలుగలేదని తెలియుచున్నది. ఉత్తరి వజీరుస్థానము శాంతియుతమైయున్నది. 4 వ తేదిన రక్షకభటులు చాందిల్‌కు సురక్షితముగ వెళ్లిరి.

దుండగముల నొనగట్టుటకై పరిగ్రామములు నానాప్రాంతములలోను దక్షిణ వజీరుస్థానములోను తిరుగుచున్నవి

గోమల్ నదీప్రాంతపు పాలిందలు నేరుచోటికి పోవుచుండగా, ఆసేర గోపెళ్లు జరిగినట్లు తెలుపబడుచున్నది. దోపిడిగాండ్రు పందలకొలదిగ ఒంటెలను అపహరించుకొని వెళ్లిరట

జవహిర్ అను దుర్గోరిభిల్ లష్కారు 2 వ తేదీన జరిగిన పోరాటములో గాయపడినట్లు, కాలిమీద బలముగాయము తగిలినట్లు తెలియుచున్నది.

27,29 తేదులమధ్య చనిపోయినవారు

ఏప్రిల్ 27, 29 తేదులమధ్య జరిగిన పోరాటములో మరణించిన భారతి సైనికుల పేళ్లు పనువన్ లంపబడుచున్నది.

పంజాబు ఎమిగ్రేన పటాలముయొక్క ద్వితీయదళమునకు చెందిన సిపాయి జాకీమహమ్మద్ బొంబాయి సైన్యగ్రేనేడియర్సుయొక్క ద్వితీయదళమునకు చెందిన లాన్సునాయిక్ రాంరిక్ సిపాయి రాంస్వరూపసింగు, 17 వ జోగ్రా పటాలముయొక్క ప్రథమదళమునకు చెందిన నాయిక్ సాద్రా.

ఆ తేదులలో జరిగిన పోరాటమున గాయపడిన మప్పదిమంది అగ్రగి పేర్లుగూడ తెలుపబడినవి.

(అ. ప్రె.)

విదేశనావల స్వాతంత్ర్య సంరక్షణము

(:o:)

స్పెయినుప్రాంత్యమున కాపలాకాయుచున్న నావలకు ఈ అధికారమివ్వవలెను

తాటస్థ్య స్థాయినంఘమున చర్చ

లండను, మే 5:—

స్పెయినులో యుద్ధము పలుపుచున్న రెండు పక్షములవారుకూడ, స్పెయిను సముద్రప్రాంత్యములందు ప్రయాణముసర్చు విదేశవర్తకనావలను అడ్డగించుచు వాటిస్వాతంత్ర్యమునకు అభ్యంతరము కలుగజేయుచున్నారనియు, అంతర్జాతీయ తాటస్థ్య స్థాయినంఘమువారు. ఈవిషయమును పరిశీలించి విదేశనావల స్వాతంత్ర్యమును సంరక్షించుటకై తగుచర్య తీసికొనవలయునని కోరుచు స్కాండినేవియ ప్రభుత్వమువారు ఒకలేఖ వ్రాసియుండిరి. నేటిదినము జరిగిన అంతర్జాతీయ స్థాయిసంఘసమావేశమున ఈ లేఖ చర్చకుతేబడెను. స్పెయిను సముద్రప్రాంత్యమున కాపలాకాయుచున్న విదేశయుద్ధనావల, విదేశవర్తకనావల స్వాతంత్ర్యమును సంరక్షించు బాధ్యతను కల్గిన్నపవలయునని స్కాండినేవియ ప్రతినిధి [illegible] చెసెను. రష్యాప్రతినిధి ఈ విషయమై మాట్లాడుచు స్పెయినులో యుద్ధము ప్రారంభమైన మొదట 84 రష్యనావలు ఈ విధమున అడ్డగింపబడినవనియు, ఈ విషయమై పరిశీలన మొనర్పితగు సూచనలను గాంపంపకనిపుణులసంఘము నేర్పరుపవలయుననియు, సూచించిరి. ఈ విషయము గురించి తానే శ్రద్ధవహించి పరిశీలన మొనర్చ అగ్యక్షుడు ప్లిమటు ప్రభువుగారు వాగ్దాన మిచ్చుటచే రష్యాప్రతినిధి తన సూచనను ఉపసంహరించుకొనిరి.

కొంత చర్చ జరిగిన పిమ్మట స్థాయిసంఘమువారు ఈక్రింది విధమున తీర్మానమును గావించిరి.

స్పెయినులో యుద్ధము ప్రారంభమైన పిమ్మట తమ దేశమునకు చేరిన వర్తక నావలను ఎన్నింటిని స్పెయినులో ఇరుపక్షములవారు అభ్యంతర పెట్టినదనియు, ఇట్టి సంఘటనములు జరుగకుండునట్లు ఎట్టి శర్య తీసికొనిన ఉచితముగ నుండును. అను విషయమై తమ తమ అభిప్రాయములను తెలుపవలయుననియు తటస్థవిధానమును అంగీకరించిన అన్నిరాజ్యములను కోరుటకు స్థాయిసంఘమువారు తీర్మానము గావించిరి.

బార్సిలోన అల్లరులు అణచి వేయబడుట

వలెన్సియా, మే 5:—

కాటలోనియా రాష్ట్రపు ప్రధాన నగరమగు బార్సిలోనలో అరాజకపక్షమునకు చేరిన వారు ఎదురు తిరిగి అల్లరి జరిపిరని నిన్న ఒక వార్త ప్రకటింపబడెను. బార్సిలోన నగరమును అల్లరులు పూర్తిగ అణచివేయబడినవనియు, అరాజకులు నగరమును వదలి చుట్టుప్రక్కల యున్న గ్రామములయందు తలదాచుకొనియున్నారనియు, మరల ఇట్టి అల్లరులు జరుగకుండ ప్రభుత్వమువారు తగు ఏర్పాటులను గావించిరనియు కాటలోనియా ప్రభుత్వమువారు నేడొక ప్రకటన గావించిరి. ఈ అల్లరుల సందర్భమున దాదాపు 100 మంది మరణించిరనియు, నగరమును సంరక్షించుటకై నగరము నందలి ముఖ్యప్రదేశములందు ఫిరంగులుంచ బడినవనియు ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు.

గోరింకా విధ్వంసనము—రిబ్బను ట్రూపుగారు ఈడెనుగారిని సందర్శించుట

లండన్, మే, 5:—

జర్మనీ విమానికులు గోరింక నగరముపై బాంబులను వేసి నగరమును ధ్వంస మొనర్చిరని బ్రిటిషు పత్రికలయందు కొన్నివార్తలు ప్రకటింపబడినవి. ఈఅసత్య ఆచారము పట్ల అసమ్మతిని తెలుపుటకై జర్మనీ రాయబారి రిబ్బనుట్రూపుగారు నేడు ఈడెనుగారిని సందర్శించిరని తెలియుచున్నది. బానుక్ ప్రభుత్వ పైనికులే గోరింక నగరమును ధ్వంస మొనర్చిరని పాతకులాపగిన వాదాంశములను ఈడెనుగారిరిబ్బను ట్రూపుగారు నిరసించినప్పుడు, బ్రిటను పత్రికలు ఇట్టి అసత్య ప్రచారము జరుపుచున్నందులకు విచారము తెలిపిరి.

న్యూరతు మనులోని సంభాషణలు

రోము, మే 5—

న్యూరతు మనులోని సంభాషణల సందర్భమున స్పెయిను సమస్యలనురించి రెండు ప్రభుత్వముల విధానము విషయమై కొన్ని నిరాధారమైన వదంతులు వ్యాపించుటచే ఇటలీప్రభుత్వమువారి క్రింది ప్రకటన గావించిరి:—

సైనిక విషయములందు ఇటలీ జర్మనీ వారు కలసి కైకలు ప్రాంతోగారికి సహాయపడు విషయమై గావింపబడిన ప్రకటనలు నేవలను నిరాధారములైనవి. న్యూరతుమనులోని గాస్లు తమసంభాషణలయందు స్పెయిను సమస్యలను గురించి చర్చ పవిషయములు నిజమేగాని సైనికపరమైయుమును సంపు విషయమై ఎట్టిచర్య జరుగలేదు. ప్రస్తుతము స్పెయినులో యుద్ధము నేరుపుచున్న జర్మనీ ఇటలీదేశముల వాలంటీరులు స్పెయిను నుండి తమ దేశము లకు తీసికొనివచ్చుటకు సంబంధించి విషయమున ఈ ప్రతిపాదన భంగము ఏర్పడుటకు తగు ఏర్పాటు చేయవలయుననియు, తిరుగుబాటుదారులు ఖచితముగ నుండునని వీరు అభిప్రాయపడుచున్నారు.

న్యూరతు మనులోని సంభాషణలు

ఇటలీప్రభుత్వమువారి ప్రకటన

రోము, మే 5:—

జర్మని విదేశాంగ మంత్రి వాన్ న్యూరతు గారికిని మనులోని గారికిని జరిగిన సంభాషణల గురించి ఇటలీ ప్రభుత్వము వారీ క్రింది ప్రకటన గావించిరి:—రెండు దేశముల దృక్పథము ఒకటే విధముగ నున్నదనియు ఐరోపాఖండమునకు సంబంధించిన అన్ని ముఖ్య సమస్యల విషయమునను రెండు ప్రభుత్వముల వారు ఒకటే విధానము ననుసరించుట అవసర మనువిషయమును ఈ సంభాషణలయందు రెండు ప్రభుత్వముల ప్రతినిధులు అంగీకరించిరి. ఐరోపాఖండపు ఆర్థిక రాజకీయ సమస్యలను పరిష్కరించి స్థిరమగు శాంతిని స్థాపించుటకై ఇతర రాజ్యములతో కలసి పనిచేయవలయునని ఇరువురు అంగీకరించిరి."

లండను బస్సుల పని వారి సమ్మె

యజమానుల ప్రతినిధి సాక్ష్యము

లండన్, మే 5:—

లండను బస్సుపనివారికిని, యజమానులకును యేర్పడిన తగాదాను గురించి విచారణ నలుప ప్రభుత్వమువారిచే నియమింపబడిన మధ్యవర్తి సంఘమువారు నేటిదినము బస్సుయజమానుల సంఘపు అగ్యక్షులను ఆస్ఫిల్డు ప్రభువు గారి నాబ్యూనలమును తీసికొనిరి.

ఆస్ఫిల్డు ప్రభువుగారు సాక్ష్యమిచ్చుచూ చెప్పిరి:— బస్సుల పనివారు గావించిన సూచనలను అంగీకరించుట కెంతమాత్రము వీలులేదు. దినమునకు 7½ గంటలుమాత్రమే పనివారు పని చేయవలయునని వీరు కోరుచున్నారు. వీరిసూచనలు అంగీకరింప బడినచో యజమానులకు సంవత్సరమునకు 2600000 పౌనులు ఆదాయవ్యయమే మర్నదు ను. కడచిన పత్సరమున బస్సుల పనూళ్లవలన యజమానులకు 310 లక్షల పౌనులు ఆదాయము వచ్చినది. ఈ మొత్తములో సగము మొత్తము పనివారిజీతముల క్రిందవ్యయమయ్యెను మూలధనమునిధికి నూటికి 4 చొ॥ మాత్రమే ప్రత్యేకింపవీలయినది. ఈ కారణముల వలన పనివారికోరికలను అంగీకరించుట కేవలము అసాధ్యమని యజమానులు అభిప్రాయపడుచున్నారు."

బస్సుల యజమానుల సంఘపు కార్యదర్శి సాక్ష్యమిచ్చుచు, పనివారు దినమునకు 7½ గంటలు మాత్రమే పని చేసిన యజమానులు సంవత్సరమునకు 60 వేల పౌనులు అదన వ్యయమును భరించవలసి యుండునని చెప్పిరి.

రేపు రాత్రి లోపుగ మధ్య వర్తులు తమ అభిప్రాయములను నివేదిక రూపముగ కార్మిక శాఖ మంత్రికి తెలియ పరచెదరు.

ట్రాంవే పనివారి సానుభూతి

లండను, మే 5:—

బస్సుల పనివారి పట్ల సానుభూతి చూపుటకై సమ్మె కట్టవలయునని ట్రాంవే పనివారు ట్రాలి బస్సుల పనివారు సంకల్పించు కొనిరి. ఇందులకు అనుమతి ఇవ్వవలయునని వీరు కార్మిక కేంద్రసంఘమువారిని కోరిరి. కాని ట్రాన్స్పోర్టు యూనియను బోర్డు అగ్యక్షులను బెలిను గారు ఈ సూచనను అంగీకరింపక సమ్మె కట్టవలదని ఈ రెండు సంఘములవారికి వీరు హితమొసగిరి.

ఏథెన్సు, మే 5:—

భారతదేశమునుండి వైమానికబృహ తీసికొని పోవుచున్న విమానము ఏథెన్సునగరమునద్దు మంచు వల్ల విమానాశ్రయమునుచేరలేక ఒక నిర్జన ప్రదేశమున క్రిందికిదిగెను. విమానపు రెక్కలొకటి విరిగిపోయినది. ప్రయాణికులు క్షేమముగా కలుగజేయలేదు. ఈవిమానమునందలి ప్రయాణికులను తీసికొనివచ్చుటకై రేపు ఆంప్టరుడానుండి ఒక విమానము పంపబడు నని ప్రకటింపబడినది.

బిల్బో నగరమును స్వాధీనపరచుకొనినసమ్మట ప్రతిపక్ష భంగము లేనివిధమున వాలంటీరులను స్పెయినునుండి పిలిపించుకొనుటకు అనుకూలముగా పరిస్థితి లేర్పడునని వీరు అభిప్రాయపడిరి.

ఎస్పాన యుద్ధనావ మునిగిపోవుట - హోరుగారి ప్రకటన

లండను, మే 5:—

తిరుగుబాటుదారులకు చేరిన ఎస్పాన యుద్ధనావ మునిగిపోవుటనుగురించి నేటి దినము కామన్సుసభలో సర్ సామ్యూలు హోరుగారిక్రింది ప్రకటన గావించిరి:—

స్పెయిను ప్రభుత్వమువారి విమానములనుండి వేయబడిన బాంబులవల్ల ఎస్పానయుద్ధనావ మునిగిపోలేదనియు; నీటిలో ప్రేలుబాంబు తగులుటవల్ల ఈ యుద్ధనావ మునిగిపోయినదనియు వీరును నావికాదళమువారికి వచ్చిన వార్తల వల్ల రూఢిగ తెలియుచున్నది. ఉదయము 8-51 గంటలకు ఎస్పాన యుద్ధనావ దాదాపు యుద్ధనావకు సహాయపడవచ్చినది. 9-55 గంటలవరకు ఆకాశవర్తులు ఒక్క విమానమునుగా పోలేదు. 9 55 గంటలకు మూడు స్పెయిను ప్రభుత్వ విమానములు ఆ ప్రాంతమునుగ కనుబడెను. కాని అవి ఎంతో ఎత్తున వుండుటచే నురి మాని బాంబులను వేయుటకు వీలులేకపోయెను. విస్పాన సమీపమున బాంబులుపడి ప్రేలిన శబ్దములుకూడ వినబడలేదు. 10-10 గంటలకు ఎస్పానవారి మునిగిపోయినది.

గనుల పనివారి సమ్మె

కార్మికనాయకులకు బాల్డ్విను గారి హితము

లండను, మే 5:—

నేటి దినము పార్లమెంటు సభలో మేజరు ఆట్లీ గారు మాట్లాడుచు బొగ్గుగనుల పనివారిలో అశాంతి వ్యాపించుచున్న దనియు ప్రభుత్వమువారు ఈవిషయమై తగు శ్రద్ధవహించి పని చేయవలయుననియు సూచించిరి.

బాల్డ్విను గారు ప్రత్యుత్తరమిచ్చుచు ఇట్లుచెప్పిరి:—ప్రజాయుత్త పరిపాలనా సాంప్రదాయములను ఫాసిస్టు రాజ్యములు హేళన మొనర్చుచున్నవి. కాని బ్రిటను దేశమువారే ప్రజాయుత్త పరిపాలనా విధానపు ప్రాశస్త్యమును నిరూపింప గలరని నాకు నమ్మకముగలదు. ఆర్థిక క్లిష్ట పరిస్థితులను పరిష్కరించి బ్రిటిషువారు ప్రజాయుత్త పరిపాలనము దేశమునకు క్షేమకరమైన దని నిరూపింప గలిగిరి. యుద్ధము ద్వారా విభేదములను పరిష్కరించుట కన్న సౌమ్యమగు విధమున విభేదములను పరిష్కరించుట ఎక్కువ కష్టమైనను కార్యమని గుర్తెరుగవలెను. త్వరలోనే మనరాజుగారి పట్టాభిషేకము జరుగనుండుటచే ప్రపంచదృష్టి మనదేశముపై నున్నది, కాన సమయమున కార్మికనాయకుల కొరకు హితమొసగనుద్దేశించుచున్నాను. కార్మిక నాయకులు తమ బాధ్యతలను గుర్తెరుగ వలయును. పారిశ్రామిక ప్రపంచమున శాంతి పరిచేతి యందున్నవి. పరు అనవసరమగు తగాదాలను పెంచక, ప్రజాయత్త పరిపాలన సంస్థలపై ప్రపంచమున విశ్వాస మేర్పడు విధమున మెలగుట భావ్యము, ప్రపంచము యుద్ధధ్వనులతో నిండియున్నను మనము శాంతమగు విధమునను సౌమ్యమగు విధమునను విభేదములను పరిష్కరించుకొని ప్రపంచమునకు మార్గదర్శకులుగ నుండవలెను."

త్వరలోనే బాల్డ్విను గారు తన మంత్రిపదవికి రాజీనామా ఇవ్వనుండుటచే పార్లమెంటు సభలో ఇదియే వారి కడపటి ఉపన్యాసమని చెప్పవచ్చును. బాల్డ్విను గారు తన ఉపన్యాసము ముగింపగనే సభ్యులు హర్షధ్వనులు గావించిరి.

కార్మిక నాయకుని ప్రకటన

బాల్డ్విను గారు తన ఉపన్యాసమును ముగించగనే కార్మికపక్షమునకు చేరిన టాంవిలియమ్సు గారు ఇట్లు చెప్పిరి:—

ప్రభుత్వమువారు పక్షపాతము చూపక గనుల పనివారి అశాంతిని పరిష్కరించుటకై తగు చర్య తీసికొనుటకు సిద్ధముగ నున్నట్లు బాల్డ్విను గారు తెలిపియున్నారు. బాల్డ్విను గారొసగిన హితమును పాటించుచు ఈవిషయమై చర్చ ఇంతటితో ఆపుటభావ్యమని సూచించుచున్నాను.

సమస్యా పరిష్కరణ ప్రయత్నములు

లండను, మే 5:—

బొగ్గుగనుల పనివారియందు వ్యాపించుచున్న అశాంతిని పరిష్కరించుటకై ప్రభుత్వమువారు త్వరలోనే చర్చ తీసికొనెదరని ఫిరూగ చెప్పవచ్చును గనులపనివారి సంఘపు అగ్యక్షునకు కార్మిక శాఖమంత్రి ఆహ్వానమంపిరనియు, యీ సమస్య విషయమై సంభాషణలు జరుప ఈ ఆహ్వాన మంపబడెనని తెలియుచున్నది. ప్రభుత్వమువారు మధ్యవర్తిసంఘమును నియమించెదరనియు, పనివారు సమ్మెనోటీసును ఉపసంహరించుకొనవలయునని కార్మిక శాఖ మంత్రి కార్మికుల నాయకునకు సూచించెదరని తెలియుచున్నది.

కెయిరో, మే 5:—

దక్షిణ ఈజిప్టు నందు ఏల్బాకుటాన్ అను గ్రామమున ఒక స్త్రీ వంటచేయుచుండగ కొన్ని కవలు ఇంటికప్పుపైబడి ఇల్లుకాలినది. అగ్నిజ్వాలలు వ్యాపించి 385 ఇండ్లు ధ్వంసమయ్యెను. 12 మంది మరణించిరి. 13 మందికి బలమగు గాయములు తగిలినవి. 2000 మంది ఇండ్లు లేనివారైరి. ప్రభుత్వమువారు గుడారములు ఆహార పదార్థములను పంపిరి.

సాంటాండరు, మే 5:—

సాంటాండరు నగరమును వదలిపోవుట ఉచితమని అప్పటి బ్రిటిష్ రాయబారి ఆనగరమునందున్న బ్రిటిష్ పౌరులకు హెచ్చరిక తెలిపిరి.

బార్సిలోనలో 200 మంది బ్రిటిష్ పౌరులుండుటచే అవసరమైనపుడు వీరికి సంరక్షణ మొసగుటకై ఒకయుద్ధనావను బ్రిటిష్ ప్రభుత్వమువారు బార్సిలోనాకు పంపిరి.

ఇటలీ నావికాదళ బలమును వృద్ధిచేయుట

:o:

ప్రభుత్వ కార్యదర్శి ప్రకటన

రోము, మే 5:—

ఇటలీ నావికాదళ శాఖాసహాయ కార్యదర్శి ఆడ్మిరలు కవగ్నారి గారు నేటిదినము ఇటలీ పార్లమెంటు సభలో మాట్లాడుచు ఈ క్రింది ప్రకటన గావించిరి:—

ఇటలీ నావికా దళమును వృద్ధి చేయు ప్రభుత్వము వారు తీర్మానించి కొని యున్నారు. త్వరలోనే కొన్ని కొత్త యుద్ధనావలను నిర్మించుటకై పనులు ప్రారంభింపవలెను. ఇటలీ సామ్రాజ్యపు ప్రతిపత్తి సంరక్షించుటకు తగినంత నావికాబలమును నిర్మింప ప్రభుత్వమువారు సంకల్పించుకొని యున్నారు.

రాజుగారి పట్టాభిషేకము

రాజుగారి విందుకు బరోడామహారాజాగారు వెళ్లరు

రాజమందిరమునకు 7 దినములలోను 7 రాజ్యాల పటాలములు పహరా యిచ్చును

భారతదేశ పటాలముమాత్రము పహరా యివ్వదు

(రూటరు వార్తలు)

లండను, మే 5:—

రాజదంపతులు నేడు బకింగుహాం రాజమందిరములో దర్బారుచేసిరి. ఊరేగింపులు అందిలను రాజదంపతులు ధరించిరి. రాణీగారు వజ్రముల తురాయిని ధరించెను. గ్లస్టరు ప్రభుదంపతులు రాజుకు రాణికి వెనుక నిలువబడిరి. రాజకుమార్తె లేడీ మేరీ కార్నివాలీ రాజుగారి బావమరది తోబుట్టు, రాజకుమార్తె హెలీనా విక్టోరియా, [illegible] మేరీ లూయీజా (రాజకుమార్తె) వగైరా రాజకుటుంబ మంతయును చెంతకేరి కొలువు దీర్చెను. 200 రాజదంపతులకు జోహారా చేసిరి.

పట్టాభిషేకపు తంత్రవిధాన సాధకము

వెస్టుమినిస్టరు అబ్బేలో రాణిగారిపట్టాభిషేక తంత్రవిధాన సాధకము ఒకటిన్నరగంటసేపు నేడు జరిగెను. రాణిగారిస్థానే లేడీరాశేలు హవర్డును కూర్చుండబెట్టి తంతు జరిపిరి. యీమె మామలు ప్రభువు చెల్లెలు.

ఆమెకు బంగారుపరికరపనిచేసిన ఉల్లెడపట్టిరి. ఈ తంత్రవిధాన సాధకములో పవిత్ర తైలముతో అభ్యంజనమును చేయలేదు. రాణిగారి పట్టాభిషేకము నిజముగా జరిగినప్పుడు పవిత్రతైలముతో కాంటర్బరీ ఆర్చిబిషప్పు మూర్ధాభిషేకముచేయుచు అటుపిమ్మట రాణీగారి మొహరు ఉంగరము కుడిచేతి నాలవ వ్రేలికి ఉంచబడును. అటుపిమ్మట ఆమెకు కిరీటము ఉంచబడును అప్పుడు ప్రభ్వీణులు మకుటములను ఉంచెదరు.

అధినివేశ రాజ్యాల పటాలములు

లండన్, మే 5:—

బ్రిటిషు సామ్రాజ్యంలోని అధినివేశరాజ్యములన్నింటినుండియును పటాలములు లండనుకు వచ్చినవి.

రాజోత్సవారమ పట్టాభిషేక దినములలో రాజమందిరములకు యీ పటాలములు పహరా యిచ్చును. 6 గంటలసేపు ఒక్కొక్క పటాలము పహరాయిచ్చును. ఆదివారం, కెనడా పటాలము, సోమవారం ఆస్ట్రేలియా పటాలము, మంగళవారము న్యూజీలాండు పటాలము, గురువారము దక్షిణాఫ్రికా పటాలము పహరా యిచ్చును భారతదేశ పటాలము ఏవాడు పహరాయిచ్చునో నిర్ణయింపబడలేదు. బహుశః 18 తేదీని పహరాయివ్వవచ్చును. భారతదేశ పటాలములో చేరిన సైనికోద్యోగులందరును ఆఫీసర్లుగాను అర్డర్లీలుగాను ఉండుటవల్ల పహరాకు పనికివచ్చునట్టివారుగా లేరు. కనుక భారతదేశమునుండి పట్టాభిషేకమునకు వచ్చిన పటాలము రాజమందిరపు పహరాకు నియమింపబడదు.

భారతదేశమునుండి వచ్చినపటాలము తమ హాంప్టనుకోర్టు మకాముననిలిచి ముఖ్యమైన దృశ్యములను చూచుటకు బయటకు వెడలినది. రోడ్డు వెంట ప్రయాణంచేయుచు నిదానముగా పెక్కు ప్రదేశములను చూడగల్గుచున్నారు.

లండనులోని బస్సుడ్రయివర్లు సమ్మెయొక్క బాధకము నిన్న కొంత కన్పించినది. మూడు వారాలు ఓడలో ఉండిన సైనికుల నావలు సముద్రపు గాలికగిలి చెడినవి. వారి చొక్కాగుండీలు నల్లబడినవి. వారందరును ఓడనిడిచి లండనులోనికి వచ్చుటకు మోటారుబస్సులు లేకపోయెను. పాంపటను కోర్టునుండి లండనుకు రావలెనంటే ఎలెక్ట్రిసరైలుబండి ఎక్కి రావలెను. లేదా బస్సులమీద రావలెను. మోటారు రైలుబండ్లను అధికార్లు ఏర్పాటుచేసిరి. ఈరైలు మోటారులలోనే యీ భారతదేశ పటాలము ఇంగ్లాండులోని వివిధప్రాంతములను సందర్శింపగలదు.

మహారాజులు విచ్చేసిరి

కాశ్మీర మహారాజాగారు, భోపాలు నవాబుగారు నేడు లండనువచ్చిరి. భావల్పూరు, రాజపిప్లా కూచివిహారు, జెహ్రీగార్వాల్ సంస్థానాధీశులుకూడ నిన్నవచ్చిరి. రాజుగారి సర్వసఖులని పిలువబడిన సంస్థానాధీశులు కొందరు కలరు. వారికి మాత్రము యీ పట్టాభిషేక సమయములో చాల విందులు మర్యాదలు జరుగును. ఈమర్యాదలాంధనములతో వారికి విరామముండదు.

పట్టాభిషేక సందర్భమున రాజుగారు ఇచ్చిన విందుచేయుగురు. ఇంతకు పూర్వము యీసర్వకాలములో ఇచ్చినదు జరిగి యుండెను. భారతదేశ సంస్థానాధీశు లందరును ఆ విందుకు విచ్చేయుదురు. కాని, బరోడా మహారాజాగారు విందుకు విచ్చేయరు. విలువగల వజ్రాలహారములు బంగారు ఆభరణములు ధరింపకూడదని ఆయన కొక నియమముకలదట. అట్టి ఆభరణాలంకారములైన రాజలాంఛనములతో విందుకు రావలసియున్నది గనుక తాను ఆవిందుకు పోవుటలేదు. బరోడామహారాజాగారి తాలూకు అమూల్యాభరణములన్నియును బ్యాంకులలోను తదితర చోట్లను భద్రపరచబడి యున్నవి. అవికావలెనన్నప్పుడు రప్పించబడును.

భారతీయ ప్రముఖులరాక

సర్ తేజబహదూరు సప్రూ, సర్ అక్బరు హైదరీ, భావల్పూరునవాబు, వంకానేరు రాజా సాహెబు విచ్చేసిరి. ఇండియా కార్యాలయము తరపు ప్రతినిధిగా కర్నలు జే. సి. టేటుగారు హాజరగుచున్నారు. బర్మానుండి బామాగారు వచ్చిడి. టి. మాంటీగారిని కలిసికొనిరి. వీరు బెల్జియం ప్రభువుతరపున ప్రతినిధులు బర్మా కార్యాలయముతరపున జి. జి. డిక్సనుగారు ప్రతినిధిగా హాజరగుచున్నారు

ఉదకమండలములో పట్టాభిషేక ప్రార్థనలు

ఉదకమండలము, మే 3:—

పట్టాభిషేకము రోజున ఉదకమండలములో సెయింటుస్టీఫెనుచర్చియందు 12-5-37 తేదీ ఉదయం 11 గంటలకు ప్రార్థనలు జరుగును. గవర్నరుగారు హాజరయ్యెదరు. ఉదకమండలములోని గవర్నమెంటు ఆఫీసర్లందరును ఆహ్వానింపబడిరి. తావు ఉన్నయెడల అనధికారప్రముఖులు కూడ ఆహ్వానింపబడగలరు.

అధికారలాంఛనములైన దుస్తులనే అందరు ధరించవలెను. ఆలయము లోనికి పోవుటకు టిక్కెట్లు మిలిటరీ సెక్రటరీవద్ద మే 10 తేదీలోగా తీసికొనవలెను.

పిరిస్సాలో పట్టాభిషేకమహోత్సవములు

పట్టాభిషేకమునకు విద్యుద్దీపాలంకారములుచేయబడును. పేదలకు అన్నదానము వస్త్రదానము చేయబడెను. లండను పట్టాభిషేకపు ఫిల్ములు పట్టాభిషేకానంతరము తెప్పింపబడును.

త్రికాలవేదియైన వృషభరాజము

పట్టాభిషేకమునకు పోరు

షికాగ్వారా, మే 1:—

షికాగ్వారా జిల్లాలో నొక ఎద్దుగలదు. దీని పేరు భోలానాథ్ అనేకభూత భవిష్యద్వివిధ విషయముల గూర్చిన ప్రశ్నలకు యీయెద్దు జవాబుచెప్పును. పంజాబు పశువైద్యశాఖకుచెందిన డాక్టరు టి. యఫ్. కర్కిగారు కూడ యీ వృషభమును పరీక్షించిరి. ఆ ఎద్దు యజమానుని ద్వారా ప్రశ్నలను అడిగిన మొదల మానము వహించియే జవాబు చెప్పును. ఈ ఎద్దును పట్టాభిషేక సందర్భమున లండనులో జరుగు ప్రదర్శనమునకు తీసికొనిపోవలెనని యూహించిరి. కాని పశువులరవాణాకు సంబంధించిన కొన్ని ప్రతిబంధకములవలన దీనిని లండనుకు చేర్చుటకు వలనుపడలేదు. (అ. ప్రె.)

సార్వభౌముని పట్టాభిషేకమహోత్సవ సన్నాహములు

పెనుకొండలో బహిరంగ సభ జరుగుట

పెనుకొండ, మే 3:—

సార్వభౌముని పట్టాభిషేకమహోత్సవ సందర్భమున వేడుకలను జరుపుటకుగాను సబ్ మేజిస్ట్రీటువారి ఆఫీసులో గత ఆదివారము నాడు బహిరంగసభ జరిగెను. శ్రీయుత టి. శివశంకరంగారు అధ్యక్షత వహించిరి

మసీదులలోను, ఆలయములలోను ప్రార్థనలు జరుపబడుననియు, ఈనెల 11, 12 తేదీలలో బీదలకు అన్నదానము జరుపబడుననియు సభవారు తీర్మానించిరి. కార్యక్రమమును కొనసాగించుటకై ఒక ప్రత్యేకసంఘము యేర్పాటు చేయబడినది. సార్వభౌముని పట్టాభిషేక మహోత్సవదిన స్మారకచిహ్నముగా పరిసరగ్రామములలో వృక్షములను నాటించవలసినదని సభవారు జిల్లాకలెక్టరుగారిని కోరతీర్మానించుకొనిరి.

ఖైదీలు పరారులగుట

అహమదాబాదు, మే 5:—

రత్నంపూరు సంస్థాన చెరసాలలో నిర్బంధశిక్ష అనుభవించుచుండిన ఖైదీలు 8 మంది చెరసాలనుండి పారిపోయినట్లు తెలియుచున్నది.

బానస్సులో నోజనము చేయుచున్న కాపలావానిని ఖైదీ ఒకడు నూకకొట్టెనని యు, ఈ ఖైదీ తదితరులను విడిపించెననియు, వీరందరు చేరి ఇంకా ఇద్దరుకాపలావాండ్రను చావకొట్టిరనియు తెలియుచున్నది. కాపలావాండ్ర దుస్తులను, పిస్తోళ్లను ఖైదీలు అపహరించి పారిపోయిరి. ఖైదీలు మంగుపంలుగామ్రగిని దోచుకొనిరనిగూడ తెలియుచున్నది. ఇంతలో కొందరు కాపలావాండ్రు వచ్చిరి. కాని ఖైదీలవద్దలో ఆయుధము లున్నందున కాపలావాండ్రు ఏమిచేయజాలకపోయిరి. తుపాకులను స్వాధీనపరచుకొని పారిపోయిరి. ప్రజలను బెదిరించి, ఖైదీలు తప్పించుకొని పారిపోయిరి. సంస్థాన పోలీసువారు వీరి కొరకు వెదకుచున్నారు. (యు. ప్రె.)

బొంబాయిలో బాంబు ప్రేలుడు

ఒకనిని అరెస్టు చేయుట

బొంబాయి, మే 5:—

రాత్రిప్రొద్దుపోయిన తర్వాత బజారు నందున్న గృహములలో బాంబు ప్రేలినటుల తెలియుచున్నది. ప్రేలుడు తటస్థించిన వెంటనే ఒకడు గదినుండి వెలుపలకు వచ్చెను. వీని ఎడమ చేతిపైన, ముఖమున గాయములు తగిలెను.

డిప్యూటీ సూపరింటెండెంటు, సూపరింటెండెంటు సమాచారము తెలిసినవెంటనే అక్కడికి వెళ్లిరి. అక్కడున్న సామగ్రిని స్వాధీనపఱచుకొనిరి. గాయపడిన వానిని అరెస్టుచేసి, ఆసుపత్రి చేర్చిరి. (అ. ప్రె.)

తుపానుగాలి

తూర్పుబెంగాలు, అస్సాంలోనష్టము

కలకత్తా, మే 5:—

తూర్పుబెంగాలు, అస్సాంలో తుపానుగాలి వలన చెట్లకు, బంటలకు నష్టము కలిగెను. టెలిగ్రాఫ్ స్తంభములు పడిపోయెను. గుడిసెలుఎగిరిపోయినవి. మైమేనింగు, నెట్రోకోన, సాదర్న, జనుల్‌పూరు, శ్యామగంజి, పూర్ణియా, నౌగాంగు, షిలాంగు, షిల్‌హెట్‌లో నష్టము కలిగెను. శ్యామగంజిలో పోస్టాఫీసు, పోస్టుమాస్టరు ఇల్లు నాశనమైనవి. పశువులు విపరీతముగా నశించినవి. ప్రజలకు ప్రాణహాని కలిగినటుల ఇంతవరకు తెలియలేదు. చాలమంది నిలువ నీడలేకుండిరి. (యు. ప్రె)

ఇద్దరుచనిపోవుట

కలకత్తా, మే 5:—

తుపానుగాలివలన మట్టిగోడపడినందునలీర్చంలో ఇద్దరు స్త్రీలు మరణించినటుల తెలియుచున్నది, (అ. ప్రె.)

సి. వి. చంద్రశేఖరన్‌గారు

విశ్వవిద్యాలయ స్థాపనకు ప్రత్యేకోద్యోగిగా నియమింపబడుట

తిరువనంతపురము, మే 5:—

పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టరు అయ పి. వి. చంద్రశేఖరన్ గారిని తిరువాన్కూరు విశ్వవిద్యాలయమునకు ప్రత్యేకోద్యోగిగా నియమించిరి. నాగరికతలో వెనుకబడియున్న సంఘములవారి రక్షణ విషయమై గూడ శ్రద్ధవహించెదరు. దేశీయ సాహిత్య అభివృద్ధికి అనుకూలించువిధానము తయారుచేయుటకు ఉద్దేశింపబడిన ఉపసంఘము వీరిక్రిందనే పనిచేయును. (అ. ప్రె.)

వైస్రాయి-గాంధి సంప్రదింపులు జరుగవు

స్టేట్సుమను విలేఖరి సూచన

కాంగ్రెసుచర్య వోటరులకు యిష్టమే

కలకత్తా, మే 6:—

స్టేట్సుమనుపత్రిక ప్రత్యేకవిలేఖరి నిమ్లానుండి ఆ పత్రికకు వ్రాయుచు ఇండియా ప్రభుత్వమునకు రాష్ట్ర ప్రభుత్వములనుండి వచ్చిన జవాబులను నిరాకరించుటవలన వోటరులు అసంతృప్తి చెందలేదనియు, నదుమంతరపు మంత్రుల కార్యక్రమము ప్రజఆమోదమును బడసినదనియు కాంగ్రెసువారి పద్ధతులను తాము అవలంబించుటకే ఉద్దేశింపబడినవని ప్రజలు భావించుచున్నారనియు తెలియుచున్నది.

ఈ విషయము నిమ్లాప్రభుత్వమువారు గుర్తించి ప్రస్తుత విషయమై పరిస్థితులను పరిష్కరించుటకు తగిన మార్గ ల లండను అధికారులకు తెలియవలసియుండునని విలేఖరి చెప్పుచున్నాడు. రాష్ట్రీయశాసనసభలు తాత్కాలికమంత్రుల కార్యక్రమముగూర్చి దేదో విధముగ నిర్ణయించినది. ఆ మంత్రివర్గములను రద్దుచేయుట జరుగనేరదు.

వైస్రాయి మహాత్మాగాంధి గారినిగాని, జవహరిలాలు నెహ్రూనిగాని పిలుపనంపునటగూడ అసంభవమేనని ఆ విలేఖరి చెప్పుచున్నాడు. (యు. ప్రె)

గవర్నరులు వాగ్దానముల నొసగకపోవుట

పార్లమెంటు ప్రభువుల సభలో చర్చ

లండను, మే 5:—

అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ నాయకులు కోరినరీతిని గవర్నరులు వాగ్దానమును చేయకపోవుట తాత్కాలికమంత్రివర్గముల నేర్పరుచుట మున్నగు విషయములనుగూర్చి రేపు లండనులో పార్లమెంటు ప్రభువుల సభలో చర్చ జరుగును. "రాజప్రతినిధియును గాంధిమహాత్ముడును కలసి సంభాషించుటకు తగిన యేర్పాటులను చేసి యిప్పుడు కలిగిన విక్షోభములను తొలగించెదరా?" అని ప్రభువు అడుగును. ఇంకిలామంత్రి జట్లందు స్థానిక ప్రభువు ప్రశ్నోత్తర మిచ్చును. ఇండియామంత్రి సాయంకాలము 4½ గంటలకు చర్చ ప్రారంభమగును. (రాయిటరు)

మదరాసు విశ్వవిద్యాలయ పరీక్షాఫలితములు

ఇటీవల జరిగిన పరీక్షలయందు ఉత్తీర్ణులయిన వారి నెంబరులు:—

బి. ఎ. ఆనర్సు డిగ్రీ

1 వ బ్రాంచి: లెక్కలు

1 వ తరగతి:—1, 3, 5, 8, 19, 26, 33, 36, 37, 42, 153, 156, 161, 172, 175, 177.

2 వ తరగతి:—2, 4, 6, 7, 9 to 14, 16 20, 21, 23, 28 to 31, 154, 157, 158, 160 162, 164, 173, 174, 176, 178.

3 వ తరగతి:—15, 17, 18, 22 24, 25, 27, 39, 155, 159, 171.

2 వ బ్రాంచి: ఫిలాసఫీ

1 వ తరగతి:—44, 48.

2 వ తరగతి:—45, 47, 49.

3 వ తరగతి:—43 మాత్రము.

3 వ బ్రాంచి: హిస్టరీ, ఎకనమిక్సు పొలటిక్సు

1 వ తరగతి:—71, 146, 150, 152, 181.

2 వ తరగతి:—50, 66, to 68, 70, 145, 149, 151, 179

3 వ తరగతి:—51, 52, 56, to 60, 63, to 65, 69, 72, 147, 148, 181 to 184.

బి. ఎ. డిగ్రీకి శిఫార్సు చేయబడిరి:—53, 61, 62, 185, 187.

4 వ బ్రాంచి ఎకనమిక్సు పొలటిక్సు లేక హిస్టరీ

1 వ తరగతి:—73, 75, 77, 81, 101, 102, 165.

2 వ తరగతి:—80 82 to 85 88 89 94 103 104 166 to 168.

3 వ తరగతి:—74 76 78 79 83 87 91 93 95 96 98 to 100 105 106 169 170.

6 వ బ్రాంచి: ఇంగ్లీషు

2 వ తరగతి:—112 116 119 192.

3 వ తరగతి:—109 110 111 113 115 118 122 190 193 195 197.

బి. ఎ. డిగ్రీకి శిఫార్సు చేయబడిరి:—114 120 121 189 194 196.

7 వ బ్రాంచి సంస్కృతఫలితములు తరువాత ప్రకటింపబడును.

ఎం. ఎ. డిగ్రీ

1 వ బ్రాంచి-లెక్కలు

2 వ తరగతి:—9 14.

3 వ తరగతి:—1, 2, 5, 12, 13, 15, 19, 20, 172, 186 214

2 వ బ్రాంచి-ఫిలాసఫీ

1 వ తరగతి:—25 మాత్రం.

2 వ తరగతి:—80 220

3 వ తరగతి:—21, 24, 27, 28.

3 వ బ్రాంచి-హిస్టరీ ఎకనమిక్సు, పొలటిక్సు

2 వ తరగతి:—56 228

3 వ తరగతి:—32 to 36, 38, 43, 46, 50, 57, 59, 174, 191, 222, 224, 225, 229 231.

4 వ బ్రాంచి ఎకనమిక్సు లేక హిస్టరీ

క్రొత్తనిబంధనలు

1 వ తరగతి:—82 200

2 వ తరగతి:—65, 93, 98, 199 204.

3 వ తరగతి:—65, 67, 73, 77, 81, 83, 86, 87, 95, 100 to 103, 131, 194, 195, 197, 198 202

పాతనిబంధనలు

3 వ తరగతి:—61, 63, 178 193.

5 వ బ్రాంచి ఫలితములు తరువాత ప్రకటింపబడును.

6 వ బ్రాంచి-ఇంగ్లీషు

2 వ తరగతి:—129 130 246.

3 వ తరగతి:—121 to 123 126 128 138 144 148 151 247.

7 వ, 9 వ బ్రాంచీల ఫలితములు తరువాత ప్రకటింపబడును.

ఫిజిక్సు మెయిను

1 వ తరగతి:—136 135.

2 వ తరగతి:—128 129 131 132 133 136.

3 వ తరగతి:—127 130 134

బి. ఎస్. సి. (హానర్సు)

2 వ బ్రాంచి-ఫిజిక్సు మెయిను

1 వ తరగతి:— 27 30 to 33 35 36 39 40 43.

2 వ తరగతి:— 24 28 29 37 38 41 42.

3 వ తరగతి:— 25 26.

బి. ఏ. డిగ్రీ

1 వ భాగము-ఇంగ్లీషు

1 వ తరగతి:— 2248 మాత్రం.

2 వ తరగతి:— 130 321 360 499 907 1465 1536 1554 1571 1648 1733 1812 1917 2157 2165 2280.

3 వ తరగతి:—

1 to 7 9 10 12 to 18 28 to 31 33 34 37 38 42 44 45 48 to 53 55 to 58 60 to 62 64 66 to 73 78 80 81 91 92 120 123 125 127 129 131 to 134 136 to 141 144 to 147 149 150 152 157 159 to 161 163 164 166 to 170 174 175 181 183 184 187 to 189 192 to 194 200 237 239 to 241 243 to 245 247 to 256 258 to 260 262 263 266 267 270 271 274 to 278 280 281 293 to 295 297 to 299 301 304 305 309 312 316 to 320 322 to 324 337 338 340 to 344 346 348 350 353 355 to 359 361 362 364 370 to 373 376 377 379 381 382 385 392 394 395 403 405 to 407 409 412 414 to 416 418 419 421 422 424 to 438 440 443 475 to 481 483 485 486 489 491 493 495 497 498 500 501 503 to 505 509 513 518 520 to 522 524 to 531 533 536 to 547 551 552 570 to 572 579 583 585 587 588 593 to 596 605 608 624 626 627 630 635 638 643 647 648 654 to 658 660 662 665 to 668 671 672 675 677 678 681 to 683 686 687 693 696 699 701 703 722 724 725 728 729 736 740 to 742 747 748 750 to 753 759 761 to 764 768 to 771 773 to 778 781 782 783 785 787 791 792 798 799 801 808 810 814 824 to 826 837 839 840 848 to 853 863 866 879 880 886 889 891 903 906 908 914 915 917 to 9[illegible] 924 925 927 to 934 933 955 to 958 961 964 970 972 985 986 988 989 990 992 994 to 996 1007 1014 1016 to 1024 1027 to 1032 1039 1051 1052 1057 1061 1068 1077 1081 1082 1084 1086 1095 1096 1098 1100 1101 1103 1106 to 1108 1110 to 1114 1116 1138 to 1140 1150 to 1157 1159 to 1161 1163 to 1165 1173 1174 1175 1178 1180 1181 1185 1188 1190 1192 to 1197 1206 to 1208 1215 1218 1221 to 1224 1229 1231 1233 1234 1248 1249 1251 to 1255 1258 1260 1262 to 1264 1282 1284 1290 1291 1293 1294 1298 1301 1304 1306 1310 1312 1314 to 1316 1318 1319 1320 1334 1338 1340 to 1342 1350 1351 1368 to 1370 1375 1376 1378 1380 to 1382 1384 1386 to 1389 1402 to 1405 1411 to 1413 1419 1424 1427 1429 1430 1434 1438 1440 1442 1445 1447 1449 1452 1454 to 1457 1459 1462 1463 1464 1467 to 1469 1471 1496 1502 to 1504 1506 to 1508 1515 to 1518 1521 1523 1225 to 1532 1534 1537 1538 1543 1544 1548 1549 1551 1553 1562 to 1570 1573 to 1582 1595 1598 to 1600 1602 to 1606 1610 1612 1614 1616 to 1618 1625 637 to 1639 1641 1642 1644 to 1647 1656 to 1660 1665 1669 1671 1672 1674 to 1676 1686 to 1688 1694 to 1696 1698 1699 1705 1706 1708 1709 1714 1716 1719 1721 1730 to 1739 1742 1744 to 1746 1753 1756 1757 1762 1764 1765 1768 1772 1177 to 1782 1785 to 1787 1789 1790 1800 1801 1803 to 1806 1808 to 1821 1823 1834 to 1842 1844 to 1858 1855 1856 1858 1859 1845 to 1869 1874 to 1885 1887 to 1889 1894 to 1899 1901 to 1914 1918 to 1928 1936 1937 1942 1954 to 1958 1964 1966 to 1973 1975 1977 1978 1980 1988 1990 1993 1995 1996 1999 2000 2012 2005 to 2009 2012 to 2015 2018 2020 2022 2024 2026 to 2029 2031 2033 2035 to 2039 2042 to 2045 2047 2050 to 2056 2080 2083 2091 2093 2095 to 2102 2104 to 2114 2116 to 2119 2121 2125 2127 2148 2150 2152 to 2155 2158 2159 2161 to 2163 2167 2[illegible] 2209 to 2215 2218 to 2224 2226 to 2229 2235 to 2237 2239 to 2244 2265 2267 2268 2270 to 2278 2288 2290 to 2293 2295 2296 2299 2303 to 2305 2307 to 2313 2316 2318 2319 2322 2324 2328 to 2334 2336 2339 2347 to 2350 2353 2356 2358 to 2368 2370 2372 2375 to 2381 2383 to 2385 2387 2388 2391 2392 2395 to 2398 2402 2403 2405 2406 2429 to 2433 2439 2443 to 2449 2457 to 2459 2463 to 2465 2467 2475 2479 2482 2486 2490 2495 2498 2499 2507.

బి. ఎ. ఆనర్సు ప్రిలిమినరీ

1 to 13 15 to 25 27 29 to 33 36 to 42 43 44 46 to 48 51 to 54 58 to 68 70 to 73 76 77 79 80 82 84 86 to 108 110 1111 112 113 115 117 118 120 125 128 to 132 *133 134 to 149 153 *155 156 to 165 167 to 175 178 to 183 185.

*కర్తుగలవారు ప్రత్యేక ఘనతతో ఉత్తీర్ణులయిరి.

బి. ఎస్. సి. డిగ్రీ - 1 వ పార్టు

1 4 5 7 to 12 * 16 18 to 21 23 to 38 41 to 43 46 to 51 53 to 57 62 to 66 68 to 71 73 75 to 77 81 82 84 85 to 88 91 98 to 103 106 107 199 111 to 113 116 117 119 121 123 231 233 240 to 24 244 248 to 253 255 258 to 260 262 to 264 267 268 277 to 280 285 327 to 330 333 336 to 339 365 to 368 370 to 374 376 to 391 393 395 397 399 to 401 404 to 409 411 to 413 417 418.

*కర్తుగలవారు ప్రత్యేక ఘనతతో ఉత్తీర్ణులయిరి.

బి. ఎఫ్. సి. ఆనర్సు డిగ్రీ - వ పార్టు

1 to 14 16 to 19 21 to 23 85 to 93 95 to 100.

వాతావరణస్థితి

1937 సం॥ మేనెల 6-వ తేది గురువారము ఉదయము 8 గంటలు

పట్టణములు	అత్యధికోష్ణము	అత్యల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	ఏప్రిల్ 1-వ తేదినుండి వర్షపుశాతాలు	సామాన్యము కన్న ఎక్కువ, లేదా తక్కువ
గోపాలపురం	91	80	0	1.2	+0.2
విశాఖపట్టణము	91	82	0	2.2	+1.4
కాకినాడ	99	81	0	5.3	+4.1
మచిలీపట్టణము	98	83	0	2.7	+2.0
కర్నూలు	108	78	—	3.8	+2.5
అల్లూరి	99	77	0	3.8	+2.3
కడప	106	83	0	5.8	+4.5
నెల్లూరు	105	83	0	2.8	+1.9
కడలూరు	96	80	0	0.5	+0.3
వెల్లూరు	102	81	0	3.7	+2.1
సేలము	99	79	—	2.5	—0.1
కోయంబుత్తూరు	98	75	0.1	3.5	+1.5
తిరుచునాపల్లి	100	81	0	7.9	+5.6
పాలక్కాడు	101	83	0	1.3	+0.6
మధుర	108	87	0	1.0	—1.7
పాంబన్	94	80	0	3.5	+1.8
పాలంకోట	0	0	0	2.4	—0.6
తిరునేల్వేలి	81	80	0	9.7	+4.0
కొచ్చిన్	83	82	0	9.3	+3.4
తంగశేరి	90	81	0	4.5	+2.8
పెర్కారా	89	67	0	4.6	+1.3
మద్రాసు	95	82	0	2.0	+2.1
వెంగళూరు	90	71	0.1	6.7	+4.0
కూనూరు	74	60	0	0.1	0
కొడైకెనాల్	69	57	—	7.7	+2.4
కాలికట్టు	89	75	0	7.0	,, 2.7
కొలంబో	88	75	0.7	14.5	,, 8.8
బొంబాయి	91	76	0	0	0
కలకత్తా	98	81	0	0.2	—2.7
కాన్పూరు	109	79	0	0.5	+0.3
ఢిల్లీ	105	80	0	0.7	+0.8
కరాచీ	85	77	0	0	—0.1
లాహోరు	107	77	0	1.6	+1.0
లాహోరు	107	75	0	0	—0.3
పెషావరు	89	71	—	6.2	+2.7
నాగపూర్	106	77	0	5.1	+4.5
పెషావర్	96	75	0	3.4	+1.3
రంగూన్	87	78	0	6.9	+.37
సిమ్లా	73	61	0	2.5	+0.8
అనంతపూర్	0	0	0	3.9	0
మౌరీ	74	59	0	4.8	+0.8

పూనా, మే 6:—

పశ్చిమ తీరమునందుండి వీచిన వర్షపు గాలి వలన పరిహార్దు రాష్ట్రము, ఉత్తర పంజాబు, కాశ్మీరములలో అక్కడక్కడ దుమారము లేక తుపాను గాలివీచెను. బర్మా, అస్సాం, తూర్పు బెంగాలులో అంతటను, బీహారులోను, టంగూలో 5, దినాజిపూరు 3, బారిసాల్, నారాయణ గంజి, జల్‌పైగురి, చెరపుంజ 1, బోగ్రా 3, టవాయి, డ్రాన్ 1/4, లాషియో, పూర్ణియా, దూచె, క్వెట్టా, రైచూరు 1/4 అంగుళ వర్షము కురిసెను.

సూచన:— బర్మాలోను, ఇండియాకు ఈశాన్యమూల, దక్కన్, దక్షిణ మదరాసులోను, సం॥ రాత్రి లో అక్కడక్కడ, పశ్చిమ హిమాలయ పర్వతములలోను, బెలూచి స్థానము మొదలు, పశ్చిమ సం॥ రాత్రి వరకు వర్షము కురియును. (ఆ. ప్రె)

దక్షిణ హైదరాబాదులో అక్కడక్కడ మైసూరు, రైచూరు 0.2 అం॥ వర్షము కురిసెను. కడపలో అత్యధికోష్ణము 106 డిగ్రీలు. మదరాసు, దక్కను, దక్షిణ మదరాసులో అంతట వర్షము కురియును. (ఆ. ప్రె. స్పెషల్.)

శాసనసభ్యుల మహాజరు

ఒకసవరణ

ఎస్. రామనాథనుగారు, కాంగ్రెసు పార్టి కార్యదర్శి, యిట్లు వ్రాయుచున్నారు:— మొన్న వెలువడిన శాసన సభ్యులమంత్రివర్గ నిరసన ప్రకటనయందు సంతకములు చేసినవారి పేర్లలో ఎస్. ఎ. గన్నాల్వెనుగారి పేరు పొరబాటున చేర్చబడినది. ఈ మహాజరునందు సంతకము చేసినవారు జె. ఎస్. సలదానాగారు. వారి పేరుకి బదులు గన్నాల్వెనుగారి పేరు ప్రకటించబడినది. పాఠకులు గమనింప కోరిక.

న్యాయస్థానవార్తలు

వ. గో. జిల్లాబోర్డు ఎన్నికల దావా

ఎలక్షను ఆఫీసరు వుత్తరువు రద్దు చేయబడుట

(న్యా॥ కింగు, లక్ష్మణరావుగార్ల యెదుట)

మదరాసు, మే 6:—

గత పశ్చిమగోదావరిజిల్లాబోర్డు ఎన్నికలలో 1 వ దరు ఏలూరు సర్కిలునుండి జరిగిన ఎన్నికల రద్దుచేయుము ఎలక్షను ఆఫీసరు గావించిన ఉత్తరువును రద్దుచేయ వలెనని ప్రార్థించుచు, హైకోర్టులో దాఖలు చేయబడిన దరఖాస్తును విచారణచేసి, నా॥ కింగు లక్ష్మణరావుగారు ఇదివరకున తీర్పుచెప్పిరి.

ఈక్రింది సందర్భములలో నీ అప్పీలు విచారణకు వచ్చెను. 1935 సం॥ అక్టోబరు 28 తేదీన, ఏలూరు సర్కిలునుండి పశ్చిమగోదావరి జిల్లా బోర్డునకు ఎన్నికలు జరిగెను. ఆసర్కిలునకు మూడుస్థానములు గలవు. అందొకటి స్త్రీలది, మరియొకటి నిమ్నజాతులవారిది. మూడవది సమష్టి స్థానము. ఆ మూడుస్థానములకును అర్హులగు అభ్యర్థులు నిలచిరి. వారిలోనొకరగు చుక్కమ్మగారి నామినేషనును సరిగాలేదని ఎలక్షను ఆఫీసరు త్రోసికొనెను. చుక్కమ్మగారు అప్పీలుచేయగా ప్రభుత్వమువారామె పేరునుగూడ అభ్యర్థుల పేర్ల లోచేర్చి ఎన్నికలజరుపవలసినదని ప్రకటించిరి. 25-వ తేదీన ఎలక్షను ఆఫీసరు ఆమె పేరునుగూడ చేర్చి అభ్యర్థులనామముల ప్రకటించెను. 28-వ తేదీన జరిగినయెన్నికలలో కన్నయ్య, లక్ష్మమ్మ, సుబ్బారావుగార్లు ఎన్నుకొనబడినట్లు ప్రకటింపబడెను. సదరుప్రకటన అశాస్త్రీయమైనదనియు, ఎన్నికల నిబంధన 8 (1) ప్రకారము నామినేషనుల ప్రకటనకును, ఎన్నికలకును నాల్గురోజుల వ్యవధిలేదనియు అందుచే నది సరియగు ఎన్నికగాదనియు, ఆక్షేపించుచు కొందరు వోటరులగు ఆక్షేపణను దాఖలు చేసిరి. ఎలక్షను ఆఫీసరాయాక్షేపణ నంగీకరించి, ఎన్నికను రద్దుచేసెను. దానిపైన హైకోర్టులో నీ దావా వేయబడెను.

న్యాయమూర్తులు తీర్పు చెప్పుచు, ఎన్నికల అధికారి 8 (1) వ నిబంధనకు విరుద్ధముగ ప్రకటించిన విషయము నిజమేయనియు, అయినను ఆక్షేపణవలన ఎన్నికలఫలితమునం దెక్కువ మార్పు గలిగినటుల ఋజువుగాలేదనియు, కనుక ఎన్నికలఅధికారి, జరిగిన యెన్నికలను రద్దు చేయుట కధికారములేదనియు నిర్ణయించి, సదరు ఉత్తరువును రద్దుచేసిరి.

పి. వి. రాజమన్నారు, కె. సుబ్బారావు పి. ఎ. వైద్యలింగంగార్లు పిటిషనరు తరపునను, ఎ. ఎ. నాగరామయ్యగారు 4 వ ప్రతివాది తరపునను హాజరైరి.

* * * * *

విజయనగరంరాలీబ్రదర్సు సబుఏజంటుపై కేసు

[న్యా॥ కింగుగారి యెదుట]

మదరాసు, మే 5:—

విశాఖపట్నం పెమ్మసుజ్జిగారిచే ధనాపహరణనేరమునకుగాను శిక్షింపబడిన వేమూరి సూర్యనారాయణ అనునతను హైకోర్టులో దాఖలు చేసుకొనిన రివిజను పిటిషనునందు న్యాయమూర్తికింగుగారి తీర్పు చెప్పిరి.

ఈక్రింది సందర్భములలో నీరివిజను పిటిషను విచారణకు వచ్చెను. ముద్దాయి, విజయనగరములో రాలీబ్రదర్సువారి సబు ఏజెంటుగ పని చేయుచుండెను. 1935 సం॥ జనవరి 6వ తేదీన ఇతను అసిస్టెంటు ఏజెంటుకు చార్జిఅప్పగించెను. అప్పటికి కంపెనీవారి సొమ్ములో రు 66000 ల మొత్తములో టు గన్పించెను. చార్జి అప్పగించునపుడు ముద్దాయి ఆ విషయమును వ్రాతపూర్వముగ నంగీకరించెను. పిమ్మట కంపెనీతరపున అసిస్టెంటు బ్రాంచి మేనేజరు, రు 12600 లకు, ముద్దాయిపై ధనాపహరణ నేరము వారోపించెను. విజయనగరం జాయింటు మేజిస్ట్రేటుగారు విచారణచేసి ముద్దాయిని నేరస్తునిగ నిర్ణయించి రెండు సం॥ కఠిన శిక్షను విధించెను. ముద్దాయి అప్పీలు చేయగా జిల్లా సెషన్సు జడ్జి విచారణచేసి, ముద్దాయి రు 6600 లు మాత్రమే అపహరించినటుల ఋజువైనదని నిర్ణయించి నేరమును ఖాతాపరచి శిక్షనుమాత్రము 1 సం॥కు తగ్గించెను. దానిపై నిపుడీ రివిజను దాఖలు చేయబడెను.

రివిజనులో న్యాయమూర్తి తీర్పుచెప్పుచు, ముద్దాయియొక్క నేరము, అనుమాన రహితముగ ఋజువుగాలేదని నిర్ణయించి, శిక్షను రద్దుచేసిరి.

కె. ఎస్. జయరామయ్యరు, కె. కామేశ్వరరావు బి. ఎస్. రామచంద్రడుగార్లు ముద్దాయి తరపునను కె వెంకటరాఘవాచారిగారు ప్రభుత్వముతరపునను వాదించిరి.

లండను, మే 5:—

పాలెస్టైను అల్లరులనుగురించి విచారణ సలుపనియమింపబడిన రాయలుకమిషనువారు సాక్షుల విచారణను నేటితో ముగించిరి. ఇటీవలనే పీరు లిట్టను ప్రభువు, లాయడు ప్రభువు, లాయడు జార్జిగార్లను సాక్షులుగ విచారించియుండిరి.

మదరాసు భూమితనఖాబ్యాంకు

పరిపాలనగూర్చి చర్చ

(స్వకీయవిలేఖరి)

ఉదకమండలము, మే 5:—

ఆర్థికశాఖ కార్యదర్శి, సహకారసంఘముల రిజిస్ట్రారు, టి. ఎ. రామలింగచెట్టి (బ్యాంకు అధ్యక్షుడు) నేడు సమావేశమయి మదరాసు భూమితనఖాబ్యాంకు పరిపాలన వ్యవహారముల గూర్చి చర్చించిరి. దీనిగూర్చి ప్రభుత్వమువారి ఉత్తరువుయింకనూ రానందునఖచితముగ నిర్ణయము లేవియు నేటిసభలో గావింపబడలేదు.

ఇండియాలోకంతకు మదరాసుబ్యాంకే ఘనమయిన పనుటచే మదరాసునుండి నిధులను యితర రాష్ట్రములకుపంపి యిట్టి భూమితనఖాబ్యాంకులను స్థాపించుటకు ప్రోత్సాహమొసంగ వలసినదిగా మదరాసు ప్రభుత్వమునకు సూచింపబడును.

భూమిశిస్తు విచారణసంఘం

సభ్యులపేర్లు ప్రకటింపబడినవి

(స్వకీయవిలేఖరి)

ఊటీ, మే 6:—

ప్రభుత్వప్రధాన కార్యదర్శి నేడు భూమిశిస్తు విచారణసంఘం సభ్యుల పేర్లను ప్రకటించిరి. కమిటీ అధ్యక్షులు సర్ నార్మాను మార్టు బ్యాంకుగారు ప్రభుత్వసభ్యులు జె. ఎఫ్. హాలుగారు (రెవెన్యూ బోర్డు ప్రథమసభ్యులు) ఆర్థిక శాఖ కార్యదర్శి రెవెన్యూ శాఖ కార్యదర్శి, వీరే సంఘ కార్యదర్శులుగ నుందురు) అధికారేతర సభ్యులు. (1) డి. బ. పి. సుబ్బయ్యమునల్యాగరిడ్డి జిల్లాజడ్జి తంజావూరు మిరాసిదారుల సంఘాధ్యక్షులు. (2) బి. రామచంద్రరెడ్డిగారు, అనివరకు శాసనసభాధ్యక్షులు (3) డి బి మహాబలహెడ్జిగారు, దక్షిణకరనా జిల్లా బోర్డు అధ్యక్షులు.

కమిటీవారి విచారణియాంశమును, మరతులు యింకను నిర్ణయింపబడలేదు.

పబ్లికు ప్రాసిక్యూటరుకు విందు

మద్రాసుఆంధ్రన్యాయవాదులు జరుపుట

మద్రాసు, మే 6:—

నిన్న మద్రాసు ఆంధ్ర న్యాయవాదులు పబ్లికు ప్రాసిక్యూటరుగ నియమించబడిన వి. ఎల్. ఎతిరాజుగారికి విందొసగిరి.

సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యరు ఎతిరాజుగారిని పబ్లికు ప్రాసిక్యూటరుగ నియమించబడినందులకు మద్రాసు ఆంధ్ర న్యాయవాదుల సంతోషమును అభినందనలను సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యరు తెలియచేసెను. ఎతిరాజుగారి సౌమ్యస్వభావమును కొనియాడుచు ఆయన నియమనము అందరకును తృప్తికరముగ నున్నదనిరి. ముద్దాయిలతరఫున సామర్థ్యముగ వాదించెడి సహాయము ముద్దాయిలకు ఐయెననిరి. త్వరలోనే ఎతిరాజుగారు న్యాయమూర్తి పదవిని గూడ బడయుగాత యనిరి.

గంటి లక్ష్మన్నగారు హైకోర్టులో ఎతిరాజుగారు అందరకును మిత్రులు. న్యాయవాదు లందరును స్వయముగ ఆయన నెరుగుదురు. వారియందు ప్రేమ అపారము. ఈ రాజధానిలో క్రిమినలు కేసుల్నాయ ఆయన సొమ్ము అనవచ్చును.

ఎతిరాజుగారి ప్రత్యుత్తరము ఎతిరాజుగారు ఉచితరీతిని ప్రత్యుత్తరమిడుచు ఇతరులందరును ఇచ్చిన విందులకంటె మద్రాసు ఆంధ్రాన్యాయవాదులాసగిన విందు తనకు ఎక్కువ సంతసము నిడుచున్నదనిరి. తన ధర్మనిర్వహణమున త్రికరణశుద్ధిగ అంతరాత్మసాక్షిగ పనిచేసుననిరి. యువకులగు న్యాయవాదులకు వలయుచో సదా సలహా నొసగెదననెను.

కస్తూరి శేషగిరిరావుగారు

సందనము లర్పించుచు పబ్లికు ప్రాసిక్యూటరుగ భారతీయులు నియమించబడుటకు ఎతిరాజుగారే ప్రధానులనిరి. నియమింపబడినవారిలో ఇతడే పిన్నవయస్కుడు. ప్రజల సహకార మొసర్చుటకు ఎతిరాజులుగారి కిపుడు ఎంతయో యవకాశమున్నదనిరి.

ఉద్యోగవార్తలు

మద్రాసు, మే 6:—

మద్రాసు, మే 6:—

తాత్కాలిక పారిశ్రామిక శాఖ డైరెక్టరుగ నున్న యల్. యస్. పింటోగారికి ఈనెల 21వ తేదినుండి 4 నెలలు సెలవొసగబడినది.

విశాఖపట్నం లోపించి తీసికొనిన తహసీలుదారు వి, కోండలరావుగారు విశాఖపట్నంజిల్లా ఆర్థిక సంఘమునందు వాల్గవ అనధికార సభ్యుడుగ నియమింపబడిరి, ఆయనగారు రెండుయేండ్లు సభ్యులుగ నుందురు,

తిరువాంకూరు మహారాజుగారు

బటావియా, మే 6:—

తిరువాంకూరు మహారాజుగారు పరివారముతోగూడ వచ్చిరి. (రూటరు)

స్థానికవార్తలు

నేటి వేడిమి

నేడు మదరాసులో అత్యధికవేడిమి 102-1 డి. అత్యల్ప వేడిమి 84.2 "

హైకోర్టు వేసంగి సెలవులు

మదరాసు, మే 6:—

మదరాసు హైకోర్టు రేపటినుండియు వేసంగి సెలవు లనుబచే మూయబడును. సెలవులలో, అత్యవసరమగు సివిలుదావాలను న్యా॥ వేంకటరమణరావుగారును, క్రిమినలుదావాలను న్యా॥ కింగుగారును విచారణ చేయుచుందురు

ప్రధాన న్యాయమూర్తియగు సర్ బీస్లీ న్యా॥ కృష్ణగార్లు నేడు తుదిపర్యాయము కోర్టువకువచ్చి పనిచేసిరి. సెలవుల యనంతరము వీరు ఉద్యోగమునుండి విరమించుకొనెదరు.

చెన్నపురియందు ఆరోగ్యము:—గత 1 వ తేదీతో అంతమైన వారములో చెన్నపురియందు సంవత్సరము సగటున వెయ్యింటికి 30-4 చావులు సంభవించెను. అంతకు ముందు వారములో వెయ్యింటికి 29-4 చావులు సంభవించియుండెను. పొట్టకము కేసులు 9 చావులు. 5. ఎంటెరికు కేసులు 4. చావులు 4. మశూచి వలన 1. యితరములవలన 88 మరణములు సంభవించెను. గత పక్షమున హైదరాబాదునకు పరిమితనవారములో వెయ్యింటికి 32.7 మరణములు సంభవించి యుండెను.

రాకపోకలు

మదరాసు, మే 6:—

ఆర్థికశాఖమంత్రి గౌ॥ రావు బహదూర్ ఏ. టి. పన్నీరుస్వాంగారును, విద్యాశాఖ మంత్రి ఆర్. యం. పాలట్ గారును ఈనాడు దయం ఉదకమండలమునుండి మద్రాసునకు వచ్చిరి. రావుబహదూరు పన్నీరుస్వాంగారు పెరంబూరులో అల్లరి జరుగుచున్న ప్రదేశమును చూడబోయెదరు.

గౌ॥ రావుబహదూర్ యం. పి. రాజాగారు నిన్నరాత్రి మద్రాసునుండి చిదంబరమునకు వెళ్లిరి.

శ్రీయుత సి. రాజగోపాలాచారిగారు నిన్న రాత్రి తంజావూరునకు బయలుదేరి వెళ్లిరి.

దివాన్ బహదూరు జి. నారాయణస్వామి చెట్టి, కళ్లికోట రాజాగార్లు నిన్నరాత్రి ఉదకమండలమునకు బయలుదేరి వెళ్లిరి.

పెదన్నరీకాలేజి క్రిస్టియానగనున్న టి. జే. హార్లీగారు ఈ నాడుదయం మద్రాసునుండి ముక్త్యేశ్వరమునకు బయలుదేరి వెళ్లిరి.

ఇన్‌స్పెక్టరు ఆఫ్ లోకల్ బోర్డ్సు, మ్యూనిసిపల్ కౌన్సిల్సునకున్న టాంపోగారు ఈ నాడు దయం ఉదకమండలమునుండి మద్రాసునకు తిరిగి వచ్చిరి.

టిన్నవెల్లిజిల్లాబోర్డు విభజన

తిరుచందూరు రైల్వేఏబోర్డుకి చెందును

(స్వకీయవిలేఖరి)

ఊటీ, మే 5:—

టిన్నవెల్లి జిల్లాబోర్డును విభజించినందున, యీ బోర్డు పరిపాలనక్రిందనున్న తిన్నవెల్లి తిరుచందూరురైల్వే ఏబోర్డునకు చెందనవిషయము ప్రభుత్వము వారాలోచించుచున్నారు. చట్టము ప్రకారము రెండు బోర్డుల సమష్టిసంఘము యీ రైల్వేపరిపాలన మూడవలసియుండును, కానిదక్షిణ బోర్డునందు యెక్కువమైళ్లరైలు మార్గమున్నందున ఆబోర్డే రైల్వే వ్యవహారమంతయు చూడవలెనని ప్రభుత్వమువారు తోచెదరని, తెలియుచున్నది. ప్రస్తుత యీ రైల్వే దక్షిణ ఇరండ్లు రైల్వేకంపెనీవారిచే నడుపబడుచున్నది. ఉత్తర జిల్లాబోర్డువారు యీ కంపెనీ దగ్గరనుండి యింకను లాభకరమగు మరతులను పొందజూచుచున్నారు. వీలుగాకున్నచో తామే నిర్వహించుటకు సిద్ధముగ నున్నారు.

పూనాసత్యాగ్రహము

మంత్రులు గవర్నరుతో సంప్రదించుట

బొంబాయి, మే 6:—

ప్రధానమంత్రి సర్ డి. బి. కూపర్, ఆర్థిక మంత్రి జమ్నాదాసు మెహతాగార్లు నేటిఉదయము సెక్రటేరియట్‌లో గవర్నరుతో సంప్రదించి నప్పుడు పూనాలోని స్వర్ణమందిరదేవాలయ సత్యాగ్రహమును గూర్చి చర్చించినటులతెలియుచున్నది. పూనా సత్యాగ్రహమునుగూర్చి సమగ్రముగా చర్చించుటకు సాయంకాలము మంత్రులసమావేశము జరుగుననియు, తర్వాత ప్రకటనగావించెదరనియు తెలియుచున్నది. (ఆ. ప్రె. స్పె.)

2 లక్షలు నష్టము

బొంబాయి, మే 6:—

నేటి ఉదయము సంభవించిన అగ్నిప్రమాదమువలన రు 2 లక్షలు నష్టముండునని అంచనావేసిరి. ప్రాణహాని లేదు. (ఆ. ప్రె. స్పె.)

7 వ ప॥ గో॥ జి॥ సహకార మహాసభ

పశివేదలలో మే 3 వ తేదిన సమావేశము

నరసింహదేవర సత్యనారాయణగారి అధ్యక్షోపన్యాసము

(స్వకీయ విలేఖరి) రాజమండ్రి, మే 8:—

ఈసభకు నన్ను అధ్యక్షునిగా ఆహ్వానించి గౌరవించినందులకు ఆహ్వానసంఘము వారికి కృతజ్ఞతా పూర్వక వందనములు. ఇదివరలో మీజిల్లా సహకార, ఫలకు తూర్పుగోదావరీ మండలమందు సహకారోద్యమమున కృషిసల్పుచున్నము ॥రా॥రా॥ శ్రీపాలకోడేటి గురుమూర్తి గారిని అధ్యక్షులుగా నాహ్వానించి సన్మానించిరి. ఉపాలు నన్ను ఈఅధ్యక్షపదవి అంగీకరింపుమని కోరుచులో తమకు మాజిల్లా సహకారులపై గల అభిమానమె వ్యక్తమగుచున్నది. ఇందులో మాదేశరము యిప్పుడు తూర్పు గోదావరిజిల్లా గాస్తవ్యులైమెనుగు, వాస్తవమునకు పశ్చిమగోదావరి జిల్లావారమేను, నాది తణుకుతాలూకా పాలగదరుర్తి. గురుమూర్తిగారిది గరగపర్రు. కడలిదాపుర నరసాపురంతాలూకా నడిపూడి.

మొదట మీపాటిమీద వారమేను. గా భూస్వాస్థ్యములు మీజిల్లాలోనే యున్నవి. మీ సౌకర్యాంధ్యములు యిక్కడేను. తూర్పు గోదావరిజిల్లాకు వలస వెళ్ళినాము. అభిమానమిక్కడేను, అందుకనే మీమీటింగుకు వచ్చాను. వాలంతుంటాము. జిల్లాబోర్డుల గడబిడలకు శాసనస్థల సంరంభములకు, సహకారసంస్థల సభలకు, అధ్యక్షత వహించుటకు పిలిచినచో తడవుగా వస్తూవుంటాము మేనుమిమ్ము వదలి తూర్పుగోదావరీ మండలమునకు నేవ చేయుచున్నను మీరు మమ్ములను వదలక సన్మానించి గౌరవించుటలో మీప్రేమ వ్యక్తమగుచున్నది. మనము రాజకీయముగ రెండుజిల్లాలకు చెందినవారమయ్యును తూర్పుపశ్చిమగోదావరీ మండలములు ఒకప్పుడు గోదావరీ మండలమునకు చెందినవేను. రెండుమండలములును గోదావరీ జలముచేత పునీతము లగుచున్నవి. కొంతకాలము కృష్ణామండలముతో మీబ్రదేశము కలుపబడినదు. తిరిగి మండలవ్యవస్థిత్వమును మీరు సంపాదించి, ఆర్థిక సాంఘిక రాజకీయ కార్యరంగములందు ఉత్సాహముతో కృషిసల్పి మండలప్రతిష్ఠను నిలబెట్టి ఉన్నతి జాతియాదర్శకములను కాపాడించుచున్నందులకు మీకు ధన్యవాదము లొనర్చుచున్నాను.

రాజకీయముగ మీరు మండల స్వాతంత్ర్యమును బడసినను, సహకారోద్యమమున మాత్రము జిల్లాయందు ఏకత్వము లభింపమికి వగచుచున్నాను. మీజిల్లాకు చెందిన భీమవరంతాలూకాలోని సహకారసంఘము లింకను కృష్ణాజిల్లా బ్యాంకునకు చేరియుండుట అనుచితము. ఒకజిల్లాకు చెందిన సంఘములు మరియొక జిల్లాబ్యాంకునకు చేరి యుండుట పరిపాలనాసౌష్ఠవమునకు ఆటంకముగా నుండెడు. భీమవరం తాలూకా సంఘములు కృష్ణామండలం బ్యాంకునుండి విడిపోయినచో ఆబ్యాంకునకు వ్యాపారనష్టము వాటిల్లునని జయపడ నక్కరలేదు. ఆమండలములోనే యింకొకభాగమున బెజవాడబ్యాంకు ప్రత్యేకముగా పని చేయుచున్నది. మండలములోని రెండు బ్యాంకులను కలిపనచో పరిపాలనాసౌష్ఠవ మేరియేదు దృక్పథములు మారి ఏకలక్ష్యముతో కృషి సల్పుటకు తోడ్పడును. భీమవరంతాలూకాలోని సంఘములను వదలినట్టము కూడ గలదు. రెండు మండలములలోని సహకార సంఘముల పురోభివృద్ధికి మార్గ మేర్పడును. మండల సహకారులు ఈ సమస్యా పరిష్కారమునకు అందోళనము సలిపి సంఘముల ఐక్యతకు కృషి సల్పనేరుచుచున్నాను. రాష్ట్రీయసహకార రిజిస్ట్రారును, రాష్ట్రీయబ్యాంకు అధ్యక్షులును ఈసమస్యా పరిష్కారమునకు తోడ్పడవలసిన అగత్యము గలదు. వేరు వేరు బ్యాంకులలో క్షేమనిధి సంపకము విషయమై క్లిష్ట సమస్యలేర్పడి సుముఖముగా సమస్యా పరిష్కారమునకు నిరోధము కల్పుడవచ్చును. రిజిస్ట్రారువారు, రాష్ట్రీయబ్యాంకు అధ్యక్షులు, వీరువుభయులు పేర్కొనిన మరి కొయిక్కస్థానిక సహకారప్రముఖులు కలసి మధ్యవర్తులుగా నేర్పడి యీవ్యవహారము సత్వరముగ పరిష్కరింప నామనవి.

ఉద్యమపరిణామము.

ఉద్యమము ప్రారంభమై మనరాజధానిలో ౩౩ సం॥ రములు గడచినవి. ఆరంభదశలో ఉత్సాహోద్యోగులు ఉద్యమాభివృద్ధియే లక్ష్యముగా పెట్టుకొని ప్రజాసామాన్యమునకు ఉద్యమప్రాశస్త్యము చెల్లడించి పలువుర వుద్యమాభిమానులు పురికొల్పిరి. ఆరంభదశలో రాష్ట్రీయరిజిస్ట్రార్లు హైందవులుఅనుభవజ్ఞులును కష్టనిష్ఠురము తెలిసినవారు ఉద్యమ నిర్వాహకుల మంచిచెడుగు తెరిగినవారు. వీరితో తరచు సంప్రతింపుచు గరుద్యమ పురోభివృద్ధికై తగుపోత్సాహము చేసినవారు. ఇందుగూలమున యువ్యవసాయమునకు ఉద్యమము ప్రతిష్టయును గౌరవమును కలిగినవి. శ్రీ పి. రాజగోపాలాచార్యులు గారు, ఆర్. వి. మహేంద్రరావు గారు, స్వామికన్న పిళ్లగారు వ్యవసాయాభివృద్ధిలో పనిచేసినహైందవ రిజిస్ట్రారు. వీరు ప్రభుత్వమువారి చేతీక్రింద నేనుగా పనిచేసిరి. వీరితో ఉద్యమముయొక్క మొదటిదశ అంతమైంది. మంటేగ్యూ-ఛాంస్ఫర్డు సంస్కరణములతో రెండవదశకు ఆరంభమయినది. వీరి సోదరులు మంత్రులైరి. వీరిహయాములో రిజిస్ట్రారు తెల్లదొరలు. ఐ. సి. యస్. ఆఫీసర్లు ఒకరిపద్ధతు లొకరికి నచ్చేవి కావు. ఎవరిహయాములో వారి అధికారమే నిరంకుశము. ఒకరు ప్రతిష్ఠించి పండ్ల మరియొకరు వచ్చి పూడిపెట్టేవారు. హుకుం జారీ అయ్యేసరికి "చిత్తం మహాప్రభూ" అని అనులుజరుపుటకు తాబేదారులసిద్ధం. నిమిషాని కొకసంఘముక్రింద సృష్టించడం ప్రారంభించారు. తండోపతండములు. హెమింగవే దొరగారు జిల్లాకు నాల్గుబ్యాంకులు రిజిస్టరు చేస్తే గ్రే దొరగారు వచ్చి జిల్లాకు ఒకటేబ్యాంకు అన్నారు. హుడ్డుదొరగారు యూనియనులపై యూనియనుల సృష్టించి ఫెడరేషనులు కల్పిస్తే, స్టాంతీ దొరగారు ఫెడరేషనులకు వ్యక్తి చెప్పినారు. ఆస్టిన్ దొరగారు యూనియనులను రూపు మాపుచున్నారు ఇట్లామంత్రులహయాములో వుద్యమమును నడిపించినారు. వీరికాలములోనే వుద్యమమునకు ఆటుపోటూ వచ్చింది. సంఘములు తండోపతండములుగా సృష్టించి పదేండ్లు కనకవర్షం కురిపించారు. ధరవరలు పెరిగిపోయినాయి. భూములక్రయములు హెచ్చిపోయినాయి. చేతినిండా పుష్కలంగా డబ్బు అప్పుదరఖాస్తులు పెట్టడమే తడవుగా అచ్చపడేది. పెండ్లిండ్లకు, పేరంటములకు, పస్పుపర్వములకు డబ్బు కోరుగా మోగిపోయింది. ఎకరంసేలకు రు. 1000/-లు సంఘంలో బాహాటంగా అప్పుపుట్టేవి. చేతిలో డబ్బు లేకపోయినా, చేలోచేరు అమ్మకానికి వచ్చేసరికి పాటూ పాటికి ఎంతిస్తామ్మయినా ఖర్చుపెట్టి భూములకొనేవారు.

సంఘములు, బ్యాంకులు, టంకశాలలుగా మారుపోయేవి. వ్యక్తిఋణాధికారము రు. 3000/-లైంది. సంఘఋణాధికారము వేలకువేలు దాటిపోయింది. బ్యాంకులవ్యాపార ధనము లక్షలు దాటిపోయినది. చూరానియనులపై యూనియనులు సృష్టింపబడ్డాయి. డబ్బువేడిమికొదవ! సూపరువైజర్లు పెరిగారు. డిపార్టుమెంటు ఆఫీసర్లు హెచ్చైనారు. అడ్మినిస్ట్రేటివ్ ఇనస్పెక్టర్లు, సీనియరు ఇనస్పెక్టర్లు, నాన్ క్రెడిట్ ఇనస్పెక్టర్లు, డిప్యూటీరిజిస్ట్రారులు, జాయింటురిజిస్ట్రారులసంఖ్య పెరిగిపోయినది. ఆస్తి లేకుండగా తనఖాఅప్పులు, అయివేజు లేకుండా హామీ అప్పులు, కోలాహలంగా దేశమంతట ధనప్రవాహము ఒక్కసారి ప్రవహించి ముంచెత్తివేసింది. ధనము ఏపుచూపేపుడు లోటుపాట్లు చూచుటకు గాని, తగినపరిశీలన చేయుటకుగాని, నిదానముగ యోచించుటకుగాని ఎవరికిని తీరిక లేదు. ఉద్యమము మితిస్తాయిని దండేడింపుబాజా నడిపించారు. పంజాబు సేలుస్పీడుగతిని వ్యవహారాలు నడిచాయి. ఒక్కసారి క్రేకు పడినది.

ఆర్థికమాంద్యము ప్రపంచాన్ని ముట్టడించినది. ధరవరలు పడిపోయినాయి. భూములక్రయములు వీగిపోయినాయి. అమ్మినా కొనేవారు లేరు. ఋణగ్రస్తాలు మిగిలిపోయినాయి. బీభత్సస్వరూపం దృగ్గోచరమైనది. ఆలగోల బాలగోలలోను, ఉద్యమములో సహకారముపోయి కారము మిగిలినది. కారము యెక్కువయినకొలది హాహాకారముబయలు దేరినది. ఋణములు స్తంభించిపోయినాయి డిక్రీలు, జప్తులు, వేలాలు తాండవించాయి. చావుబాకీనిధులు ఏర్పడ్డాయి. ఎంతఏపుగా సంఘములు సృష్టింపబడ్డాయో, అంతత్వరితంగా లయింపబడుచున్నవి. బ్రహ్మస్వరూపము, విష్ణుస్వరూపము తాల్చిన ఉద్యమము, రుద్రరూపమున తాండవమాడుచున్నది. సంఘములకు అపకర్మలు ప్రారంభించారు. మిత్రులు, సచివులు, హితుడుగా పరిణమింపబడిన రిజిస్ట్రారు నేను నిరంకుశాధికారిగా, తగవులతీర్పరిగామారణకర్తగా మారినాడు హిట్లర్, ముస్సోలినీ లకువలె నిరంకుశాధికారము శాసనరీత్యా వీరికి కలుగజేయబడినది. ప్రజాస్వామికసంస్థల నిరంకుశపాలైనవి. ఇందులకు కొంతవరకు మనమే కారణభూతులము. పల్లెటూళ్లలో సంఘములు ప్రజాసేవకుల హస్తగతము గాక, గ్రామలౌటుల కుక్షింభరుల హస్తగతములైనవి. పార్టీలకు కక్షలకు తావొసంగబడినది. ఇందుద్యోగులు కూడ పార్టీలతో సైక్యమై యుద్యమనాశనమునకు దారిచూపుచున్నారు. అధికారము చేలాయించుటయే రివాజైనది. గౌరవప్రపత్తులు పోయినవి. 43 వ సెక్షను వజ్రాయుధ మైనది. చీటికి మాటికి, ఝుళిపిస్తూయుంటారు. ఇదివరలో సంఘములమీదికే ప్రయోగించేవారు. ఇప్పుడు బ్యాంకులుకూడా ఆహుతి అయినవి. గౌరవోద్యోగులు పైయధికారము చేలాయించి గూఢచారులవలె బ్యాంకులపై ఏదియో సాకులుబెట్టి పురోద్యోగనియంతలను సహకారకేంద్రసంస్థల సెత్తిని బెట్టుదున్నారు. ప్రారంభదశలో అధికారేతరుల ప్రాపకము ప్రోత్సహింపబడెడిది. ఇప్పుడు తృణీకరింపబడుచున్నది.

ఉద్యమము సక్రమాభివృద్ధిని చెందకపోటానులో పెంచబడు చెట్టువలె, సంజరములో పెట్టబడిన చిలుకవలె హోషింపబడుచున్నది. ఉద్యమమునకు చెమ్మునిచ్చిన రాజ్యాంగ సంస్కరణముల హయాములో పట్టిన గతి యిది. నూతన రాజ్యాంగ సంస్కరణములు అమలులో పెట్టబడుచున్న సమయములో ఉద్యమ మెట్లు పరిణమించునో గమనింపవలసి యున్నది. రాష్ట్రీయ స్వాంత్ర్యములో పెట్టబడు సమయమున ఉద్యమమునకు మంచిదినములు రానైయున్నవని మహదాశతో ప్రజ లువ్విళ్లూరుచున్నారు. కాని సంస్కరణములు నామమాత్రమున నమలులోనికి వచ్చినను ప్రతిష్ఠంబన మేర్పడినది. ప్రభుత్వము నమ్మినమంత్రుల హస్తగతమైనది. ప్రజావిశ్వాసమునకు పాత్రులుగాని మంత్రివర్గము, గవర్నరుగారికి హుకుముపై నాధారపడిన మంత్రివర్గము ప్రజానుసంధకముగా ప్రభుత్వ మెట్లు నిర్వహింప గలుగుదురు? ఉత్సవప్రగ్రహములవలె గాక ప్రజాప్రతినిధుల నిజ స్వరూపములు అధికారములోనికి వచ్చినపుడు ఉద్యమమునకు సంధోదయము కాగలదు. పసంతాగమసమయమున పనికిరాని ఆకులు పూకిపోయి మోదులుమాత్రమే చిగిర్చి నవకిసలయములు తొడిగి పుష్పఫల శోభితమై సహకారము విరాజిల్లును. ఉద్యమమునకు నేడాపురాలు కాలము దాపరించినది - పనికిరాని సంఘములు పూడిపోనిండు. చిలవలు, పలవలు ఎండిపోయినవి నవికివేయుట మంచిది జీవ కళనము నశించినేరు కూకటివేరునకు చీడ పటలేరు వంతిపనాగమము రానైయున్నది. ప్రజాశక్తి విజృంభించిన, ఉద్యమము తిరిగి నవశక్తితో విరాజిల్లి బహుజనుల కాశ్రమము మొసంగకలదు.

మన కర్తవ్యము

ప్రస్తుతము నిర్వహింపబడుచున్న సహకారసంఘములు నూర్పుజెంది నూతనప్రతిష్ఠాపనలు నెలయవలయును. పరిమితిలేని పూచీపద్ధతివలన అమాయకు లగు గ్రామప్రజలు మోసపోయిరి. దుర్వినియోగమునకు తావొసంగిన కవచవర్తనుల పన్నాగములవలన నిరాకరాస్యులు వంచింపబడిరి. అనేక సంఘములలో ఒకరిద్దరు కుటిలవర్తనుల మోసములవలన నష్టమపహరింపబడుటచే చాలమంది నష్టములపాలు గావలసివచ్చినది. జనసామాన్యములో విజ్ఞాప్రమోదము బాగుగా నుండిన నిట్టి మోసగింపులు తావుండెడిదిగాదు. ఇక ముందైనను ఇట్టి కూకాశము లేకుండా జేయుటకు పరిమితి లేని పూచీ పద్ధతి మారి, పరిమితి గల పూచీసంఘములు ఏర్పడవలెను. గ్రామమునకు నొక సంఘము పనిచేయుట గుప్తరము. నాలుగైదు గ్రామములు కలిపి పరిమితిగల పూచీగల పల్లెటూరిబ్యాంకు నెలకొల్పబడవలయును. పరిమితనఖాబ్యాంకులు దీర్ఘవాయిదా అప్పులు యిచ్చుటకు ఇప్పటికిని పరిమితిగల పూచీతో వ్యవహరింపబడుచున్నవో అట్లే స్వల్ప వాయిదాలపైని అప్పు లిచ్చుటకు పెద్ద సంఘములు పని చేయవలయును. పంచాయితీలు వివిధ గ్రామములకు దెందెవా రనుటచే మొగమాటము లేకుండ పని జరుగుటకు వీలగును. కార్యనిర్వహణమునకు గూడ గ్రామములనుండి సమర్థులగు వారి నెన్నుకొనుట కవకాశము కలుగును. అర్హతగల సిబ్బందిని నియమించుటకు గూడ ఈసంస్థలకు వసత్తోమత కలుగును. పరిమితబ్యాంకులు పరిమితగల పూచీతో ఫిర్కాకు ఒకటి రెండు పనిచేయుచు వచ్చిన సెంట్రల్ బ్యాంకులు వీటిని తగు పరిశీలనతో నడిపించుటకు అవకాశ మేర్పడును. సిబ్బందిపై వీరి కధికారము కలిగియుండవలెను.

ఊరూర సంఘములను పెట్టి నడిపించుటకు తగిన వ్యవహర్తృలు లేరు, సూపరువైజర్లు వచ్చి పుస్తకముల బూజాదులుపువరకు పనిచేయని సంఘములు పేరుకువేలు సృష్టింపబడుటచే తాలూకాలో పదిసంఘములు క్రమపద్ధతులపై వ్యాపారము నిర్వహించిన రైతులకు మంచి పదుపాయము కాగలదు. అవసరక్రయము తగ్గగలదు. హెచ్చువ్యాపారముచే వడ్డీరేటును తగ్గింపవచ్చును. వ్యవసాయపెట్టుబడికి సర్కారుపన్నులకు మరి ఇతర చిల్లరవ్యాపారములకు సహకార సంఘములలో ఈయబడు అప్పులు సంవత్సరము దాటి యుండగూడదని రిజర్వుబ్యాంకు అధికారులు మరి ఇతరబ్యాంకు అనుభవజ్ఞులు ఘంటాపథముగ నాక్షేపించుచున్నారు. ఇట్టి పద్ధతులలో ప్రస్తుతము గ్రామములలో నేకకుటేవులు పనిచేయుచున్న సహకారసంఘములు పనికిరానట్లు కనిపిస్తూ ఉన్నవి. వీటికి త్రిశంకుస్వర్గమువలె నిలబెట్టజూచుటకంటె ఇంకను సంఘములు నష్టములపాలు గాకుండ జూచి జిల్లాలలో పత్త్వరముగ సంఘములను మిళితముజేసి కార్యవిధానము నడిపించుట శ్రేయస్కరము ఇట్లు జేసినచో ఇనివరలో హామీపట్టిన చిన్నసంఘముల క్షేమనిధులు ఈ సమ్మిళిత రూరల్ బ్యాంకులకు ధనస్తోమతు నొసంగి గట్టిపునాదులపై పనిజేయుటకు వీలగును. ఈ రూరల్ బ్యాంకులలో కరెంటు అకౌంట్లు సెవింగ్సు అకౌంట్లు పెట్టి కృషి సలిపినచో తక్కువవడ్డీకి ధనము లభ్యము కాగలదు. చిన్నచిన్న డిపోజిటర్లు డబ్బు దాచుకొనగలుగుదురు. వేరు పట్టణములలో అగ్రబ్యాంకులు స్వంతశిపాజిట్లపై ఎట్లు నిర్వహింపబడుచున్నవో అటులనే ఈరూరల్ బ్యాంకులు గూడ స్వంత డిపాజిట్లపై ఆధారపడి స్వతంత్రముగ నిర్వహింపుకొనుట కవకాశ మేర్పడును ఇది ఉద్యమాదర్శకమని నీ ఈ మధ్యనే డార్లింగుదొరగారు లక్నోలో ప్రసంగించిరి. ఇట్లు చేసినచో తక్కువవడ్డీలకు గ్రామసంఘములకు డబ్బు చేహూరును.

రైతాంగమునకు నూటికి నాలుగు రూపాయలవడ్డీకి వ్యవసాయ పెట్టుబడులకు సర్కారు పన్నులకు ధన మొసంగవచ్చును. పంట హామీలపై కర్జీయివచ్చును. పంట తరబు అయినవెంటనే డబ్బు వసూలు కాగలదు. సంఘబాకీ తీరనిదే అయివేజు విడుదలఉండదు. అయివేజు హామీ యిచ్చి లోన్ అండ్ సేలు సంఘములో బుణముదీసి సంఘపుఅప్పు తీర్చివేయవచ్చును. అయివేజునకు తగినధరవరలు వచ్చి సస్యము రైతులు తమపరకలను విడుదల చేసుకొనవచ్చును. ఇందుమూలమున రైతుకు పంటలపండించుటకు రూరల్ బ్యాంకులు పనులుఅమ్ముటకు లోన్ అండ్ సేలు సంఘములనుతోడ్పడగలవు. రెండవదియందును నాలుగు రూపాయలవడ్డీకే డబ్బు సరఫరా చేయవచ్చును. ఒడిదొంటికి పోటీలేకుండ పోవును. రైతునకు వడ్డీభారము తగ్గును. పంటహామీ అప్పులు అయివేజుహామీ అప్పులు, రైతుస్థిరాస్తులతో సంబంధములేకుండ పండించెడు అయివేజుపైనే ఆధారపడి యుండుటచే కేవలము భూస్వాముల కేగాక కౌలుదార్లకు వ్యవసాయమే జీవనాధారము గలిగిన వారందరికును సరఫరా సులభమగ కలుగజేయవచ్చును. పర్కారుపన్ను పోను రైతుపండించెడు పంటపై యిచ్చెడు సంఘపు అప్పులన్నియును సహకార చట్టము 21 వ శక్షను ప్రకారము సంఘమునకే ప్రథమహక్కు కలిగియున్నది. కాన ఈయప్పులు ఈఏడాది లేక 18 మాసములలోపుగనే సక్రమముగానే వసూలుకాగలవు. వాయిదామీరిన అప్పులు, ఇప్పటివలె విశేషము లుండవు. బంగారము హామీపై గూడ ఈ రూరల్ బ్యాంకులు అప్పులిచ్చుటకు మంచి సావకాశము లేర్పడుచున్నవి. సిబ్బందివద్ద హామీ దీసుకొని బంగారభూహామీ అప్పులు విరివిగా వ్యాప్తిజేసినచో పురుషులతోపాటు స్త్రీలుకూడ అప్పులతిర్మానమునకై ఎక్కువబాధ్యత వహింతురు. ఇందుమూలమున అనేక గ్రామసంఘములు నష్టములతో పనిజేయుచున్నవి. ఇదివరలో సభ్యులవద్ద వసూలుకాబడిన అసలుపాయములు కూడ బ్యాంకులలో వడ్డీక్రింద జమకట్టుకొనుటచే సంఘములలో సభ్యులవలన రావలసిన మొత్తములకంటె, సంఘములు బ్యాంకుల కీయవలసిన అప్పులే యెక్కువ కనిపించుచున్నవి. నష్టజాబితా సంఘము లేలేటను పెరిగిపోవుచున్నవి. నష్టముతో పనిచేయుసంఘములలో గౌరవవేతన విరాళుబడదు ఇందుచే పనిజేయుటకు గ్రామములలో మనుష్యులు దొరకుట లేదు పదివేలరూపాయలతో పనిజేయు సంఘములకు గూడ ప్రస్తుతపద్ధతులప్రకారము ఆపలీఫాయిదాలు పూర్తిగ వసూలైనచో గు. 100/-లు లాభము వచ్చును. ఇందులో ప్రయాణపు ఖర్చులు పోవలయును. సంఘపు బాండు రిజిస్ట్రేషనుఖర్చులు పోవలయును. ఇంటద్దె పాదరు ఖర్చులవైరాలు పోవలయును. యూనియను, సెంట్రలుబ్యాంకు కాన్ఫరెన్సు, పతినిధుల ఖర్చులు తప్పవలయును. ఇక క్షేమనిధి యెక్కడ? దీనికెంకు ఎక్కడ? పనిజేసినకార్యదర్శికి గౌరవవేతన మెక్కడ? ఏకొలదిపాటి లాభమునకు గ్రామములలో ఇదివరకు సంఘములలో పనిజేయుటకు గౌరవకార్యదర్శులు గౌరవకెడివారు. నష్టజాతకపు సంఘములలో పనిజేయుటకు స్వాధ్యక్షులు లభదగు చున్నారు. ఇంగుగూలమున చిన్న గ్రామసంఘములు పనిచేయుటలేక పోవుటకు ఆరవకారణము. పరిమితిలేని పూచీయో ల్యాండు మార్టిగేజిబ్యాంకులవలె, బిల్డింగు సంఘములవలె, లోన్ అండ్ సేల్ సంఘములవలె పరిమితిగల పూచీసంఘములు ప్రతిఫిర్కాలోను నిర్వహింపబడవలయును. ఇప్పుడున్న చిన్నసంఘము లన్నిటిని వీలుపడట్లుగా కల్పివేసి, పరిమితి పూచీగల రూరల్ బ్యాంకులుగ మార్చవలయును. ఇట్లు చేసినచో ఉద్యమమునపట్టిన చీడ వదలిపోగలదు. పనికిరాని సంఘములు పోయి అర్హమగు సంఘములు నిలువబడగలవు.

రాష్ట్రము మొత్తమునూద 13330 సంఘములు పనిజేయుచున్నవి. ఇందులో పదివేల సంఘముల వరకు పల్లెటూరి వ్యవసాయపరపతిసంఘము లేవు. ఈ పదివేలసంఘములలోను పట్టణపు పదవందలు సంఘములైన గవర్నమెంటు గెజెట్ల ప్రకారము నిర్దిష్టముగా పనిచేయునవి లేవు. 'ఎ' క్లాసుసంఘములక్రింద 283 మాత్రమే యున్నవి. 2000 సంఘముల వరకు బొత్తిగ పనిచేయకుండ ఇచ్చిపుచ్చుకునే వ్యాపారము స్తంభించి యెత్తివేయుటకు సిద్ధముగ నున్నవి. 8000 సంఘములు పైచిలుకు 'సి' క్లాసుసంఘములలో చేరియున్నవి. 'బి' క్లాసుసంఘములు 1500. ఎ బి క్లాసులు కలిపి 2000 సంఘములైనా లేవు. మొత్తము సంఘములవరకు మూడే చెరిసగము సంఘములు పనికిరానట్లు కనిపిస్తూ ఉన్నవి. వీటిని త్రిశంకుస్వర్గమువలె నిలబెట్టజూచుటకంటె ఇంకను సంఘములు నష్టములపాలు గాకుండ జూచి జిల్లాలలో పత్త్వరముగ సంఘములను మిళితముజేసి కార్యవిధానము నడిపించుట శ్రేయస్కరము ఇట్లు జేసినచో ఇనివరలో హామీపట్టిన చిన్నసంఘముల క్షేమనిధులు ఈ సమ్మిళిత రూరల్ బ్యాంకులకు ధనస్తోమతు నొసంగి గట్టిపునాదులపై పనిజేయుటకు వీలగును. ఈ రూరల్ బ్యాంకులలో కరెంటు అకౌంట్లు సెవింగ్సు అకౌంట్లు పెట్టి కృషి సలిపినచో తక్కువవడ్డీకి ధనము లభ్యము కాగలదు. చిన్నచిన్న డిపోజిటర్లు డబ్బు దాచుకొనగలుగుదురు. వేరు పట్టణములలో అగ్రబ్యాంకులు స్వంతశిపాజిట్లపై ఎట్లు నిర్వహింపబడుచున్నవో అటులనే ఈరూరల్ బ్యాంకులు గూడ స్వంత డిపాజిట్లపై ఆధారపడి స్వతంత్రముగ నిర్వహింపుకొనుట కవకాశ మేర్పడును ఇది ఉద్యమాదర్శకమని నీ ఈ మధ్యనే డార్లింగుదొరగారు లక్నోలో ప్రసంగించిరి. ఇట్లు చేసినచో తక్కువవడ్డీలకు గ్రామసంఘములకు డబ్బు చేహూరును.

రైతాంగమునకు నూటికి నాలుగు రూపాయలవడ్డీకి వ్యవసాయ పెట్టుబడులకు సర్కారు పన్నులకు ధన మొసంగవచ్చును. పంట హామీలపై కర్జీయివచ్చును. పంట తరబు అయినవెంటనే డబ్బు వసూలు కాగలదు. సంఘబాకీ తీరనిదే అయివేజు విడుదలఉండదు. అయివేజు హామీ యిచ్చి లోన్ అండ్ సేలు సంఘములో బుణముదీసి సంఘపుఅప్పు తీర్చివేయవచ్చును. అయివేజునకు తగినధరవరలు వచ్చి సస్యము రైతులు తమపరకలను విడుదల చేసుకొనవచ్చును. ఇందుమూలమున రైతుకు పంటలపండించుటకు రూరల్ బ్యాంకులు పనులుఅమ్ముటకు లోన్ అండ్ సేలు సంఘములతోడ్పడగలవు. రెండిటియందును నాలుగు రూపాయలవడ్డీకే డబ్బు సరఫరా చేయవచ్చును. ఒడిదొంటికి పోటీలేకుండ పోవును. రైతునకు వడ్డీభారము తగ్గును. పంటహామీ అప్పులు అయివేజుహామీ అప్పులు, రైతుస్థిరాస్తులతో సంబంధములేకుండ పండించెడు అయివేజుపైనే ఆధారపడి యుండుటచే కేవలము భూస్వాముల కేగాక కౌలుదార్లకు వ్యవసాయమే జీవనాధారము గలిగిన వారందరికును సరఫరా సులభమగ కలుగజేయవచ్చును. పర్కారుపన్ను పోను రైతుపండించెడు పంటపై యిచ్చెడు సంఘపు అప్పులన్నియును సహకార చట్టము 21 వ శక్షను ప్రకారము సంఘమునకే ప్రథమహక్కు కలిగియున్నది. కాన ఈయప్పులు ఈఏడాది లేక 18 మాసములలోపుగనే సక్రమముగానే వసూలుకాగలవు. వాయిదామీరిన అప్పులు, ఇప్పటివలె విశేషము లుండవు. బంగారము హామీపై గూడ ఈ రూరల్ బ్యాంకులు అప్పులిచ్చుటకు మంచి సావకాశము లేర్పడగలవు. సిబ్బందివద్ద హామీ దీసుకొని బంగారభూహామీ అప్పులు విరివిగా వ్యాప్తిజేసినచో పురుషులతోపాటు స్త్రీలుకూడ అప్పులతిర్మానమునకై ఎక్కువబాధ్యత వహింతురు. ఇందుమూలమున అనేక గ్రామసంఘములు నష్టములతో పనిజేయుచున్నవి. ఇదివరలో సభ్యులవద్ద వసూలుకాబడిన అసలుపాయములు కూడ బ్యాంకులలో వడ్డీక్రింద జమకట్టుకొనుటచే సంఘములలో సభ్యులవలన రావలసిన మొత్తములకంటె, సంఘములు బ్యాంకుల కీయవలసిన అప్పులే యెక్కువ కనిపించుచున్నవి. నష్టజాబితా సంఘము లేలేటను పెరిగిపోవుచున్నవి. నష్టముతో పనిచేయుసంఘములలో గౌరవవేతన విరాళుబడదు ఇందుచే పనిజేయుటకు గ్రామములలో మనుష్యులు దొరకుట లేదు పదివేలరూపాయలతో పనిజేయు సంఘములకు గూడ ప్రస్తుతపద్ధతులప్రకారము ఆపలీఫాయిదాలు పూర్తిగ వసూలైనచో గు. 100/-లు లాభము వచ్చును. ఇందులో ప్రయాణపు ఖర్చులు పోవలయును. సంఘపు బాండు రిజిస్ట్రేషనుఖర్చులు పోవలయును. ఇంటద్దె పాదరు ఖర్చులవైరాలు పోవలయును. యూనియను, సెంట్రలుబ్యాంకు కాన్ఫరెన్సు, పతినిధుల ఖర్చులు తప్పవలయును. ఇక క్షేమనిధి యెక్కడ? దీనికెంకు ఎక్కడ? పనిజేసినకార్యదర్శికి గౌరవవేతన మెక్కడ? ఏకొలదిపాటి లాభమునకు గ్రామములలో ఇదివరకు సంఘములలో పనిజేయుటకు గౌరవకార్యదర్శులు గౌరకెడివారు. నష్టజాతకపు సంఘములలో పనిజేయుటకు స్వాధ్యక్షులు లభదగు చున్నారు. ఇంగుగూలమున చిన్న గ్రామసంఘములు పనిచేయుటలేక పోవుటకు ఆరవకారణము. పరిమితిలేని పూచీయో ల్యాండు మార్టిగేజిబ్యాంకులవలె, బిల్డింగు సంఘములవలె, లోన్ అండ్ సేల్ సంఘములవలె పరిమితిగల పూచీసంఘములు ప్రతిఫిర్కాలోను నిర్వహింపబడవలయును. ఇప్పుడున్న చిన్నసంఘము లన్నిటిని వీలుపడట్లుగా కల్పివేసి, పరిమితి పూచీగల రూరల్ బ్యాంకులుగ మార్చవలయును. ఇట్లు చేసినచో ఉద్యమమునపట్టిన చీడ వదలిపోగలదు. పనికిరాని సంఘములు పోయి అర్హమగు సంఘములు నిలువబడగలవు.

రాష్ట్రము మొత్తమునూద 13330 సంఘములు పనిజేయుచున్నవి. ఇందులో పదివేల సంఘముల వరకు పల్లెటూరి వ్యవసాయపరపతిసంఘము లేవు. ఈ పదివేలసంఘములలోను పట్టణపు పదవందలు సంఘములైన గవర్నమెంటు గెజెట్ల ప్రకారము నిర్దిష్టముగా పనిచేయునవి లేవు. 'ఎ' క్లాసుసంఘములక్రింద 283 మాత్రమే యున్నవి. 2000 సంఘముల వరకు బొత్తిగ పనిచేయకుండ ఇచ్చిపుచ్చుకునే వ్యాపారము స్తంభించి యెత్తివేయుటకు సిద్ధముగ నున్నవి. 8000 సంఘములు పైచిలుకు 'సి' క్లాసుసంఘములలో చేరియున్నవి. 'బి' క్లాసుసంఘములు 1500. ఎ బి క్లాసులు కలిపి 2000 సంఘములైనా లేవు. మొత్తము సంఘములవరకు మూడే చెరిసగము సంఘములు పనికిరానట్లు కనిపిస్తూ ఉన్నవి. వీటిని త్రిశంకుస్వర్గమువలె నిలబెట్టజూచుటకంటె ఇంకను సంఘములు నష్టములపాలు గాకుండ జూచి జిల్లాలలో పత్త్వరముగ సంఘములను మిళితముజేసి కార్యవిధానము నడిపించుట శ్రేయస్కరము ఇట్లు జేసినచో ఇనివరలో హామీపట్టిన చిన్నసంఘముల క్షేమనిధులు ఈ సమ్మిళిత రూరల్ బ్యాంకులకు ధనస్తోమతు నొసంగి గట్టిపునాదులపై పనిజేయుటకు వీలగును. ఈ రూరల్ బ్యాంకులలో కరెంటు అకౌంట్లు సెవింగ్సు అకౌంట్లు పెట్టి కృషి సలిపినచో తక్కువవడ్డీకి ధనము లభ్యము కాగలదు. చిన్నచిన్న డిపోజిటర్లు డబ్బు దాచుకొనగలుగుదురు. వేరు పట్టణములలో అగ్రబ్యాంకులు స్వంతశిపాజిట్లపై ఎట్లు నిర్వహింపబడుచున్నవో అటులనే ఈరూరల్ బ్యాంకులు గూడ స్వంత డిపాజిట్లపై ఆధారపడి స్వతంత్రముగ నిర్వహింపుకొనుట కవకాశ మేర్పడును ఇది ఉద్యమాదర్శకమని నీ ఈ మధ్యనే డార్లింగుదొరగారు లక్నోలో ప్రసంగించిరి. ఇట్లు చేసినచో తక్కువవడ్డీలకు గ్రామసంఘములకు డబ్బు చేహూరును.

రైతాంగమునకు నూటికి నాలుగు రూపాయలవడ్డీకి వ్యవసాయ పెట్టుబడులకు సర్కారు పన్నులకు ధన మొసంగవచ్చును. పంట హామీలపై కర్జీయివచ్చును. పంట తరబు అయినవెంటనే డబ్బు వసూలు కాగలదు. సంఘబాకీ తీరనిదే అయివేజు విడుదలఉండదు. అయివేజు హామీ యిచ్చి లోన్ అండ

మున నిర్వహింపబడుచున్నది. ప్రభుత్వమే ప్రజాయత్తమైనది లాభముకొరకు పనిచేయుటలేదు. పోటీపద్ధతులు లేవు. ప్రజలకు కావలసిన పంటతిను కొరకు పండింపబడుచున్నది. ప్రజోపయోగముకొరకు పదార్థము లుత్పత్తి జేయబడుచున్నది. ఇదిరష్యాలో సహకారపద్ధతులపై నిర్వహింపబడుచున్న విధానము ఇట్టిమార్పు రక్షపాలికమున, హింసాపద్ధతిని విప్లవ మార్గమున చేకూరినది.

ఇది మనదేశ సాంప్రదాయమునకు నీతిధర్మతత్త్వమునకు సరిపడదు. డెన్మార్కు దేశమున నాదారులైతాంగము గత శతాబ్దములో క్రమాభివృద్ధిని పొంది సక్రమమార్గమున రాజ్యాంగవిధానమును మార్పుగావించుకొని రైతురాజ్యమును ప్రతిష్ఠింపకొనగలిగిరి. ఇట్టి పరిణామము చెందుటకు ఈదేశములో సహకారోద్యమము అదితీయముగ లోప్పడినది. సహకార సంఘముల ద్వారా పరిపతి వ్యాప్తిగావింప బడినది. వ్యవసాయము వృద్ధిపొందింపబడినది. పశుసంపత్తి మూలమున దేశైశ్వర్యము వృద్ధిచెందినది. సహకారసంఘముల ద్వారా ప్రజాసామాన్యములో విజ్ఞానవ్యాప్తి కలుగచేయబడినది. ప్రజాసమాజాయములో ఆర్థిక, నైతిక, రాజకీయ, విజ్ఞాన ప్రబోధము సహకారసంస్థల ద్వారా కలుగజేయబడినది. రైతాంగమే క్రమముగ రాజ్యాంగవిధానమును అధికారమును జడయగలిగిరి. భూమి హక్కులు వ్యవసాయదారునకు కలుగజేయబడినవి. పెద్దభూస్వాములకు ఈనాందార్లకు నష్టపరిహారము లొడగబడినవి. పన్నుభారము తగ్గించబడినది. సహకారసంఘ నిర్మాణమే ప్రజాయత్తపరిపాలనకు పునాదియై రాజకీయమహాసౌధమునకు బలమైనపీఠమైనది. డెన్మార్కు దేశములో ఈకూర్పు రుధిరపాతము లేకుండ విప్లవరూపముగ గాక కార్మిక కర్షకరాజ్యము క్రమముగతమము మార్పువలన, సహకారసంస్థల బలమువలన చేకూరినది.

బెల్జియం దేశములోగూడ మార్పువలన, సహకారసంస్థల క్రమవికాసమే నేటి బెల్జియజాతీయ వికాసమునకు దోహదమొసగిన దని రసల్ పండితుడు సేమనల్ బీయింగు అనే గ్రంథమున స్పష్టపరచెను. రష్యా, డెన్మార్కు, బెల్జియం దేశములలో సహకారోద్యమము జాతీయవికాసమునకు తోడ్పడినది. కార్మికకర్షకుల అభ్యున్నతికి చేయూత నొసంగినది. ఇందుమూలమునే సామ్యవాద సిద్ధాంతముపై సామ్రాజ్యము నెలకొల్పిన లెనిన్ మహాశయుడును, ఇతనితరువాత వచ్చిన సామ్యవాద నాయకులును రష్యాదేశములో సహకారోద్యమము నణగగొట్టక పెంపొందించిరి.

అయితే జర్మనీదేశములోని ఫాసిస్టుప్రభుత్వమువారు ఇటలీదేశములోని నాజీప్రభుత్వమువారు సహకారోద్యమమును విజృంభింపకుండ అరికట్టిరి. తమ సిద్ధాంతములకు భిన్నమగుటచే ఈయుద్యమము రూపుమాపుటకు ప్రయత్నించుచున్నారు. జర్మనీలో హిట్లరుఅనుచరులు, ఇటలీదేశములో ముసోలినీ అనుచరులు సహకారవ్యాపారులను వివిధసహకారసంస్థలను నిరోధించుచున్నారు. వీరి నిరంకుశధాటికి ఈదేశములలో సహకారోద్యమము రూపుమాసినది. సహకారవిధాంతములకు కేవలలిప్సుసిద్ధాంతములకు సహజవిరోధము. సామ్యవాదమునకును, సహకారవాదమునకును, సన్నిహితసంబంధము కలదు. అందుకనే రాజ్యాంగ విధానమున సామ్యవాద సిద్ధాంతములు ప్రబలిన దేశములలోజాతీయ ఆర్థిక, పాంథిక, నిర్మాణములకు సహకారోద్యమము తోడ్పడుచున్నవి. ప్రజలలో ఆర్థిక, నైతిక రాజకీయవిజ్ఞానములను వ్యాప్తిజేసి సర్వతోముఖాభివృద్ధి కలుగజేయుటయే ఈయుద్యమ లక్ష్యమగును, పరమావధియగును. ప్రపంచశాంతికిని, లోకసౌఖ్యమునకును, తోడ్పడియుద్యమములు రాకుండ నిరోధించుటకు అంతర్జాతీయసహకారులు శాంతిసాధనము వ్యాప్తిజేయుటకు తీవ్రప్రయత్నము సలుపుచున్నారు.

సహకారోద్యమము మనదేశములో కేవలమప్పులిచ్చి పుచ్చుకొనుటకే ఉపయోగపడుచున్నది. ఈయుద్యమోన్నతికార్యములు స్థానములు వ్యాప్తిపొందుటలేదు. శృంఖలాబద్ధమై క్రమవికాసము లేకుండ ఉద్యమము ప్రభుత్వాదరణమున పొషింపబడుట చేత సహజికాసముతేక పిట్టతిల వైచియున్నది. ఫాసిస్టు నాజీప్రభుత్వములవలె ఇంపీరియలిస్టిక్ ప్రభుత్వము ఉద్యమక్రమవికాసపు నిరోధము లేర్పరచున్నది. ఈసహకారనాయకులు శృంఖలాబద్ధములను తొలగించి వైచుటకు సక్రమాందోళన సలుపవలసి యున్నది. సహకారోద్యమాభిమానులు శాసనసభలలో దీరి ఉద్యమము శృంఖలాబద్ధముగాకుండ సంరక్షింపవలసి యున్నది. గత యెన్నికలలో సహకారోద్యమమున కృషిసలుపుచున్న ప్రముఖులక్షేకులు శాసనసభల ఎన్నికలందు విజయసుగాంచుట శుభావహము.

ఇంగ్లాండు దేశములోవలె వీరు శాసనసభలలో సహకారపార్టీగ నేర్పడి ఉద్యమమునకు నిరోధము కలుగకుండ సంరక్షించుటకుతోడ్పడవలయును. బెల్జియం, డెన్మార్కు, రష్యాదేశములలో వలె సహకారోద్యమము మనదేశమున ప్రజల ఆర్థిక, నైతిక, పురోభివృద్ధికి తోడ్పడుటకు మాలిశాసనసభ్యులు ప్రజాహితకరములైన శాసనములు కావించి ప్రజల విశ్వవ్యాప్తి వృద్ధికిని, సాంఘిక ఔన్నత్యమునకును తోడ్పడవలయియున్నది. సంఘబలము చే కూర్పులకును, నిర్మాణ కార్యక్రమము నమలులో బెట్టజాతి మత పక్షపాతభేదములు లేక రాజకీయకక్షలు పాటింపక ప్రజాక్షేమమే లక్షముగ బెట్టుకొని ఉద్యమప్రతిపత్తివృద్ధికి సహకార సోదరులు నిరంతరము సేవ యొనర్పవలసినదిగా వేడుచున్నాను.

ఆంధ్రవార్తలు

పొందూరు

కవిసన్మానము

(ఒకవిలేఖరి)

పొందూరు, మే 3:—

పొందూరు గ్రామవాస్తవ్యులు నిన్నసాయంకాలము శ్రీ కోదండరామస్వామివారి ఆలయమందు సమావేశమై విజయనగర వాస్తవ్యులగు బ్రహ్మశ్రీ శ్రీయుత భోగరాజు నారాయణమూర్తిపంతులుగారిచేతను వారు వ్రాసిన ప్రత్యక్ష రాఘవ మనుచరితమును చదివించిరి. కవిశేఖర బిరుదాంకితులగు శ్రీనారాయణమూర్తి పంతులుగారి మృదుమధుర కవితారచనంగూర్చి పురప్రముఖులు శ్రీ పంతులుగారిని ప్రశంసించి సన్మానించిరి. ఏతత్సందర్భమున శ్రీయుత, అల్లంశెట్టి అప్పయ్య కవిగారు అభినందన పంచరత్నములను జదివిరి.

అనంతపురం

దివంగతులైన బేగూరు భీమరావు

(స్వకీయవిలేఖరి)

అనంతపురం, మే 4:—

బేగూరు భీమారావుగారు నిన్న మధ్యాహ్నమున అనంతపురములోని తిమ్మగ్రామున దివంగతులైరి. వారు తివాసిల్దారుసన్నివేశ పించినీ తీసికొని కొంతకాలముగా ఆద్వైత సంఘోద్ధరణ మొదలగు మతవిషయములం దెక్కుడు శ్రద్ధ వహించి పనిచేయుచుండిరి. ఇటీవలించు 60సం॥ రముల వయస్సుయు యుండినను మత విషయములలో బాలపాటు పడువారు. క్రొత్త ఊరిలో నుండు రామాలయమును కట్టించుటలో చాలా శ్రద్ధ తీసికొని దానికి తగిన యేర్పాటులు చేయించిరి. వారు తహసీలుపనిచేయుచుండిన కాలమున కల్యాణదుర్గములో గొప్పయజ్ఞము జేయించి చేరుపడినవారు బీదవిద్యార్థులకు వారున్నంతకాలము కల్పతరు వైయుండిరి భగవద్గీతలో పోటీ పరీక్షలు ఏర్పాటు చేసి బహుమానము లిచ్చుచుండిరి.

బీదలకు విందు

శ్రీరామోత్సవ సంఘము వారు నిన్నసాయంకాలము సుమారు 300 మంది బీదలకు అన్నదానము చేసిరి. వారు శ్రీరామనవమినాటినుండి నిన్నటి వరకు ప్రతిరోజును రామోత్సవము జరిపిరి.

తెనాలి

చక్రవర్తిగారి పట్టాభిషేకోత్సవ సన్నాహములు

(స్వకీయవిలేఖరి)

తెనాలి, మే 2:—

తెనాలిలో శ్రీ అరవజార్జి చక్రవర్తిగారి పట్టాభిషేకమహోత్సవము జరుపుటకును వలయు సన్నాహములు యేర్పాటు గావించుటకు 29-4-37 వ తేదీన సాయంకాలం 3 గంటలకు డిప్యూటీకలెక్టరుగారి ఆఫీసులోసబు మేజస్ట్రీటుగారైన చిల్లం సాంబయ్యపంతులుగారు ఒక సభను గావించిరి. తత్సభకు చైరుమెనుగారైన త్రిపురనేని రామస్వామిచౌదరిగారు అధ్యక్షత వహించిరి.

మేదినోత్సవము

తెనాలిపట్టణ కాంగ్రెస్ సోషలిష్టుపార్టివారి ఆధ్వర్యమున 1-5-37 వ తేది సాయంకాలం 6 గంటలకు మేదినోత్సవము జరుపబడెను. ఉత్సవము గాంధీచౌకునుండి యెర్రజెండాలు ధరించి ప్రింటింగువర్కు యూనియన్ వారందరును తదితరకూలీలును కార్మికనాయకులు ముక్కేవిశ్వనాథవాచార్యులు, పి.నరసింహమూర్తిగారు కూలీలపాటలుబాడుచు ముఖ్యవీధులందు బయలుదేరి గాడిబావివద్ద ఆగిపోయెను. అచ్చట బహిరంగ సభను గావించిరి. మాదాసు కోటయ్యగారు సభకధ్యక్షత వహించిరి. పి. నరసింహమూర్తి, పి. కృష్ణమూర్తి, నల్లగొండ వెంకట్రామయ్య, ముక్కేవిశ్వనాథవాచార్యులుగార్లు మేదినోత్సవము యొక్క పుట్టుపూర్వోత్తరాలను గురించి సామ్యవాదమును గురించి విపులముగా వుపన్యసించిన పిదప అధ్యక్షునికి వందనములతో సభ విరమింపబడెను.

బల ప్రదర్శనము

తెనాలి లాలా లజపతిరాయి క్లబ్బునందు 29-4-37 వ తేది సాయంకాలం 6 గం. ఆంధ్రసింహ శ్రీ ఫెసర్ మట్టి సుబ్బారావు గారిచే బలప్రదర్శనము గావింపబడెను. పలువురు వారి ప్రదర్శనమును జూచి అద్భుతాశ్చర్యములను పొందిరి.

ఆబోతు చచ్చుట

తెనాలిలో చాలా రోజుల నుండి ఒక ఆబోతు తిరుగుచుండెను. అది మతుకుమల్లి వారిచే చక్రాంతములు వేయబడి వదలబడెను. కొప్పూరుకాయము గతిగి సుందరమను సుడులు గలిగి తెనాలి పురవీధులలో ప్రజల మధ్య తిరుగుచు సాధుభావము కలదిగా నుండి 1-5-37 వ తేదీ సాయంకాలం ఆకస్మాత్తుగా చచ్చిపోయెను. దానికి పసుపు కుంకుమలచే అలంకరించి మేళతాళములతో పురవీధులందు వుత్సవ మొనర్చి సమాధి గావించిరి.

కలితీపా లమ్మినందులకు శిక్షలు

తెనాలి అయితానగర హోటెలందు కొందరు కలితీపా లమ్మినందులకు తెనాలి సబ్ మేజస్ట్రీటు గారైన చిల్లర సాంబయ్య పంతులుగారు యిరువురికి 25 రూపాయిల చొప్పున జరిమానా విధించిరి.

నెల్లూరు

కోటపోలూరు గ్రామములో చేపలు పట్టకూడదని 144 సెక్షను నోటీసు

(స్వకీయలేఖిరి)

నెల్లూరు, మే 1:—

నెల్లూరునకు 60 మైళ్ల దూరమునయున్న కోటపోలూరు గ్రామములో చేపలు పట్టకూడదని సూళూరుపేట మేజస్ట్రేటుగారు 144 సెక్రింద నిషేధపుటుత్తరువు నిచ్చిరి.

కాంగ్రెసుకమిటీ ఎన్నికలు

నెల్లూజిల్లా కాంగ్రెసు సంఘమునకు ఫిర్కా కాంగ్రెసుసుండి ఎన్నుకొనబడిన సభ్యులు శ్రీయుతులు రెంటాల కృష్ణమ్మ, కౌమిరెడ్డి వెంకటరెడ్డి యర్రంరెడ్డి కోదండరామిరెడ్డి, శ్రీమతి యానాటి చెంచులక్ష్మమ్మగార్లు నెల్లూరు తాలూకా నుండి ఎన్నుకొనబడిరి.

కోవూరుతాలూకాలోని ఫిర్కాలనుండి జిల్లా కాంగ్రెసు సంఘమునకు శ్రీయుతులు బి. శంకరయ్య, రామలింగం రాఘవరెడ్డి, చవనం ధర్మారెడ్డి ముదిమూడి ఆదిశేషారెడ్డి, పూకలపాటి శంకరయ్య, పూసపాటి నరసింహం, సాలిచర్ల రమణయ్య, యర్రంరెడ్డి రంగారెడ్డి, ముల్లూరు వెంకటశేషయ్య, కేశాల శంకరరెడ్డి, పాణకా చెంచురామిరెడ్డి, గుర్రాల బుచ్చిరామయ్య, ములుమూడి ఆదిశేషారెడ్డిగారు ఎన్నుకొనబడిరి.

కావలి తాలూకానుండి శ్రీయుతులు చవలి ఎతిరాజయ్య, అలవరి వెంకట నరసింహం నాగమూరి వీరరాఘవయ్య, గూడూరు డివిజన్ నుండి ఇంటి కృష్ణరావు, కెట్టిబల్లి , కోటయ్యగార్లు ఎన్నికొనబడిరి. ఇంకను కొన్నిఎన్నికలు జరుగుచున్నది.

ఉత్తరజిల్లా బోర్డునభ్యర్థులు మిస్ ఇగ్రేస్ బుల్లార్డుగారు రాజభక్తిప్రమాణము చేయకుండుట

నెల్లూరు, మే 4:—

మదరాసు ప్రధానమంత్రిగారుండిన శ్రీ శ్రీ బొబ్బిలిరాజాగారిచే మార్చి ఆఖరున ఉత్తర నెల్లూరు జిల్లాబోర్డునకు మిస్ ఇగ్రేస్ బుల్లార్డుగారు నామినేటు చేయబడిరి.

ఈమె రాజభక్తి ప్రమాణముచేయవలసినదిగా ఉత్తర నెల్లూరుజిల్లాబోర్డు అధ్యక్షునిచే ఆజ్ఞాపింపబడెను.

మే 1 తేది జిల్లాబోర్డుమీటింగులో రాజభక్తి ప్రమాణము చేయవలసియున్నది. నాటిదినము బస్ బుల్లార్డుగారు మీటింగునకు రాలేదు. ఎందువల్ల రాలేదని కొందరిసభ్యులను అడుగా వారు మిస్ ఇగ్రేస్ బుల్లార్డుగారు అమెరికాదేశ స్త్రీయనియు ఈమె ఈ రాజభక్తి ప్రమాణముచేయనని అధ్యక్షునికి వ్రాసినట్లును చెప్పిరి.

* * *

విశ్వవిద్యాలయపు ఎన్నిక

నిలిచిపోవుట

నెల్లూరు, మే 4:—

నెల్లూరు జిల్లాలోని స్థానిక సంస్థల నుండి ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు ఒకస్థానము కలదు. ఆ స్థానమునకు ప్రథమమున శ్రీయుతులు బెజవాడ గోపాలరెడ్డి యం. యల్. ఏ. మంగమూరు విశ్వనాథరావు మునిసిపల్ వైసు చైరమెను, ఆనం చెంచుసుబ్బారెడ్డి మునిసిపల్ చైర్మెనుగార్లు నామినేషను దాఖలు చేసిరి. పైమూగురు ఒక్కటట్టున విత్తుడా చేసికొనిరి. కాండిడెట్లు లేని కారణమున ఎన్నిక నిలిచిపోయెను.

మరల తిరుగా నామినేషను కాల్ ఫార్ జేయగా శ్రీయుతులు దేవరపల్లి వేంకటకృష్ణారెడ్డి, పున్నయ్య బి. ఏ. బి. యల్., పి. వి. నరసింహారావు బి. ఎ. యల్. డి. గార్లును పైవారిలో గోపాలరెడ్డిగారును, నామినేషనులను దాఖలు జేసినారు.

గోపాలరెడ్డిగారు నామినేషను తోసివేసిరి. యూనివర్సిటీ నట్టనుపకారము ఈ ఎన్నికలలో నిలువ కూడదని డిచార్జు చేయబడినట్లు కలదని త్రోసివేసిరి.

శ్రీయుత గోపాలరెడ్డిగారు వైసు చాన్సులరుగారికి అపీలు చేసిరి. యిది తీర్మానము అగువరకు ఎన్నిక నిలుపుదల చేయవలసినదిగా నెల్లూరు జిల్లా కలెక్టరుగారికి ఉత్తరువు రాబడినది.

పశు ప్రదర్శనము

ఈనెల 2-వ తేదిని మార్కాపురంలో పశుప్రదర్శనము జరిగినది. ప్రారంభోత్సవమును డిస్ట్రిక్ట్ కలెక్టరు మలయప్పన్ గారు జరిపిరి. పశువుల యజమానులకు రజతపతకము లొసంగబడినవి.

చీరాల

తుపాను సహాయసంఘము

(స్వకీయవిలేఖరి)

చీరాల, మే 3:—

పై సంఘసభ ఈవూరి బాలికోపాధ్యాయులలో శ్రీయుత రావుబహద్దూర్ రావుల సుబ్బారావు పంతులుగారి అధ్యక్షతను జరుపబడెను.

సంఘ కార్యదర్శి యగు యస్. అంకన్నగారు చీరాల మ్యునిసిపల్ కమీషనరు అంగు స్పెషల్ ఆఫీసర్సు ప్రథమమున తమ నివేదికను చదివిరి. అందు వారివద్దకు విరాళజిల్లాబోర్డు, మ్యునిసిపల్ సంఘములు పంపిన విరాళములు కలసి రు. 1080 లు ఉన్నవని దెల్పి సహాయముచేసిన జిల్లాబోర్డు మ్యునిసిపల్ సంఘములపేర్లు చదివిరి. అందు ముఖ్యముగా పెద్దమొత్తములను ఇచ్చినవారు:— చిత్తూరుజిల్లా బోర్డువారు రు. 500/-లు, తిరుచునాపల్లి, విజయనగరం, కాకినాడ పురపాలక సంఘములు తలా ఒకవందరూపాయలు పంపిరి.

పై ద్రవ్యమును (రు. 1080 లు) ఎట్లు ఖర్చు చెయ్యవలె నినువిషయము తీవ్రవాదమునకు గురియైనది. తదుపరి ఈక్రిందివిధముగా తీర్మానించిరి.

పై సంఘమునకు విరాళములు ఇచ్చిన జిల్లాబోర్డులు, మునిసిపల్ సంఘములకు వందనములర్పించిరి.

పై మొత్తములో 330 రూపాయలు ఖర్చుచేసి కుంటి, గుడ్డి, నిరుపేదలకు వస్త్రములు పంచిపెట్టుటకును, రు. 200/-లు ఖర్చుచేసి అన్నమతిని పళ్లేములుకొని పైవారలకు యిచ్చుటకును రు. 200 లు ఖర్చుచేసి బీదలకు తాటియాకు బొంగులు ఇచ్చుటకును తీర్మానించిరి. ఈపనులు నిర్వర్తించుటకు ఒక సబ్ కమిటీ నియమించిరి. ఆకమిటీకి సింగరాజు శ్రీనివాసరావు పంతులుగారిని జి. నాగభూషణదేవర్ గారిని, టి. రాజగోపాలయ్యంగారిని సభ్యులుగా ఎన్నుకొనిరి. మిగతా రు. 330 లను తుపానులో నష్టపడినవారును, అప్పుడు కష్టపడి పనిచేసిన యట్టివారును మ్యునిసిపల్ తప్పుడు నౌకరులను పాకీవాళ్లు ఊడ్చువాళ్లు సహాయము చేయుటకు ఏర్పాటు చేసిరి. పదరు మొత్తమును స్పెషల్ ఆఫీసరుగారి స్వాధీనములో యుపచి వారికి యంతికమును రీతినవారు ఖర్చు చేయునట్లు తీర్మానించిరి.

అంతటితో సభ ముగింపబడెను.

పట్టాభిషేకమహోత్సవము

పై సందర్భములో తమ ఏర్పాటు చేయుటకు ఈవూరి డిప్యూటి తహశీల్దారు కె. కి. శ్యామల్ ఎం. ఏ. గారు మొన్న సాయంకాలము వారి ఆఫీసుభవనములో నొక బహిరంగ సభ జరిపిరి.

చినగంజాం గ్రామవైద్యాలయము

చిన్నగంజాములో గ్రామవైద్యాలయసందర్భములో చిన్నగంజాం యూనియన్ పంచాయతీబోర్డు ప్రెసిడెంటుమీదను సభ్యులమీదను 144 సెక్షను (ఆర్డరు ప్యాసుచేయబడెను.)

ఆసుపత్రి డాక్టరుగారికి పంచాయతీబోర్డువారికి తగాదాలు

గతవారంలో ఈవూరి పోలీసు సబ్ఇన్ స్పెక్టరుగారు చిన్నగంజాము పంచాయతీబోర్డు సభ్యులలో కొందరికి ఒంగోలు జాయింటు మేజస్ట్రీటుగారిచ్చిన క్రి॥ పో॥ కోర్డు 144 సెక్షను జారీచేసిరి

వివరములు

ఆర్థికసుస్థితివలన చిన్నగంజాం యూనియన్ పంచాయితీ బోర్డువారు తమ సేవకుల జీతములను మే 1 తేదినుండి తగ్గించుటకు తీర్మానించిరట. ఆప్రకారము వారి యాజమాన్యమున నడుపబడుచున్న ఆసుపత్రి డాక్టరుగారి జీతముగూడ నెల 1 కి రు 50/- లు నుండి 40/- లకు తగ్గింపబడెను. ఆతీర్మానము ప్రకారం బోర్డువారు ఆసుపత్రి డా॥పంకారామారావుగారికి గూడ తక్కువజీతమునకు పనిచేయుటకు ఇష్టమున్నచో దెబ్బుమనియు లేనిచో 1-5-37 నుండి తమఉద్యోగము విరమింపబడినట్లు ఎంచబడుననియు దెల్పిరట. ఇందు విషయములో ఉభయపార్టీల మధ్యకొంత వివాదము జరిగినదట 1-5-37 తేదిన ఏకారణమునకో డాక్టరుగారు బోర్డుప్రెసిడెంటు, కొందరిసభ్యులతో తమవద్ద బలవంతముగా తమఉద్యోగరాజీనా తీసుకొందురనియు అందువల్ల ఏవైనా తొందర్లు కలుగవచ్చుననియు భీతిచెందిరి. అందువలన డా॥ రామారావుగారు ఒంగోలు జాయింటు మేజస్ట్రీటుగారివద్ద గతవారంలో ఒకపిటిషన్ పెట్టిరి. అందులో తమకును బోర్డువారికిని గలవివాదము దెల్పి చూ ఆ సందర్భములో బోర్డు ప్రెసిడెంటుగారు మరి నలుగురితో 1-5-37 తేదిన బలవంతముగా ఆసుపత్రిలో తమవద్ద చార్జి లాగుకొనుటకు యత్నించుచున్నారనియు అందువల్ల అక్కడచేరినవారికి శాంతికి భంగము కలుగవచ్చుననియు అదిగాక ఆ ఆసుపత్రిలో తమ అజమాయిషీలో అనేక విషయదార్థములు తదితర ప్రమాదమును మంచులు గలవనియు పైవారల చర్యవలన ప్రమాదము సంభవించవచ్చుననియు గాన వారలు అట్టి చర్య జరుపకుండా నిషేధించుచు క్రి॥ ప్రా॥ 144 సెక్షను ఆర్డరును ప్రెసిడెంటుగారిమీదను తదితర 4 మెంబర్లమీదను దయచేయించవలెనని కోరెను. అంతట జాయింటు మేజస్ట్రీలుగారు ఆపిటిషనులోని సంగతులు చిత్తగించి పై విధముగా బోర్డు ప్రెసిడెంటుగారిమీదను తదితర నలుగురి సభ్యులమీదను 144 సెక్షను ఆర్డరును ఎక్సుపార్టీగా ప్యాసుచేసిరి. అందు పై వారు ఆసుపత్రి విషయములో వారు గాని వారి ద్వారా ఎవరివలన గాని యీనెల 26 తేదీ నుండి 2 నెలలవరకు ఎట్టి చర్య దీసుకొనకుండునట్లు నిషేధించుచు ఉదహరించిరి. పై ఆర్డరును ప్యాసు చేయుటకు మేజస్ట్రీటుగారు ఈ క్రింది కారణములను ఉదహరించిరి:—

ఆసుపత్రిలోనికి పలువురు వచ్చుచుండురనియు అచ్చట ప్రమాదముగల మందులు ఉండుటచే వాటి అన్నిటికి డాక్టరుగారు జబాబుదారి యగుటచేతను పై వివాదములవల్ల ప్రజాశాంతికి భంగము కలుగనేమో యనియు, పూర్తి విచారణ జరుపుటకు అవ్యవధియగుటచేతను పై విధముగా ఆర్డరు ఇవ్వవలసి వచ్చినదని దెల్పిరి.

పదరు ఆర్డరుమీద కొందరిసభ్యులగాదు జారి చేసిరి.

తిరిగి ప్రెసిడెంటుగారు తదితర సభ్యులు పై ఉత్తరువును ప్యాసుచేయుట అక్రమము అన్యాయమనియు దానిని రద్దు పరిపించవలసినదనియు కోరుచు ఒక పిటిషనును పై డివిజనల్ మేజస్ట్రీటుగారిముందు బాపట్ల మకాంలో దాఖలు చేసిరి. విచారణనిమిత్తం ఈ నెల 8 వ తేదీకి వాయిదావేసిరి. వ్యవహారములు స్తంభించినవి. ముందేమి జరగనున్నదో చూడవలసి ఉన్నది. ఈ ఆర్డరువలన గ్రామములో సంచలనము కలిగినది.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘము

సర్క్యులరు నెం 4

మదరాసు, మే 8:—

1. అఖిలభారతకాంగ్రెసు కార్యనిర్వాహక సభలోని చర్చ హెచ్చుకాలముతీసుకొనినందున మదరాసుకాంగ్రెసుపార్టీశాసన సభ్యుల సమావేశము మే 24 తేదినుండి మే 9వ తేదికి వాయిదావేయబడినది.

2. కావున జిల్లాలన్నిటినుండియు ఆ స్సెంబ్లీ, కౌన్సిలు కాంగ్రెసుపార్టి సభ్యులు యావన్ మంది 9వ తేదికి మదరాసురాజధానియందున్నది. అందుచేత రాష్ట్రకాంగ్రెసు కార్యనిర్వాహక వర్గసమావేశము 8వ తేదినుండి 8-వ తేదికి వాయిదావేయబడియున్నది.

3. పైమార్పుల ననుసరించి రాష్ట్రకాంగ్రెసు సంఘాధ్యక్షులు ఆంధ్రదేశములో 9వ తేదిని జరుపుటకు నిర్ణయింపబడిన తాలూకాకాంగ్రెసు సంఘములయొక్కయు, పట్టణసంయుక్తకాంగ్రెసు సంఘములయొక్కయు కార్యనిర్వాహక వర్గపు ఎన్నిక మే 14 వ తేదిని జరుపుటకు నిర్ణయించి యున్నారు.

4. నిర్ణయింపబడిన తేదీలను ఎన్నికలను జరుపుట లేదనియు, అందువల్ల కొంతమంది సభ్యులకు అన్యాయము కలుగుచున్నదనియు, కొన్ని జిల్లాల నుండి కంప్లెయింటులు వచ్చియున్నవి. అట్టుజరుగకుండ చూచుట జిల్లాకాంగ్రెసు ఉద్యోగుల యొక్క ముఖ్య ధర్మమైయున్నది. ఇదివరలో పంపడడియున్న సర్క్యులర్లు ప్రకారము కాంగ్రెసు సంఘములు, నిబంధనల ననుసరించియే నిర్మింపబడవలయును. కొన్నిచోట్ల పాతపద్ధతి ప్రకారము ఎన్నికలు జరిపినట్లు రిపోర్టులువచ్చినవి. నూతనసంబంధనలకు వ్యతిరేకముగానున అవిచెల్లనేరవు. అట్టిచోట్ల తిరిగిఎన్నికలుజరుపవలసియున్నది. ఈలోపలన్నియు జిల్లాకాంగ్రెసు సంఘాధ్యక్షులు వెంటనే సర్దుబాటుచేసి మే 14 వ తేదిని తాలూకాకాంగ్రెసు సంఘములయొక్కయు, పట్టణసంయుక్త కాంగ్రెసుసంఘములయొక్కయు కార్యనిర్వాహకవర్గపు ఎన్నికలును, మే 16వ తేదినినూతన జిల్లాకాంగ్రెసు సంఘకార్యనిర్వాహకవర్గములయొక్క ఎన్నికలుజరుపవలయును.

5. 8-5-37 తేదిని మదరాసులో సమావేశమగు ఆంధ్రరాష్ట్రకార్యనిర్వాహక సమావేశమునందును, 9-5-37 తేదీన జరుగుశాసన సభ్యులసమావేశమునందు జరుగు తీర్మానములనుబట్టి గ్రామపట్టణ ప్రాథమిక కాంగ్రెసుసంఘములు, తాలూకా పట్టణ సంయుక్త కాంగ్రెసు సంఘములు జిల్లాకాంగ్రెసు సంఘములు వెంటనే చురుకుగా చేయవలసినపనుల వివరములను తెలుపుచు సర్క్యులర్లుపంపబడును.

6. 29-4-37 తేదీనిఅలహాబాదులో అఖిలభారతకాంగ్రెసు కార్యనిర్వాహకవర్గము వారు చేసినతీర్మానములోని అన్నిఅంశములను అమలులోపెట్టుటకు కాంగ్రెసుసంఘములన్నియు శ్రద్ధగా పనిచేయవలెను.

బులుసు సాంబమూర్తి,
జనరలుకార్యదర్శి.

వాలంటీరు శిక్షాశిబిరము

ఆర్థికరాజకీయపాఠశాల, క్రొత్తపట్నం

ఒంగోలు, మే 5:—

కామ్రేడ్ సజ్జాద్ జహీర్ (బార్ యిట్లా) గారు 7 వ తారీఖున క్యాంపునకు వచ్చుచున్నామని తంతినిచ్చియున్నారు. అప్పటినుండి ఒక పాఠముకొరకు క్యాంపులోనే యుందురు.

అన్నాప్రగడ కామేశ్వరరావు,
ఆర్గనైజర్.

సింగపూరు, మే, 4:—

తిరువాన్కూరు మహారాజుగారు మహారాణి సేతు పార్వతీ బాయిగారు నేటిదినము సింగపూరు చేరిరి.

మదరాసు మంత్రుల కార్యక్రమ ప్రచారము

ఆరోగ్యవిద్యాశాఖల మంత్రితో సంభాషణ

ఉదకమండలం, మే 5:—

మదరాసు మంత్రులు నిర్ణయించిన పద్ధతిని కార్యక్రమమును వివరించియిచ్చిన కరపత్రములను తెలుగు, అరవము, కన్నడము, మళయాళము మన్నసభావులలో 6 - 10 లక్షల ప్రతులను అచ్చువేయించి ప్రెసిడెన్సీలో ప్రతిగ్రామములోను పంచిపెట్టవలెనని దొరతనమువారాజ్ఞాపించిరి. జూనునెలలో యివి నిర్గమగును. వీటిని రివన్యూ యినస్పెక్టరులకును, గ్రామమునసబులకును పంపెదరు. వారు వీటిని గ్రామములలో పంచిపెట్టెదరు. గ్రామస్థులకష్టములను తొలగించుటకు తాము చేయుచున్నపనిని గ్రామస్థులు ముఖ్యముగా తెలుసుకొనవలెనని మంత్రులు కోరుచున్నారు.

విద్యావిషయమున చేయదలచిన పని

"ప్రయిమరీ, సెకండరీ పాఠశాలల విషయమున వృథాగా చాలధనము వ్యయమవుచున్నది. అందువలన ఒక యుపాధ్యాయుడు మాత్రమే బోధించుచున్న ప్రయిమరీపాఠశాలలన్నిటిని ఎత్తివేయుటకు నేను నిశ్చయించితిని. దీనికి ప్రతికూలముగా కొంత ఆందోళనము జరుగునని నే నెరుగుదును. వీనిని కొనసాగింపవలెనని నేను విద్యాశాఖ డైరెక్టరు స్టాడాముగారికి వ్రాసితిని.

రెండేళ్లపద్ధతి పనికిరాదు

ఇపుడు చిన్నబిడ్డలకు రెండేళ్లు విద్యనేర్పుచున్నారు. దీనివలన వారి కెట్టిలాభమును కలుగదు. వారు బడి మానివేయుగానే వారు చదివిన దానినంతను మరచిపోయెదరు గాన నిది లాభములేదని విద్యాశాఖాధికారులు పెక్కుమంది తెలిపిరి గనుక యీపద్ధతి రద్దుచేయబడును.

ఐదేళ్లపద్ధతి

ఎలిమెంటరీ పాఠశాలలలో బిడ్డలు అయిదేళ్లు చదువునట్టి పద్ధతి యేర్పరుపబడును. అయిదేళ్లు చదివిన పిమ్మట చదువు మానివేసినను వారు చదివిన విషయములు పూర్తిగా మరచిపోవుటకు వీలుండదు. అని ప్రముఖులు చాలమంది అభిప్రాయము.

నిర్బంధ ఉచిత ప్రారంభవిద్య

ఆరేళ్ల వయసుగల బాలురకును, అయిదేళ్ల వయసుగల బాలికలకును ఉచితముగను, నిర్బంధముగను ప్రారంభవిద్య నేర్పబడును. అయిదేళ్లలోపుగా వారు బడి మానివేయగూడదు. ఒక్కమాస్టరుగల పాఠశాలలలో చదువుచుండు బిడ్డలు అయిదేళ్లు చదువవలసిన బడులలో చేర్చుకొనబడెదరు.

ప్రతిగ్రామమునను ఒక పాఠశాల

అయిదేళ్లు గడచిన పిమ్మట ప్రతి గ్రామములోను ఒక పాఠశాల యేర్పరుపబడును.

నిరుద్యోగసమస్యను తొలగించుట

ఈరీతిగా మార్పుచేయుటలో నిరుద్యోగసమస్యను తొలగించుటనుగూర్చి గూడ నాలోచింపబడును.

సెకండరీ పాఠశాలలలో నాలుగేళ్లు చదువుట

ఇపుడు సెకండరీపాఠశాలలలో 4-5-6 ఫారములలో మూడేళ్లుమాత్రమే చదువవలసియున్నది. ఆరవఫారము పరీక్షలో నెగ్గినవారికి ఎస్. ఎస్. ఎల్. సి. సర్టిఫికేటులు లభించుచున్నారు. ఇటుపైని నాలుగేళ్లు చదువవలెను.

చేతిపనులు

ఈ నాలుగేళ్లలోను ధనార్జనకు వెంటనే బాగుగాను పనియోగించు పనులుగూడ నేర్పబడును.

కళాశాలలలో చదువు

అటుపిమ్మట మిక్కిలి ఎక్కువమార్కులను బడసినవారికిమాత్రమే వారు కళాశాలలలో చదువుటకు అనుమతియిచ్చబడును. కిక్కినవారందరును సర్టిఫికేటులు, టయిటిల్టులు మున్నగునవి పొందుటలో చేరెదరు.

ప్రభ

అఖిలభారత చరఖాసంఘం

ఈ సంఘమువారు మార్చి 23, 24 వ తేదీలలో వార్ధాలో మహాత్మగాంధిగారి అధ్యక్షతన క్రింద సమావేశమై ముఖ్యమైన తీర్మానములు గావించిరి. అధ్యక్షులుగా శ్రీయుతజమ్నాలాల్ బజాజ్, వల్లభాయిపటేల్, కృష్ణదాస్‌జాజు, జేరాజాని, శంకరలాల్ బ్యాంకరుగార్లు హాజరై యుండిరి.

చర్కాసంఘమునకు గత ఫిబ్రవరి ఆఖరుకు రు 308000 పైచిల్కు నిల్వయుండెను. అందులో 138000 పైచిల్కు ప్రత్యేక నిధులు మహారు 77000 రు నగదు శేషించినది ఖాతా పద్దులు వగైరా.

1936 సంవత్సరంతాలూకు వార్షికనివేదికలో మహాత్ములవారు సూచించు సవరణలను నెలకొల్పి ప్రకటించుటకు తీర్మానించిరి. నిజాటి సంవత్సరం వడుకువారికి హెచ్చుకూలి యివ్వవలెనని చేసిన కృషి చాలామందిఅనుకొన్నదానికంటె హెచ్చుగా జయప్రదమైనదని సంతోషించి ఈ విధాన మందు నమ్మకము గల శాఖలవారిని ఈ వడుకు కూలి మరింత హెచ్చుచేయుటనుగూర్చి తగు ఫలహారాలను ప్రణాళికలను తెలుపుమని తీర్మానించిరి. ఈ తీర్మానమును ప్రతివారును గమనించవలెను. ఏలన వడుకుకూలి, పెరుగుటవలన ఖద్దరు ధర పెరుగును. ఖద్దరుధర పెరుగుటవలన అమ్మకము తరుగును. ఇది తరుగుటవలన ఖద్దరు పని మొదలంట నశించును. అని దుశ్శకునములకన్న వారు చాలామంది కలరుకాని యుద్యమకర్తయైన మహాత్ముని పరమవిశ్వాసమే ఈ జయమునకు కారణము. ఆకలిచచ్చునే కడుపుమాడు కార్మికులకు అర్థన్నమిడి తయారుచేయుచు వస్త్రజాలమునే చవుకయని భ్రమసి కొని వాడుట యేటిధర్మము? కాయకష్టముచేయువారి చెమటబిందులే ధనరాసులు. అనిగ్రహించినచో కడుపునిండనివాడు కల కాలము కష్టపడ జాలడని గ్రహించినచో యేయజమానియు కనీసము బత్తె మివ్వకుండ కార్యక్రమమును సాగించజాలడు. ఖద్దరుధరలు పెరుగుటచే మిగిలిన లాభమును మందిరక పురాటములను పరికరములను వడుకువారి కందిచ్చుటలోను, పత్తివిచ్చుట మొదలు నిర్మాణవిధానములో శాస్త్రజన్య జ్ఞానము సంపాదించి బోధించగల ప్రచారకులను తయారుచేసి కార్మికులకు సహాయపడుటలోను వినియోగించవలెనని తీర్మానించిరి. ఉత్పత్తి విక్రయములు జరుపుశాఖలలో వచ్చులాభములో పదయవవంతును, విక్రయములే జరుగుశాఖలోని అంతలాభమును కేంద్ర కార్యాలయమునకు నర్చి పైపనులకు వినియోగించవలెనని తీర్మానించిరి. యీతీర్మానము గూడ ముఖ్యముగా గమనించవలసియున్నది. ఖాదీ నిర్మాణములో యెంత పరిశోధన కవసరము కలదో యెంత శాస్త్రజన్యజ్ఞానము అవసరమో దానిని నేకరించి ప్రకటించుటకు మహాత్ము డెట్లు కృషి ఫల్పచున్నాడో ప్రజలు గ్రహించవగును. సూపలమ్మల వడుకు ముడుసునూలుతో మాటుగానే నేయబడిన ముడిసుడ్డ ఖాదీయను దుర్భరియను వదలివేయదగును. పరికాలముల పాటు మహాత్ముడు జీవించియున్న యెడల యంత్రనిర్మిత వస్త్రమునకు యెంతశాస్త్ర మున్నదో అంత శాస్త్రము ఖద్దరుకును కలదనియు అంతకుమించిన కళాకాంతులలో ఖద్దరు విరాజిల్లుననియు విదితమగును.

నూలుచందా సభ్యులచేత చర్కాసంఘకార్యనిర్వాహక వర్గములోనికి సభ్యులుగా శ్రీయుత విఠల్‌దాస్, జరాజాని అవంతికాబాయ్ గోకే, జె. బి. కృపాలిని గా ర్లెన్నుకొనబడిరి. మరియు లక్ష్మీదాస్ పురుషోత్తం ధీరేంద్ర ముజుందార్ గార్లును ధర్మకర్త వర్గములోనికి కార్యనిర్వాహక వర్గమువారు ఎన్నుకొనిరి. మరియూను సంవత్సరముల కాలము మహాత్ముడు అధ్యక్షుడగును బాంకర్‌గారు కార్యదర్శిగను, బజాజీగారు కోశాధిపతిగను ఎన్నుకొనబడిరి.

2. పైజ్‌పూర్ ప్రదర్శనములో కొంతలాభము వచ్చెను. ఆలాభమును మున్ముందు జరుపబోవు ప్రదర్శనములకు సహాయము చేయునిమిత్తమై త్రేమనిధిగా నిల్వచేయబడెను. వివిధశాఖలలో పనిచేయు ప్రచారకులకు ఉపకారవేతనము లిచ్చుటకు చేయబడు నిబంధనలు ఒకేమాదిరిగా నుండవలెననియు, యిప్పటున్న చానిలో సవరణ అవసరము లేదనియు తీర్మానించిరి.

ఖాదీని విక్రయమునకు కొనిపోవు ప్రచారకులవద్దనుండి వారు తీసికొను ఖాదీ బిలువకు సమానమగు మొత్తమును ధరావతుగా పుచ్చుకొనుట అవసరమని తీర్మానించిరి. సంయుక్తప్రాంతములలో అసఫ్‌పూర్ గ్రామములో ప్రభుదాస్ గాంధి జరుపుచున్న స్వావలంబన కార్యక్రమమునకు నెల కొక రు 20-0-0 లు వంతున ఈ నెలాఖరువరకు మంజూరు చేసిరి. ఉరవశాఖకు రంగసుఖార్కానా కట్టుటకై యిదివరకు యిచ్చిన 3000 రు పోను 3000 రు మంజూరుచేసిరి. మహారాష్ట్రశాఖవారిచే ఖాదీశాస్త్రములో తరిఫీదు చేయుపాఠశాల పెట్టించుటకు గాను రు 3800 లు పైచిల్కు మంజూరు చేయబడెను. పై తెల్పిన మూడు మొత్తములను ఆయాశాఖలకు చెందినవిధులలో నుండియే యివ్వబడెను. కాని కొంత మొత్తములు కావు.

కేంద్రకార్యాలయమునకును ఆంధ్ర, అస్సాం, బీహార్, బెంగాల్, బర్మా, కర్నాటక, కచ్ఛవార్, కేరళ, మహారాష్ట్ర, పంజాబ్, రాజస్థాన్, సింధ్, సూరట్, తమిళనాడు, ఉత్కళ శాఖలయొక్క ఆదాయవ్యయము అంచనాలను ఆలోచించిరి కొన్నిటిని మంజూరుచేసిరి, కొన్నిటిని ఆమోదించుచు మరికొంత సంప్రదించి జరుపుమని అధ్యక్షుని కధికార మిచ్చిరి.

కేంద్రకార్యాలయమునకు సంవత్సరమునకు జీతములు వగైరాలక్రింద రు. 12375 లను ప్రచారకులను తరిఫీదుచేయుటకు రు. 1200 లను ఖాదీ శాస్త్రప్రకటనకు రు. 1000 లను మొత్తము రు. 14575 లను మంజూరుచేసిరి. ఏయే శాఖలలో ఎంతెంత మూలధనము కలదో ఎంతెంత ఉత్పత్తి చేయుటకును ఎంతెంత అమ్ముటకును అంచనాలు వేసిరో ఈ క్రిందిపట్టీవలన తెలియనగును.

శాఖపేరు	మూలధనము	ఖాదీఉత్పత్తి	ఖాదీ అమ్మకం
ఆంధ్రము	రు. 124500	116000	178000
అస్సామ్	4500	20500	22500
బీహార్	250000	294000	343000
బెంగాల్	65700	100650	188000
బర్మా	10700	లేదు	43000
కర్నాటకము	60000	88000	108000
కచ్ఛవార్	ఏజన్సీఖర్చులు 600 రు.		
కేరళ	25000	42000	38000
మహారాష్ట్ర	241000	286000	391000
పంజాబ్	78500	134000	271000
రాజస్థాన్	77000	86500	160000
గర్భా (సింధ్)	15000	7000	14000
హైదరాబాద్ (సింధ్)	9000	లేదు	22400
సూరట్	7000	లేదు	40000
తమిళనాడు	410000	400000	583500
ఉత్కళ	17700	10000	14800
నెరసి	1395600	1582650	2417700

(3) అనగా రు 1400000 మూలధనముతో 16 శాఖలు పనిచేయుచున్నవి. రు 1500000 పైచిల్కు ఖద్దరును ఉత్పత్తిచేయును 2400000 రు విలువగల ఖద్దరును విక్రయించును. సంస్థల సంస్థల మధ్యగల విక్రయములు తీసికొనినచో నికరము విక్రయములు అనగా ఖద్దరుదారులకు వ్యక్తులకు జరుగువిక్రయములు మహారు 2000000 ఈ పదహారు సంస్థలలో మూలధనములో 4 వ స్థానమును ఉత్పత్తిలో 5 వ స్థానమును అమ్మకములో 6 వ స్థానమును ఆంధ్రశాఖ ఆక్రమించుచున్నది. మూటిలో అగ్రస్థానము తమిళదేశమునకు కలిగినది. బీహార్ మహారాష్ట్రములు కొనసాగుయోకవెల జంటకలే ఒండొంటితో సమానమైన పోటీ జరుపుచున్నవి. బీహారులోని పనిశ్రేష్టతముగా నున్నది.

పై 16 సంస్థలలో ఆంధ్ర, అస్సాం, కర్నాటక, మహారాష్ట్ర, గర్భా, ఉత్కళములలో నష్టమువచ్చునని అంచనా వేయబడెను. తక్కిన రాష్ట్రములలో లాభము తేలునని. ఆంధ్రశాఖలోని నష్టము 25 0 రు లకు మించినది. అస్సాం ఉత్కళములలో పద్దులకు మించును. తక్కిన దానిలో దేనికిని 800 రుకు మించదు. లాభములలో బీహారు అగ్రస్థానము వహించుచున్నది. తదుపరి రాజస్థానము పదుసగా 4 74, 1221 లాభములు యీరెంటికిన్ని వచ్చును. బెంగాల్, పంజాబ్, తమిళములును నూర్లలో తక్కిన 4 శాఖలు పద్దులలోను లాభమును గడించును. ఆంధ్ర ఉత్కళ తమిళములు తమ ఉత్పత్తి మీద ఖర్చులక్రింద 6 వవంతు విలువ పెంచుచున్నది. అధికమైన నికర లాభములు గడించినబీహార్ వారు 7 వంతునుండెడివస్థానము పొందిన రాజస్థానము 8 వంతును ధర పెంచుచున్నవి. ధీరేంద్రము జుందారు గారి అంచనాను వాయిదావేసిరి. ఉత్కళరాష్ట్రములోని పనినిగూర్చి గోపుబంధు చౌదరిగారితో సంప్రతించి వాంఛనీయమైనచో శాఖను మూయుటకును, అవసరమైన కార్యక్రమమును మంజూరుచేయుటకును, అధ్యక్షు కార్యదర్శులకు అధికార మివ్వబడెను. గర్భోపనినిగూర్చి జయరాందాస్ దౌలత్‌రాం యోజించి పరిష్కారము చేయుటకు అధికార మివ్వబడెను, అస్సాంలోని ముఖ్యప్రచారములు శాసనస్థలకు ఎన్నుకొనబడినందున అచ్చట పని తృప్తికరముగా జరుగునాయని కార్యదర్శిని విచారించమనిరి. ఆంధ్రదేశములోని పనినిగూర్చి పట్టాభిసీతారామయ్యగారితోను ఇతర ప్రచారకులతోను అధ్యక్షకార్యదర్శులు సంప్రదింపవలెననియు, యుక్తమైన మార్పులు చేయవచ్చుననియు, అవసరమైతే శాఖను ఎత్తివేయవచ్చుననియు అధ్యక్ష కార్యదర్శులకు అధికారమిచ్చుచు, ఆ శాఖవారి అంచనాలను ఆమోదించిరి.

(సం)గొల్లపూడి సీతారామశాస్త్రి,
బెజవాడ మకాం.

ఉత్తర నెల్లూరు జిల్లాబోర్డు మీటింగు

అధ్యక్షు, ఉపాధ్యక్షులు- ఒక రూపాయ బత్తా

ఆదాయ వ్యయపట్టికలో కోతలు

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు, మే 3:—

ఉత్తర నెల్లూరు జిల్లాబోర్డు మీటింగు ఈ నెల తే 1 ది శనివారం సాయంకాలము శ్రీయుత పొనకా గోవిందరెడ్డిగారి అధ్యక్షత క్రింద సమావేశ మైనది.

ఉత్తరజిల్లాబోర్డు అధ్యక్షునికి బత్తా ఒకరూపాయ

ఉత్తర నెల్లూరు జిల్లాబోర్డు అధ్యక్షుడైన శ్రీయుత పొనకా గోవిందరెడ్డి గారు సంవత్సరమునకు 1200-0 0 బత్తాక్రింద బడ్‌జటులో అలాటుమెంటు చేయవలసినదిగా కోరిరి.

1199-0-0 నేయిన్నిమాట తొంబయి తొమ్మిది రూపాయలు తగ్గించ వలసినదిగాను, ఒక్క రూపాయ బత్తాతోటపని చేయవలసినదిగా ఉపాదింపగా అంగీకరింప బడినది.

ఉపాధ్యక్షుని బత్తా ఒకరూపాయ

ఉత్తరజిల్లా బోర్డు ఉపాధ్యక్షులగు శ్రీయుత పి. చెంగయ్య నాయుడు గారికి సంవత్సరమునకు 500-0-0 మంజూరు చేయవలసినదిగా ఆఫీసు నోటు మీద చర్చ రాగా 499-0-0 నాలుగవందల తొంబది తొమ్మిది రూపాయలు తగ్గించవలసినదిగా ఉపదింపగా అంగీకరించబడినది. ఉపాధ్యక్షుని బత్తా ఒకరూపాయ. అంగీకరించబడినది.

కావలిలోని మెటర్నిటీ చైల్డ్ వెల్‌ఫేరు ఎస్టేవేయుట

కావలి గ్రామములలో కానుపులకును, పిల్లల ఆరోగ్యమునకు ఒక సెంటరుకలదు. దాని ఖర్చుకు 3220-0.0 మూడువేల యిన్నూట యిరువది రూపాయలు మంజూరు చేయవలసినదిగా బడ్‌జటు అలాటుమెంటు చేసియుండినారు.

పైవ్యయము ఆనవసరమనియు, పై మెటర్నిటీచైల్డ్ వెల్‌ఫేరు సెంటరును ఎత్తివేయవలసినదని పి. గోపాలరెడ్డిగారు ఉపదేశించిరి. దీనికి సభ్యులు అంగీకరించినందున మూడువేలా యిన్నూట యిరవై (3220-0-0) రూపాయలు ఖర్చు తగ్గినది.

పంచాయితీ ఆఫీసరు

నెల్లూరు ఉత్తర బోర్డులోకలు పంచాయితీ ఆఫీసరుగారికి 720.0-0 ఏడువందల యిరువది రూపాయలు బత్తా అలాటు మెంటు చేయవలసినదిగా బడ్‌జటు అలాటుమెంటు.

పై మొత్తములో 120-0 0 నూట యిరువది రూపాయలు తగ్గించ వలసినదిగా ఉపదేశించగా అంగీకరించబడినది. పంచాయితీఆఫీసరుగారికి 600 రూపాయలు బత్తా అలాటుమెంటు అంగీకరించబడినది.

ఇంజనీరుఆఫీసు భత్తాలు కోతలు

జిల్లాబోర్డు యింజనీరుగారికి 1500 వెయ్యి నైనూర్రు రూపాయలు బడ్‌జటు అలాట్ మెంటు కలదు.

మూడువందల రూపాయలు (300) కోత తీర్మానము ఉపదేశించగా, అంగీకరించబడినది. అలాట్ మెంటు మొత్తం (12 0) వెయ్యి నయిన్నూరు రూపాలు.

ఇంజనీరు ఆఫీసు బత్తాలు

అసిస్టంటు యింజనీర్లు, వగైరా వారిర్గర్లు, సుపర్వైజర్ల భత్తాలు 2800 (రెండువేల ఎనిమిది వందల రూపాయలు) బడ్‌జటు అలాట్ మెంటు కలదు.

దీనిలోకూడా మూడువందల రూపాయిలు (300) కోత తీర్మానము ఉపదేశించగా అంగీకరించబడినది. (రెండువేలా అయిదువందలు) (2500) రూపాయలు మాత్రము అంగీకరించబడినది.

తరువాత బడ్‌జటు ఏకగ్రీవముగా పై సవరణలతోటి అంగీకరించబడినది.

హైద్రాబాదు, సికింద్రాబాదుకు

యేజంట్లు కావలెను

మా దిన, వార, మాసపత్రికలకు యేజంట్లు కావలెను. రు 500/-నగదు ధరావతు చెల్లించగలవారు మాత్రమే దరఖాస్తులను పంపుకొనవలెను.

దరఖాస్తు అంగీకరించబడినమీదట, కోరబడినప్పుడు ధరావతుసొమ్ము పంపవలెను.

వ్యవస్థాపకుడు.

కీ॥ శే॥ వల్లూరి సూర్యనారాయణరావుగారు

మద్దూరి హనుమంతరావు బి. ఏ., గారి విజ్ఞప్తి

రాజమండ్రి, ఏప్రిల్ 30:—

కీ॥ శే॥ వల్లూరి సూర్యనారాయణరావుగారి అకాలమరణమువలన ఆంధ్రదేశమునకు తీరని కొరతయేర్పడినది. వృద్ధాప్యమునందు 71 యేండ్లప్రాయమునందు కూడ ఆయనగారు సంఘసంస్కరణము, రాజకీయములు, విద్యావిషయములు మున్నగు వాటిలో నిరంతరము కృషిసలుపుచుండిరి. న్యాయవాది వృత్తి నవలంబించి ఆయనగారు లక్షరూపాయలకు పైగా సంపాదించి అందు 80 వేలకు పైగా పరోపకారార్థము దాన ధర్మములకుగాను వినియోగపరచిరి.

పంతులుగారు దీనకుటుంబమునందు జన్మించిరి చాల కష్టపడి యఫ్. ఏ. పరీక్షవరకు చదువగలిగిన పిమ్మట రాజమండ్రి ఆర్ట్స్ కాలేజి ప్రిన్సిపాలుగారు ఆయనగారికి బి. ఏ. తరగతిలో నెలకు 20 రూపాయిలు స్కాలర్‌షిప్పు నొసగిరి. ఆ రాబడిమీద మనకు ఆయనగారికి వేరే రాబడిలేకుండెను. నెలకు 10 రూపాయలు ఖర్చుపెట్టుకొని మిగిలిన తన పదిరూపాయలను మరొక దీనవిద్యార్థికి ఒసగవలసినదని ప్రిన్సిపాలుగారితో ఆయనగారు చెప్పియుండిరి.

1887 వ సంవత్సరములో ఆయనగారు పైదాపేట టీచర్స్ ట్రెయినింగు కాలేజీలో ఉపాధ్యాయులుగ నుండిరి ఆయనగారు నెల 1 కి రు 50 లు జీతము తీసికొని న్యాయవాది పరీక్షకు చదువుచున్న ఆడవిళోలను కనకరాజుగారికి నెల 1 కి 30 రూపాయలు చొప్పున సహాయము చేయుచుండిరి. మరియు తన అప్పతీరేవరకు పంతులుగారు రాజమండ్రి ఆర్ట్స్‌కాలేజీవారికి నెల 1 కి పదిరూపాయలు చొప్పున జమకట్టిరి.

పంతులుగారు కుమారులకు ఉన్నత విద్యను గడపిరి. తాను స్వయముగ సంపాదించిన లక్షరూపాయిల ఆస్తిలోను 80 వేలరూపాయిలు వరకు సంస్కృతికాలేజికి ఉచితముగా నొసగిరి. కొంతవరకు మచిలీపట్నము లోనున్న ఆంధ్రజాతీయ కళాశాలకు ఆయనగారు ధర్మమునొసగిరి.

స్వయంకృషివలన అభివృద్ధికి వచ్చినపంతులుగారు తనకు న్యాయమని తోచినవిషయములను గూర్చి యెంతయుపాటు పడుచుండిరి. సహాయనిరాకరణోద్యమమునుగూర్చి గాంధిమహాత్ముడు బోధించినప్పుడు అనగా 1921 వ సంవత్సరములో ఆయనగారు న్యాయవాదివృత్తిమండి విరమించుకొనిరి అట్టిపుణ్యపురుషులను పరోపకారపారిణులనునను పంతులుగారికి స్మారకచిహ్నము నొసర్మించుట ఆంధ్రులకర్తవ్యమై యున్నది. ఆంధ్రులెల్లరు యిట్టిపుణ్యకార్య నిర్వహణమునకు భూరివిరాళములనొసగి తమవిధ్యుక్తధర్మమును నెరవేర్చుకొనగలరు. ఇట్లు

మద్దూరి హనుమంతరావు.

భీమవరం తాలూకా కాంగ్రెసు సంఘసమావేశం

కార్యనిర్వాహకవర్గము నెన్నుకొనుటకై, భీమవరం తాలూకా కాంగ్రెసు సంఘసమావేశము 9-5-37 ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు భీమవరం తోపల్లివారి సత్రంలో జరుగును. సభ్యులందరు విచ్చేయప్రార్థితులు.

కాశీపట్నపు శేషశాయి.
ఎన్నికోద్యోగి.

చట్టనూగ చెరుకు మిల్లు

అమెరికా సంయుక్తరాష్ట్రములలో తయారుజేయబడినది.



పవరుచేగాని, ఎడ్లచేగాని నడపవచ్చును.

తక్కువపవరుతో ఎక్కువ పని జేయనగును.

హిందూదేశములో పలురకములసైజులవి నిలవచేయబడినవి.

వాల్కార్ట్ బ్రదర్స్, ఇంజనీర్లు.

మద్రాసు, బొంబాయి, కలకత్తా, లాహోరు, కరాచీ, కొచిన్, ట్యూటికారిన్, బెంగుళూరు, కోయంబత్తూరు, అలప్పి, క్విలన్.

నవ్వుల నాల్గవవారము

శ్రీ దుర్గా కళామందిరము, బెజవాడ.

సాయంత్రం Xంగి 6-30.] ప్రతిరోజు రెండు ఆటలు. [రాత్రి Xంగి 9-30.

1937-వ సం॥ మే నెల 3-వ తేది సోమవారం మొదలు

(బెజవాడ సరస్వతీ టాకీస్‌వారి తెలుగు టాకీఫిల్ము)

కనకతార

దొమ్మేటి సూర్యనారాయణ—అరణి నారాయణరావు—పి. సూరిబాబు—శివలింగ బుచ్చయ్యశాస్త్రి—దుర్గాప్రసాద్—కుంపట్ల సుబ్బారావు. కన్నాంబ వగైరా.

రాబోవు తెలుగు టాకీ

మదరాస్ నేషనల్ మూవిటోన్‌వారి గొప్పపౌరాణిక పిల్ము

మోహిని రుక్మాంగద

విడుదల తేదికై ఎదురుచూడుడు.

కాంగ్రెసుచరిత్ర

ప్రతులు లైపోవుచున్నవి. త్వరపడవలెను. తరువాత ఆశాభంగముపడకు

పట్టాభిసీతారామయ్యగారి యింగ్లీషు గ్రంథమునకు తెలుగు అనువాదము

ప్రతి 1 కి ధర రు. 2-8-0.

కొద్ది ప్రతులుమాత్రమే తయారయినవి. గాన ఆశాభంగముగ కలుగకుండుటకై తక్షణమే ఆర్డరులను పంపుకొనుడు.

వర్తకులకు, ఎక్కువ ప్రతులనుతీసుకొనువారికి ప్రత్యేక నదుపాయము లదు.

ఈ ప్రతులు ఆంధ్రపత్రిక ఏజెంట్లు అందరివద్దను దొరకును.

మేనేజరు:—ఆంధ్రగ్రంథమాల, 7, తంబుసెట్టి వీధి, మద్రాసు

తెనాలిలో 2 రోజులు మాత్రము

ప్రాక్‌దేశములలో నాడీపరీక్షలో ప్రఖ్యాతివహించినట్టి

భిషగ్ రత్న పండిత. ఇ. ఎస్. గోపన్

మీ నాడిని పరిశోధించి మీ కాళ్ళర్యమును కలిగించునట్లు మీకు యందు వ్యాధిని వెంటనే చెప్పగల సామర్థ్యము గలవారు.

గుణమిచ్చుటకు గారంటీ:—మధుమేహము, పక్షవాతము, కీళ్లవాతము, నుఖజాడ్యములు, శ్వాసకాసము, క్షయము, మూలము, గుల్మము, ఋతుజాడములు, కుదరని యితరులచే వదలివేయబడిన చిక్కువ్యాధులు పూచీగా బాగుచేయబడును.

1937 సం॥ మేనెల 7, 8 తేదీలలో

మునిసిపల్ రాధారి బంగాళాయందు, తెనాలి

గుంటూరులో 4 రోజులు : 1937 సం॥ మేనెల 9 తేది మొదలు 12 తేదివరకు

మునిసిపల్ రాధారి బంగాళాయందు, గుంటూరు.

మచిలీపట్టణములో 3 రోజులు : 1937 సం॥ మేనెల 13 తేది మొదలు 15 తేది వరకు

మునిసిపల్ రాధారి బంగాళాయందు, మచిలీపట్టణము.

బెజవాడలో 4 రోజులు : 1937 సం॥ మేనెల 16 తేది మొదలు 19 తేదివరకు

మునిసిపల్ రాధారి బంగాళాయందు, బెజవాడ.

ఏలూరులో 3 రోజులు : 1937 సం॥ మేనెల 20 తేది మొదలు 22 తేదివరకు

మునిసిపల్ రాధారి బంగాళాయందు, ఏలూరు.

సలహాకాలములు

ఉదయము 8 గంటలు మొదలు 11 గంటలవరకు సాయంకాలము 4 గంటలమొదలు 7 గంటలవరకు

గోపన్ కాయసిద్ధి మకరధ్వజము. బలము, ధాతుపుష్టి, సజీవత్వమునకు వుపయోగించుడు

పండిత. ఇ. శ్రీనివాసాచారి, వైద్యులు, మానేజింగు డైరెక్టరు

టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్.

62-74 రత్తన్‌బజారురోడు, తపాలపెట్టె 278 మద్రాసు:

విండ్సరు ప్రభువు

సింప్సనుసతియున్న భవనము చేరుట

లండను, మే 4:—

విండ్సరుప్రభువుగారు రాత్రియంతయు ప్రయాణమొనర్చి ఆస్ట్రియా స్విట్జరులాండు దేశములుదాటి ఉదయము 4-45 గంటలకు ప్రాన్సు సరిహద్దులయందున్న బెల్ఫర్టు స్టేషనుచేరిరి. ఇంతవరకు ఆస్ట్రియా పోలీసు అధికారులు ప్రభువుగారితో ప్రయాణమొనర్చుచు వానిని సంరక్షించుచుండిరి. బెల్ఫర్టు స్టేషనువద్ద ప్రాన్సు రహస్యపు పోలీసుదళపు ప్రధానోద్యోగి లేచియుండెను. ప్రాన్సుదేశమున ప్రయాణమొనర్చునప్పుడు ప్రభువుగారిని సంరక్షించు బాధ్యతను వీరు వహించిరి.

విండ్సరు ప్రభువుగారు మామూలుబండిలో ప్రయాణమొనర్చిరి. అందరితోకలసి రైలుబండిలో భుజించిరి. వారి కై ప్రత్యేకింపబడిన స్థానమున ఒకఆస్ట్రియా యువకుడు కూర్చుండెను. పోలీసు ఉద్యోగి వివరములను తెలుపగనే ఆస్ట్రియా యువకుడు తృప్తిపడగోరి ఆస్థానమును వదలిపోయెను.

విండ్సరు ప్రభువు వెర్నూలు చేరుట

టూర్సు, మే 4:—

విండ్సరు ప్రభువుగారు ప్రయాణము చేయుచున్న సెల్బర్గు ఎక్స్‌ప్రెసుబండి నేటిదినము వెర్నూలు అను ఒకచిన్నస్టేషనువద్ద నిలచినది. సింప్సను సతియున్న కాండెకోట ఈస్టేషనుకు కొన్నిమైళ్లదూరమున నున్నది. సింప్సనుసతి మోటారుబండి స్టేషనువద్ద నిలచియుండెను. విండ్సరు ప్రభువుగారు బండిదిగి మోటారుఎక్కి కాండెకోటకు ప్రయాణమైరి. మధ్యాహ్నము 1-35 గంటలకు కాండెకోట చేరిరి. ఈకోటయందు వీరోదంపతుల అతిథిగ సింప్సనుసతియున్నది. విండ్సరు ప్రభువుగారు రాజ్యపదవిని వదలుకొనిపెళ్లిమ్మన సింప్సనుసతిని చూచుటకే ది యే మొదటి పర్యాయము. కోటవెలుపల 60 మంది పత్రికా ప్రతినిధులు ఫోటోగ్రాపు తీయుటకై నిలచియుండిరి. విండ్సరు ప్రభువుగారి బండికోట ప్రవేశించునప్పుడు అందరు ఫోటోగ్రాపులు తీసిరి. కాని ఈ బండి అద్దములు అడ్డుగ నుండుటచే ప్రభువుగారి చిత్రము ఫోటోపట్టుటకు వీలులేక పోయినది.

వివాహపు తేది

టూర్సు, మే 4:—

విండ్సరు ప్రభువు సింప్సనుసతిగార్ల వివాహపు తేది ఏర్పాటుల విషయమై ఈనెల 12 వ తేది అనంతరముగాని ఎట్టి ఆలోచనలు జరుగవని రూటరుకు రూఢి వర్తమానము తెలియుచున్నది.

సామ్రాజ్యపు పార్లమెంటుల ప్రతినిధుల మహాసభ

నెవిలి ఛేంబర్లినుగారు ప్రారంభమహోత్సవము జరుపుట

లండను, మే 4:—

నేటిదినము ఆర్థికమంత్రి నెవిలి ఛేంబర్లినుగారు సామ్రాజ్యపు పార్లమెంటుల ప్రతినిధుల మహాసభ ప్రారంభమహోత్సవమును జరిపిరి. డొమినియనులు, కాలనీలు, భారతదేశమునుండి ఈ మహాసభకు ప్రతినిధులుగా వచ్చియుండిరి. చేంబర్లినుగారు మాట్లాడుచు సామ్రాజ్యమునందుచేరిన వివిధరాజ్యములకు, స్నేహసంబంధములకు వృద్ధియగుటకు పట్టాభిషేకము అవకాశమొసగునన్నదనియు, ప్రపంచశాంతిని స్థాపించుటకు బ్రిటిష్ సామ్రాజ్యమువారు పట్టుదలతో పనిచేయ సంకల్పించుకొని యున్నారనియు చెప్పిరి.

పిమ్మట విదేశాంగసమస్యలనురించియు, నానాజాతి సమితినిగురించియు సభ్యులు చర్చ సలిపిరి. ఈ చర్చయందు భారతదేశపు ప్రతినిధి (స్టేటుకౌన్సిలు అధ్యక్షుడు) సర్ మాన్షెర్జి దాదాభాయిగారు, సిలోను స్టేటుకౌన్సిలు అధ్యక్షుడు బొరసామిగారు, భారతశాసనసభ్యులు సర్ కేపజి జెహాంగీరుగారు పాల్గొనిరి.

సర్ సామ్యూలుహోరు గారు మాట్లాడుచు సామ్రాజ్య సంరక్షణ విషయమై గుర్తింపబడుచున్న ఏర్పాటులు తృప్తికరముగ నున్నదని చెప్పి, అన్నివిషయములందును సామాన్య రాజ్యములు బ్రిటిష్ ప్రభుత్వము వారికి తోడ్పడుచున్నందులకు అభినందించిరి.

పారిస్, మే 4:—

లండను స్టాకు ఎక్స్‌ఛేంజి మార్కెటునందు గరలు తారుమారగుటవల్ల వర్తకులకు ఎక్కువగ నష్టము కలిగినది. వాయిదా దినము నాటికి బాకీ మొత్తములను చెల్లింపవలసి యుండుటచే ప్రాన్సు వర్తకులు విదేశములందున్న తమ మూలధనమును ప్రాన్సుకు తెప్పించుకొనుచున్నారు. ఈ కారణమువల్ల ప్రాంకుధర కొద్దిగ పెరుగుచున్నది.

వాటికను నగరము, మే 4:—

జర్మనియందున్న కాతలికులు హక్కుల విషయమై జర్మని ప్రభుత్వమువారికిని, పోపుగారికిని ఏర్పడిన తగాదా సందర్భమున జర్మనిమంత్రి ఈవిషయమైఇటీవల గావించిన ప్రకటనకు ప్రత్యుత్తరముగ పోపుగారి కార్యదర్శి ఒక సందేశమును వాటికను నగరమునందున్న జర్మని ప్రతినిధికి అందజేసిరి.

(P. P. A.)

ఎస్. కె. రాయి చౌదరిగారు

కలకత్తా మేయరుగ ఎన్నుకొనబడిన కాంగ్రెసు సభ్యులు.

(P. P. B.)

మిసు అనీమకార్నిగారు

ఎం. ఎ. బి. ఎల్.

తిరువాంకూరు లాటిను క్రిస్టియనుసభ కార్యదర్శిని. ఈ సంఘమున న్యాయవాదవృత్తి గైకొన్న ప్రథమస్త్రీ యీమెయే.

వర్కింగ్ కమిటీ తీర్మానము

శ్రీయుత బి. దాసుగారి అభిప్రాయము

అలహాబాదులో జరిగిన కాంగ్రెసు వర్కింగు కమిటీనుండి తిరిగి వచ్చిన పిదప శ్రీయుత విశ్వనాథదాసుగారిట్లు ప్రకటన గావించిరి.

కటకం, మే 3:—

శాసనభలలో కాంగ్రెసువారు అధికసంఖ్యాకులుగా యున్నకొనబడిన రాష్ట్రములలో కాంగ్రెసు పక్షనాయకులు ఆయారాష్ట్రముల గవర్నరులను ఆడిగియున్న పూచీవిషయమై అఖిలభారత కాంగ్రెసుకమిటీవారు గావించినతీర్మానమును వర్కింగుకమిటీవారు వ్యక్తపరచిరి. గవర్నమెంటు ఆఫ్ ఇండియాయాక్టు పరిరక్షణచేయబడవలసియున్నదని కాంగ్రెసునాయకులు గవర్నరులను కోరుటలేదనియు కోరవలెననెడి ఉద్దేశ్యము కూడ వారికి లేదనియు ఆయనగారు తెలిపిరి. గాంధిమహాత్ముడు సూచించినవిధముగా ఒక మార్పుదలమాత్రము జరిగియుండెను. మంత్రులకు, గవర్నరులకు పరిష్కరింపబడవలసిన అంతటి భేదాభిప్రాయము లేర్పడినచో గవర్నరులు మంత్రివర్గములను తొలగించి శాసనసభలను రద్దుచేయవలసి యున్నదని మొదట కోరబడియున్నదనియు, దాని విషయమై అలహాబాదు కాంగ్రెసు వర్కింగుకమిటీవారు కొద్ది మార్పును చేసియున్నారనియు, అట్టి క్లిష్ట పరిస్థితులలో మంత్రులను తొలగించుటకుగాని, శాసనసభలను రద్దుపరచుటకు గాని గవర్నరులకు హక్కు కలదనియు, అట్టి పరిస్థితు లేర్పడువరకు ఆటంకము కలుగజేయమని గవర్నరులు పూచీ నొసగవలసియున్నదని కాంగ్రెసు నాయకులు కోరుచున్నారనియు బి. దాసుగారు తెలిపిరి.

కామన్సు సభలో బట్లర్‌గారు గావించిన ప్రకటన స్పష్టముగా లేదనియు, దానిని ఆధారముగా గైకొని కాంగ్రెసువారు పదవులను స్వీకరించుటకు వీలుపడదని బి. దాసుగారు సుడివి రి. క్లిష్టపరిస్థితి సారాష్ట్రములందు శ్రీండటినెలలో ఘనమార్పు 800 బహిరంగ సభలు జరిగియుండెననియు, తాత్కాలికక్షోభ మంత్రులు యేర్పాటు చేయబడుట కేవలము న్యాయవిరుద్ధమనియు కాంగ్రెసువారు ప్రతిజిల్లాలోను తీవ్రముగ ప్రచారము సలుపతలపెట్టిరనియు, నాయకులు అన్ని జిల్లాలలోను సంచారము చేయదలంచిరనియు, తాత్కాలిక మంత్రివర్గమునకు ప్రతికూల ప్రచారము తీవ్రముగ జరుగనున్నదనియు, ఈనెల 10 వ తేదిన శంబల్‌పూర్ సంగు గొప్ప బహిరంగసభ జరుగనున్నదనియు పి. దాసుగారు తెలిపిరి.

బెజవాడలో మేదినోత్సవము:—అల్లూరి సత్యనారాయణగారు పతాకోత్సవము జరుపుట.

నర్సరావుపేట న్యాయవాదిసంఘమువారు మ॥ రా॥ శ్రీ కొండుభొట్ల గోపాలకృష్ణయ్యపంతులు (ప్లీడరు) గారికి షష్టిపూర్తియుత్సవ మొనర్చి గౌరవించినసందర్భమున ప్లీడర్లు వీరిగుమాస్తాలుకలిసి తీయించుకొనిన ఛాయాచిత్రము ఎడమ నుండి ఆరవవారుగ కూర్చొన్నవారు శ్రీగోపాలకృష్ణయ్యపంతులుగారు. (స్వ. వి.)

కలకత్తా సమ్మెదారులకు సహాయము చేయుడు!

ఆంధ్రరాష్ట్ర యువజనసంఘ ప్రధానకార్యదర్శి అల్లూరి సత్యనారాయణగారిట్లు వ్రాయుచున్నారు:—

యువజన సోదరులారా?

ఇప్పటికి షుమారు 12 వారములనుండి కలకత్తాలో జనపనార మిల్లు పనివాండ్రు షుమారు రెండులక్షల మంది తమకు నీసపుకోర్కెల కొరకై సక్రమముగా సమ్మెసాగింతున్న సంగతి పత్రికాపాఠకు లందరికిని తెలసియేయున్నది. పెట్టుబడిదార్లు, ముఖ్యముగ బ్రిటిషు పెట్టుబడిదార్లు జూట్ పరిశ్రమనంతను తమ స్వాధీనమునందుంచుకొని, ఏ కార్మికులకెక్కల కష్టములవల్ల నైతేనేమి కుచేరులైరో ఆకార్మికులనే ఆశేక బాధలకు లోనుచేయుచు, తగినంత జీతములీయక గౌరవించుట యాటుంచి అవమానములకు పాల్జేయుచుండుటచేత సమ్మె చేయుచున్నారు. 1932 వ సంవత్సరములో ఆర్థికమాంద్యము విపరీతముగా నున్నప్పుడు వారమునకు నలుబదిగంటల పనికిమార్చి జీతములు విరివిగా తగ్గించినైచిరి. తిరిగి యీమధ్యకాలంలో 45 గంటలకు కాలమును హెచ్చించిరే కాని జీతములుమాత్రము ఏమియు హెచ్చింపరైరి. పైగా కార్మికులు తగినంత జీతములు అడిగితే అవమానము పాల్జేసిరి. యిట్టిపరిస్థితుల్లో విధిలేక, నివసులై కార్మికులు తమ సక్రమములైన కనీసపు కోర్కెల కొరకు సమ్మె చేయుచున్నారు. ఆసమ్మెను, కార్మికుల ఐకమత్యమును ఏవిధముగానైనా చెడగొట్టుటకు పెట్టుబడిదారులు వారి హక్కులను కాపాడేటువంటి మేనేజింగు కమిటీయైన యీబ్రిటిషు ప్రభుత్వము తీవ్రముగా ప్రయత్నిస్తున్నది. శాంతిభద్రతల పేరిట నిషేధపు టుత్తర్వులు, 144 సెక్షన్ సన్నాహములను కార్మికులను వారినాయకులను నిర్బంధించుట మొదలగు క్రూరకృత్యములే ప్రభుత్వము పెట్టుబడిదారుల గుంపుయని నిరూపణయగుచున్నది. కార్మికులయొక్క కష్టమునంతను బంగారపు ముద్దలుగా మార్చి ఇంగ్లాండునకు చేర్చుచున్న పెట్టుబడిదారుల దారుణకృత్యములు చూచి ఏ కార్మికుడును యింక సహింపజాలడు. యీదారుణముల నరికట్టుటకే కార్మికులు శాంతముగా సమ్మె చేయుచున్నను, పోలీసుల కాల్బలకు గురికావలసివచ్చుచున్నది. సామ్రాజ్యవాదముతో యీకార్మికసోదరులు ఎంత నిర్భయముగా ఎదుర్కొనుచున్నారో చూడుడు! మన కాంగ్రెసు మహాసభాధ్యక్షుడు కామ్రేడ్ పండిట్ జవహర్ సమ్మెదారులకు సహాయము చేయుడని పరిపరివిధముల దేశీయులను హెచ్చరించియున్నాడు. కవీంద్రరవీంద్రుడు కష్టజీవులయిన యీసమ్మెదారులకు సర్వవిధముల తోడ్పడుడని ప్రజలను మరిమరి ప్రార్థించియున్నాడు!

ఆంధ్రపత్రికాసంపాదకులు సమ్మెదారులకు సహాయముచేయుడని ఆంధ్రులందరిని హెచ్చరించిరి. కార్మికులు ఆ విధముగా సమ్మెచేయుట ఎంత సక్రమమో నిరూపించిరి. కాన ఆంధ్రయువజనులెల్లరు ప్రతి స్థలమందును, ధనము వసూలు చేసి ఆంధ్రపత్రికా కార్యాలయము, మద్రాసునకు పంపకోర్తాను. బి. యన్. ఆర్. సమ్మెకు స్పెయిన్ సహాయనిధికి, ఎంతశ్రద్ధతో వసూలుచేసినారో అంతకంటె కూడ యిప్పుడు చాల ప్రాముఖ్యమని యెంచి, కాంగ్రెసువాదులు, సామ్యవాదులు, యువకులు శ్రద్ధవహించి సాధ్యమయినంత త్వరలో యీపనిని నెరవేర్చవలెనని కోరుచున్నాను.

కాంగ్రెసువారు పాల్గొనరాదు

పట్టాభిషేక ఉత్సవములు పట్ల కాంగ్రెసు వైఖరి

ఆంధ్రసంఘ ప్రకటన

సార్వభౌముని పట్టాభిషేకము ఉత్సవములందు పాల్గొనుటలాగాని, వాటితో ఏలాటి సంబంధముగాని పెట్టుకూడదని ఫెయిజ్‌పూరు కాంగ్రెసునందు గావింపబడిన తీర్మానమును రాష్ట్రములోని కాంగ్రెసు వాదులకును కాంగ్రెసు అభిమానులగువారికిని ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సంఘమువారు జ్ఞప్తిపరచున్నారు. భారతదేశమునకు స్వాతంత్ర్యమును బడయుటకు పాటుపడుచున్న కాంగ్రెసు, బ్రిటిషు సామ్రాజ్యముయొక్క అధికారము బలపడుచునట్టియు, దాని గౌరవమును హెచ్చుచేయునట్టియు నైన పట్టాభిషేక ఉత్సవములందు ప్రజలుఏవిధమైనను పాల్గొనకూడదని కోరుచున్నది.

ఉత్సవములకు వ్యతిరేకముగ యేవిధమైన ప్రదర్శనము జరుగకూడదని కూడా కాంగ్రెసు విధించుచున్నది.

ఉత్సవములు జరుపబడుటకు ఏర్పాటు చేయబడు కమిటీలలో కాంగ్రెసువాదులుగాని అభిమానులుగాని పనిజేయకూడదు. ఆరోజున రాజకీయ సభలు జరుపుటమానివేయుట ఉత్తమము.

మధ్య రాష్ట్రముల తుపానుసష్టము

ప్రభుత్వమువారి సహాయము

నాగపూరు, మే 4:—

మధ్యరాష్ట్రములందు హిందీ జిల్లాలలో తుపానువలన నష్టపోయిన రయితులకు ప్రభుత్వమువారు ఒక లక్షరూపాయలు శిస్తు రిమిషనులు యివ్వ నిశ్చయించిరి. తక్కావి ఋణములు అదివరకొసంగబడినవి చెల్లించలేని వారికి రద్దు చేసిరి.

(అ. ప్రెసు)

సంయుక్తరాష్ట్రముల అసెంబ్లీ సభ్యుల సభ

ఈనెల 9, 10 తేదీలలో లక్నోలో జరుగ నుండుట

లక్నో, మే 4:—

సంయుక్తరాష్ట్రముల లెజిస్లేటివు అసెంబ్లీ సభ్యుల సభను యీనెల 9, 10 తేదీలలో నివట (లక్నోలో) జరుపుటకు కాంగ్రెసు అసెంబ్లీ పార్టీనాయకుడు నిశ్చయించెను. ఏర్పాటులు చురుకుగా జరుగుచున్నవి.

కాంగ్రెసు యం. యల్. ఏ., లందరును ఇతర యం. యల్. ఏ. లలో సగముమంది యును, ఆంగ్లోయిండియను, యూరోపియను, యిండియను, క్రిస్టియను సంఘముల ప్రతినిధులును యం. యల్. ఏ., లు సుమారు ఈ సభకు వచ్చెదరని తెలిసినది.

అసెంబ్లీ కాంగ్రెసుపార్టీనాయకుడు పండిత గోవిందవల్లభ పంతుగారు 7వ తేదీని యిచటికి వచ్చెదరు. లక్నో యూనివర్సిటీ టౌన్హాలులో యీసభ జరుగును. (యు. ప్రె.)

ఉరిశిక్ష తప్పుట

లాహోరు, మే 4:—

"లాహోరు మర్డర్ మర్డర్" అనుకేసు అప్పీలులో హైకోర్టు నేడు దీర్పుచెప్పుచు, ముద్దాయికి విధింపబడిన ఉరిశిక్షను, ఏడేండ్లు శిక్షగచేసెను.

కేసుస్మరణ

ముద్దాయిఝాంసుజిల్లాలోని సంపన్న కుటుంబమునకు చెందినవాడు. ఆతనిభార్య కాపురమునకు వచ్చిన రెండవయేటనే ఆమెను హత్యచేసినందులకై యీకేసు ఏర్పడెను. తనభార్య క్షయరోగపీడితయై ఆబాధ తాళజాలక తనను చంపుడని ప్రార్థించెనట. చేకులూర భర్తచంపినఎడలమోక్షము కలుగునని తనచేతికి ఖడ్గమిచ్చి ప్రార్థేయపడి అడిగెననియు, తానందులకు విధిలేక సమ్మతించెననియు ముద్దాయి కోర్టుకు విన్నవించుకొనియుండెను. హైకోర్టు, ఇండియన్ పీనల్‌కోడులోని 300 వ సెక్షనుయందుగల పంచమ మినహాయింపును ముద్దాయికి ఆమోదకరముగ ప్రయోగించిరి.

(అ. ప్రె.)

అస్సాములో తుపాను

కలకత్తా, మే 5:—

బెంగాలు, అస్సాములందు తుపాను వచ్చి చాల నష్టము కలిగించెను. పంటలకు నష్టము కలిగెను. లీర్భుములో యిరువురు స్త్రీలు మట్టిగోడపడి చనిపోయిరి.

(అ. ప్రె. స్పె.)

కలకత్తామిల్లు పనివాండ్ర సమ్మె

50% మిల్లులు పనిచేయుచుండుట

కలకత్తా, మే 5:—

జనపనార మిల్లు పనివాండ్ర సమ్మె దారికి వచ్చుచున్నది. జగత్, దక్షప్రాంతమున నేటి ఉదయము ఇంకా 5 మిల్లులు పని చేయుచున్నవి. బారక్పూరు సబుడివిజన్ లోని ఇంజనీరింగు వర్కుస్సు పనిచేయు చున్నది. అలెగ్జాండ్ర, ఎలయన్సు, ఆంగ్లోఇండియా. అక్లండు, క్రైంగ్, గౌన్ దలోపార, కక్కినార, మెగ్న, టిలయన్సు, లేథర్లి, చేనియటు, కలెడోనియన్ మొత్తము మిల్లులు పనిచేయుచున్నవి. ఇంతవరకు సమ్మెగూలమున మూసిన మిల్లులలో 50% ప్రస్తుతము పనిచేయు చున్నవని అంచనా వేసిరి. (అ. ప్ర. స్పె.)

డక్కాన్ సంస్థాన ప్రజల సభ

నారిమెన్‌గారి అధ్యక్షుడుగానుండ నంగీకరించుట

బొంబాయి, మే 4:—

బెల్గాం జిల్లాయందలి హుడీలో జూన్ ప్రారంభమున జరుగనున్న డక్కాన్ సంస్థాన ప్రజల సభకు అధ్యక్షుడుగా నుండ కే. ఎఫ్. నారిమెన్‌గా రంకీకరించిరి, (అ. ప్రెస్పె.)

ఇండియా వార్షికచరిత్ర

ఇకముందు ప్రచురింపబడుట

సిమ్లా, మే 4:—

ప్రభుత్వమువారు 1919 ఇండియా చట్టమునుసరించి యింతవరకు అచ్చువేయుచున్న ఇండియా ఇయరుబుక్ 1936-37 దస్తు॥ దిత్వరలో వెలువడనున్నది. ఈ ప్రచురణ కిదియే ఆఖరు. క్రొత్తరాజ్యాంగచట్టమునందు యిట్టిప్రచురణకు అవకాశములు లేనందున మున్ముందు వెలువడదు. (యు ప్రె.)

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

వైబ్యాంకువారు ప్రయాణీకుల సౌకర్యార్థము క్రొత్తపద్ధతి నేర్పాటు చేసిరి

బ్యాంకువారు "రూపీ ట్రావెల్లర్స్" అను చెక్కులను యేర్పాటు చేసిన్నారు. 25 రూపాయల చెక్కులు, 50 రూపాయల చెక్కులు, రు. 100 ల చెక్కులు యేర్పాటు చేయబడినవి, వై చెక్కులు సెంట్రల్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బ్రాంచీలలో చలామణి కాగలవు. ముందుముందు వారి చెక్కులు గొప్ప హోటళ్లలోను యితరచోట్లకూడ చలామణియగుటకు బ్యాంకువారు యేర్పాట్లను గావింపనున్నారని తెలియుచున్నది.

శ్రీ నందనారు ఆదియాంధ్రపాఠశాల భోజనవసతి గృహముల ద్వితీయ వార్షికోత్సవ సన్మానసభలు

ఆర్యా! శ్రీ నందనారు ఆదియాంధ్ర పాఠశాల భోజన వసతిగృహముల వార్షికోత్సవము మ-రా-శ్రీ, వైద్యభూషణ భిషగ్జ్మణి డాక్టరు టి. జియ్యరు దాసుగారి "భిషగ్మణి బిరుద సన్మానసభయు" 9-5-37 వ తేదీ ఆదివారం నందు గంటలలో జరుపబడును. కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిగా రసు జనాబ్ మహమ్మద్ అబ్దుల్ ఆలీసాహెబ్ బహదూర్ బి. ఏ. యల్. టి. గారు అధ్యక్షత వహింతురు.

రావూరి వెంకయ్య.

కావలెను

చోడవరం, అనకాపల్లి, తాలూకాలలో ప్రచారమునకు 20 మంది వాలంటీర్లు నలుగురు ఉపన్యాసకులు.

చోడవరం, అనకాపల్లి తాలూకాలలో ప్రచారము చేయుటకు కాంగ్రెసునకు పావలాచందాదారులను విరివిగా చేర్చుటకు, 20 మంది వాలంటీర్లు నలుగురు ఉపన్యాసకులు కావలయును. తూర్పు పడమర గోదావారి విశాఖపట్టణంజిల్లాలవారికి రాకపోకల ఖర్చులు యివ్వబడును. ఇతరజిల్లాలవారికి యివ్వజాలము. స్వంత ఖర్చుల మీద రాగలవారు రావచ్చును. భోజనములు, బసలు, యేర్పాటులు అందరకును చేయబడును. ఏదేనియితరములను స్వంతఖర్చులు యెవరివారే భరించుకొనవలయును. నేనాదళ శిక్షణమునకు కట్టుబడి మెలగవలయును. పదునైదు రోజులకు తక్కువకాకుండా పనిచేయవలయును. వచ్చు నుద్దేశముగలవారు యీ నెల 12 వ తేది లోపల అనకాపల్లి టౌను కాంగ్రెసుకమిటీ యధ్యక్షునకుగాని, చోడవరంతాలూకా కాంగ్రెసుకమిటీ యధ్యక్షులకుగాని, తెలియజేయ గోరెదను.

సూరంపూడి శ్రీహరిరావు.

Printed & Published by. K. Nageswara Rao. at Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, G. T. Madras. Editor:—K. Nageswara Rao.